సంపుటము VI
నెం· 2

12 జూలై, 1994,
మంగళవారము,
(శక సం·1916,
ఆషాఢము – 21)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

| | | పేజి·నెం· |
|---|---|---|
| 1· | సభాకార్యక్రమము .. | 39 |
| 2· | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు .. | 40 |
| 3· | సంతాప ప్రతిపాదన .. | 65 |
| | ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారి మృతిపట్ల సంతాపము | |
| 4· | ప్రకటన .. | 78 |
| | శాసనసభ సభ్యత్వానికి శ్రీ బుడ్డ వెంగళరెడ్డి రాజీనామా గురించి | |
| 5 | ముఖ్యమంత్రి ప్రకటన .. | 79 |
| | శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు పేర నేషనల్ పార్కు ఏర్పాటు చేయడం గురించి· | |
| | సభాకార్యక్రమము .. | 79 |
| 7 | సభా సమక్షములో ఉంచిన పత్రాలు .. | 81 |

(తరువాయి మూడవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది, 1995·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| **సభాపతి** | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| **ఉప సభాపతి** | : | శ్రీ బి. వేదవ్యాస్ |
| **అధ్యక్షుల పేర్ల పట్టిక** | : | డాక్టర్ టి. వెంకయ్య |
| | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాధ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : | శ్రీ ఎన్. రాఘవరెడ్డి |
| **కార్యదర్శి** | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ ఎ.డి. భాస్కర రెడ్డి |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావ |
| | : | శ్రీ ఎస్. స్కైలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| **సహాయ కార్యదర్శులు** | : | కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ బి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్‌హెచ్. కేశవరావు |
| | : | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి. అంజనీబాయి |
| | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | : | శ్రీ కె.వి.డి. జ్ఞానకన్ |
| | : | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | : | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| **చీఫ్ రిపోర్టరు** | : | శ్రీ ఇ. నరసయ్య |

పేజీ·నెం·

8· సభా సమక్షములో పెట్టిన పత్రం .. 83

సభా కార్యక్రమ సలహాసమితి నివేదిక

9· 1993, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంస్థల బిల్లు .. 83
(1993 సంవత్సరపు 26వ నెం· బిల్లు)పై విశిష్ట
సమితి నివేదిక - (సమర్పించబడినది)

0· వివరణ నిమిత్తం కోరిన అంశం: .. 83

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గురించి

11· సభాకార్యక్రమము· .. 107

12· ప్రభుత్వ బిల్లులు· .. 122

(1) 1993 భారత భాగస్వామ్య (ఆంధ్రప్రదేశ్

సవరణ బిల్లు

(1993 సంవత్సరం 26వ నెం·ఎల్·ఏ· బిల్లు) .
– (ఆమోదించబడినది)

(2) 1994, ఆంధ్రప్రదేశ్ చలన చిత్రముల .. 127
(క్రమబద్ధీకరణ) (సవరణ బిల్లు)

(1994 సంవత్సరపు 9వ నెం· ఎల్·ఎ· బిల్లు)
– (ఆమోదించబడినది)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదమూడవ సమావేశము . రెండవ రోజు)

మంగళవారము, 12 జూలై, 1994

సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభాకార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం.

شری ابراہیم بن عبداللہ مسقطی (یاقوت پورہ) :۔ ہم نے ایک تحریک التواء دیئے تھے اسکے تعلق سے بات کرنا ہے۔

مسٹر اسپیکر :۔ میں نے آپ کے تحریک التواء کو نا منظور کیا ہوں اسکو قاعدہ ۳۰۴ کے تحت منظور کر لیا ہوں۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ آپ نے کیا ۳۰۴ کے تحت منظور کئے ہیں۔

مسٹر اسپیکر :۔ ۳۰۴ منظور کیا ہوں۔

شری سید سجاد :۔ کالی جھنڈی کو اٹھائے ہوئے اسپیکر کی نشست کے قریب آکر احتجاج کرتے ہوئے کہا کہ ہمارے تحریک التواء کو منظور کرنا چاہئیے۔ جب تک ہم سیٹ پر نہیں بیٹھیں گے۔

مسٹر اسپیکر :۔ ۳۰۴ منظور کیا ہوں اگر آپ ایسا ہی کرتے رہینگے تو اسپر بھی عمل نہیں کرونگا۔

شری سید سجاد :۔ غریب مسلمانوں کا کروڑہا روپیوں کا نقصان ہوا ہے۔

مسٹر اسپیکر :۔ آپ خود اپنے لیڈر کو بات کرنیکا موقع نہیں دے رہے ہیں۔

شری محمد وراثت رسول خان :۔ آپ نے تحریک التواء کو نا منظور کیا ہے۔ ۳۰۴ منظور کیا ہے۔ اس کو آپ کب پوسٹ کرنیوالے ہیں۔

مسٹر اسپیکر :۔ سجاد صاحب آپ سیٹ پر بیٹھ جائیے میں کہونگا۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ اسپیکر صاحب آپ کم سے کم یہ اعلان کردیں کہ کب پوسٹ کرنیوالے ہیں۔

---

An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, 304 క్రింద పోస్ట్ పోశాము అంటున్నారు. ఫలానా తారీఖు అని దయచేసి చెప్పండి. ఎందుకంటే ఈ సెషన్ ఎన్ని రోజులు పెడతారో మాకు తెలియకుండా వున్నది. అందుచేత ఆందోళన చెందుతున్నాము.

మిస్టర స్పీకర్:- మీరు ఒక మాట వినండి. డేట్ ఎప్పుడు ఇస్తారని మీరు అడిగారు. మీరు ఆటోమాటిక్‌గా 304 ఇచ్చేప్పుడే డేట్ కూడా పెట్టుకున్నారు. 15వ తారీఖు కావలంటే 15వ తారీకే మీకు ఇచ్చాము.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### విశాఖపట్నం ఉక్కు కార్మాగారంలో నిర్వాసిత కుటుంబాలకు ఉపాధి

*9474-(జె)- శ్రీ జి. గురునాథరావు (పెందుర్తి):- భారీ పరిశ్రమల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్నం ఉక్కు కార్మాగారంలో ఇంతవరకు, ఉపాధి కల్పించబడిన నిర్వాసిత కుటుంబాల సభ్యులెంతమంది;

(ఆ) నిర్మాసిత వ్యక్తులకెవరికైనా ఇంకనూ ఉపాధి కల్పించవలసి ఉన్నదా,

(ఇ) అయినచో, ఎప్పటిలోగా వారికి ఉపాధి కల్పించబడుతుంది?

ఉన్నత విద్యాశాఖమంత్రి (శ్రీ ఎ. ధర్మారావు):- (అ) ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో నమోదు చేసుకున్న 14,420 నిర్వాసిత వ్యక్తులలో 6,241 వ్యక్తులకు విశాఖ పట్నం ఉక్కు కర్మాగారంలో వివిధ హోదాలలో ఉపాది కల్పించడమైనది.

(ఆ) మిగిలిన నిర్వాసిత వ్యక్తులను ఇంకను ఉపాధి కల్పించవలసి ఉన్నది.

(ఇ) ఇంకా అట్టి నిర్వాసిత వ్యక్తులకు ఉపాధి కల్పించుటకు ఉక్కు కర్మాగారం అధికారులు తమ అశక్తతను వ్యక్తపరచుచున్నారు.

శ్రీ జి. గురునాథరావు:- అధ్యక్షా, స్టీల్ ప్లాంట్‌లో సుమారు 23 వేల ఎకరాల భూమిని ఎక్వయిర్ చేసి అందులో 14,420 మందిని నిర్వాసితులుగా గుర్తించి రీహాబిలిటేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. అందులో 6,241 మందికి ఉపాధి కల్పించడం జరిగింది. మిగతా 8,000 మందికి ఇప్పటివరకు ఉపాధి కల్పించలేదు. వాళ్లకు స్టీల్ ప్లాంట్ మేనేజ్‌మెంట్ వారు ఏ విధమైన అవకాశం ఎక్కడా చూపించలేదు.

కనీసం దానికి అనుబంధ పరిశ్రమలలో అయినా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలని కోరుతున్నాము.

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, ఈ స్టీల్ ప్లాంట్ వల్ల నిర్వాసితులు అయిన వారికి వేరే కాంపెన్సేషన్ ప్లాట్స్ ఎలాట్ చేసి గృహ వసతి కల్పించడం అనే కార్యక్రమము జరిగింది. నిర్వాసితులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే నైతిక బాధ్యత కూడా వహించి ఆ డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీ యాజమాన్యం మీద ఒత్తిడి చేయడం జరిగింది. 1985వ సంవత్సరంలో అప్పటి కలెక్టర్‌గారు మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి 5,000 మందికి ఉద్యోగాలు కల్పించేటట్లు ఒప్పందం కుదిరింది. ఇప్పుడు 6,000 పైచిలుకు వరకు ఉద్యోగాలు కల్పించారు. అయినప్పటికి ఇంకా 8,000 మంది మిగిలిపోయారు. వారికి కూడా ఉద్యోగావకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ వారు ఇప్పటికే ఎంప్లాయ్‌మెంట్ ఓవర్ అయిపోయిందన్నారు. టోటల్ ఎంప్లాయ్‌మెంట్ 17,000 లకు చేరింది. ప్లానింగ్ కమీషనర్ వారు 15,000 కే తగ్గించమంటున్నారు. ఫ్యాక్టరీ పరిస్థితి క్రిటికల్‌గా వున్నది. అందుచేత ఎంప్లాయ్‌మెంట్ పెంచలేమని వారు చెబుతున్నారు. ఇందులో స్కిల్ వారికి ఏ విధంగా అయినా సూట్ అయ్యే వారికి ప్రిఫరెన్స్ ఇచ్చి అవకాశం కల్పించారు. ఇప్పటికే స్ట్రెంగ్త్ ఓవర్ అయిపోయింది. దాదాపు 40 శాతం నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. మేనేజ్‌మెంట్ వారు వారి అశక్తతను వెలిబుచ్చుతున్నారు. అగ్రిమెంట్‌కంటే మించి ఉద్యోగాలు యివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా గట్టిగా ప్రెస్ చేయడానికి వీలు లేకుండా వున్నది. అందుచేత పర్స్యుయేట్ చేస్తున్నాము తప్ప గట్టిగా ఎస్యూరెన్స్ యివ్వలేము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ స్టీల్ ప్లాంట్ మన రాష్ట్రంలో వున్నప్పటికీ రాష్ట్రేతరులకే ఉద్యోగావకాశాలు వస్తున్నాయనే అంశం మీద ఎన్నోసార్లు ఉద్యమాలు జరిగిన విషయం కూడా మంత్రిగారికి తెలుసు. మంత్రిగారు ఇచ్చిన జవాబులో ఫ్యాక్టరీ అధికారులు అశక్తత చూపుతున్నట్లు చాలా స్పష్టం చేశారు. ఇప్పుడు తీసుకున్న వారికన్నా మించి నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చే అవకాశం లేదని వారు స్పష్టం చేసిన తరువాత ఇంకా 8 వేల పైచిలుకు నిర్వాసితులకు ఉద్యోగావకాశాలు కల్పించవలసిన అవసరం వున్నది. వారికి ఫ్యాక్టరీలో ఖచ్చితంగా ఉద్యోగాలు రావనే విషయం మంత్రిగారు వారి జవాబులో చెప్పారు. ఈ 8 వేల మంది నిర్వాసితులకు వెంటనే ఉద్యోగాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రణాళిక ఏమిటి? ఏ విధంగా ఉద్యోగాలు కల్పిస్తారు? లేకపోతే వారికి ఏదయినా ఉపాధి కల్పిస్తారా?

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, ఇండస్ట్రీస్ వల్ల కానీ, ఏదయినా ఇరిగేషన్ ప్రాజెక్టుల వల్ల కానీ నిర్వాసితులు అయిన వారందరికి ఉద్యోగాలు కల్పించడం అనేది సాధ్యం కాదు. దేశంలో ఎక్కడా కూడా జరగడం లేదు. సాధ్యమయినంత హెచ్చు మందికే ఉద్యోగాలు కల్పించడానికి మాత్రం ప్రయత్నం జరిగింది. మిగతా వారికి హౌస్ ప్లాట్స్ యివ్వడం, ప్రాపర్టీస్‌కు కాంపెన్సేషన్ యివ్వడం ఇలాంటివన్నీ జరిగాయి. ఫ్యాక్టరీకి

ఉపయోగించేంతవరకే స్కిల్డ్ వాళ్లను, అన్ స్కిల్డ్ వాళ్లను కూడా తీసుకున్నారు. మరి ఫ్యాక్టరీకి ఉపకరించని వారికి ఉద్యోగాలు యివ్వడం అంటే ఫ్యాక్టరీ ఎకనమిక్స్ కూడా వాళ్ళు చూసుకోవాలి. ప్రభుత్వం హ్యూమనిటేరియన్ కన్సిడరేషన్‌తో మిగతా వారికి కూడా ఉద్యోగావకాశాలు కల్పించాలనే ప్రయత్నం చేస్తూ వున్నది. మెయిన్ ఫ్యాక్టరీలో కాకపోయినా అన్సిలరీలో అయినా వారికి సదుపాయం కల్పించాలనే ఒత్తిడి రాష్ట్ర ప్రభుత్వం వారి మీద ఇప్పటికే తెస్తున్నది ఆ ప్రయత్నం ఇంకా కొనసాగిస్తాము.

10-40 శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, మంత్రిగారు నిర్వాసితు
ఉ. లకు ఏదో భిక్ష పెట్టవలసిన అవసరం లేదు వారి భూములను తీసుకొన్నారు కాబట్టి నిర్వాసితులకు ఉద్యోగావకాశాలు కల్పించవలసిన నైతిక బాధ్యతే కాకుండా, చట్టబద్ధమైన బాధ్యత కూడ ఉంది. ఫ్యాక్టరీ వాళ్ళు ఇంకా కొంత మంది నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించలేము. కాబట్టి మీరు వారందరికీ ఎప్పటిలోగా ఉద్యోగాలిప్పిస్తారు? లేకపోతే ఒక కమిటీని వేసి పరిశీలిస్తారా? 8 వేల మందికి సంబంధించిన అంశం గురించే మీరు ఏదో మానవతా దృక్పథంతో ఆలోచిస్తామంటే ఎట్లా? వాళ్ళ గురించి మేము మళ్ళీ చూస్తామంటే ఎట్లా? ఈ శాసనసభలో ఒక హామీ ఇవ్వండి వారికి ఏ విధమైన ఉద్యోగాలిస్తారు, వారికి ఏ విధంగా పునరావాసం కల్పిస్తారో ఒక స్పష్టమైన ప్రకటన చేయండి. అందుకు ఒక కమిటీని వేయండి అస్పష్టమైన ప్రకటన చేస్తే, ప్రశ్న వేసిన ఉద్దేశ్యమే దెబ్బ తింటుంది.

శ్రీ ఎ. ధర్మారావు – స్టీల్ ప్లాంట్ కేంద్రప్రభుత్వానిది, రాష్ట్ర ప్రభుత్వానిది కాదు. అయితే ప్రజల పట్ల ఆసక్తి, శ్రద్ధాశక్తులు రాష్ట్ర ప్రభుత్వానికి ఉండబట్టే వారి యోగ క్షేమాలను దృష్టిలో పెట్టుకొని, వారి "కాజ్"ను టేకప్ చేసి, పర్‌ష్యూ చేస్తున్నది. మెయిన్ ఫ్యాక్టరీ ఎంప్లాయిమెంట్‌లో ఇప్పటివరకు 40 శాతం నిర్వాసితులకే ఉద్యోగాలివ్వడం జరిగింది. ఇటువంటి ఉదంతం దేశంలో మరెక్కడా లేదు. ఇక్కడే చాల ఎక్కువగా ఇవ్వడం జరిగింది. మిగిలిన వారికి కూడ ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. ఇప్పుడు యాన్సిలరీలు కొన్ని వస్తున్నాయి. వాటిలోనైనా వారికి అకామడేట్ చేయమనని చెప్పి పర్‌ష్యూ చేస్తున్నాం సాధ్యమైనంతవరకు వాళ్లను అకామడేట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామ ప్రయత్నం చేస్తున్నది, కాని ఎస్యూరెన్స్ ఇవ్వడానికి ఇదె స్టేట్ గవర్నమెంట్ చేతిలో లేదు. The undertaking is that of tre Coverrment of India.

శ్రీ పి. వెంకటాద్రి (న్యూజివీడు).– అధ్యక్షా, స్టీల్ ప్లాంట్ సెంట్రల్ గవర్న మెంట్ అండర్‌టేకింగ్ అయినప్పటికీ, దాని కోసం మనం చేసిన త్యాగాలు ఎన్నో మీకు తెలియనివి కావు. ఫ్యాక్టరీ ఫౌండేషన్ రోజునే అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీగారు క్యాటగిరికల్‌గా మీటింగ్‌లో చెప్పారు – "లోకల్స్‌నే మేము ఎంకరేజ్ చేస్తాం" అని. అయితే లోకల్స్‌ను ఎంకరేజ్ చేయడంలో ఫెయిల్ కావడం జరిగింది. వారు ఇచ్చిన డాటా కరెక్టు కాదు. అక్కడ జరుగుతున్న మొత్తం విషయాలను తెలుసుకోవడానికి మనం వేరే కమిటీని వేసి తెలుసుకోవలసిన అవసరం ఉంది. నిర్వాసితులకు కల్పించిన ఉద్యోగాల విషయంలో

కూడ వారు చెప్పింది కరెక్టు కాదు. చిన్న చిన్న పోస్టులైన అటెండరు, జవాన్ పోస్టుల్లో కూడ బయట రాష్ట్రాల నుండి తీసుకొని వచ్చి, భర్తీ చేస్తున్నారన్నది నగ్న సత్యం. టెక్నోక్రాట్స్ ఎవరైన అడ్వరటైజ్‌మెంట్ ద్వారా వస్తే రావచ్చునేమో కాని చిన్న చిన్న పోస్టులకు కూడా ఎక్కడి నుండో వేలాది మందిని తీసుకొని రావడం జరిగింది. యాన్సిలరీ యూనిట్స్ విషయంలో కూడ బయట వారినే ఎంకరేజ్ చేయడం జరుగుతున్నది. 10 వేల కోట్ల రూ.లు పెట్టి కట్టిన పెద్ద ప్రాజెక్టు మన రాష్ట్రంలో ఇదొక్కటే. ఫ్యాక్టరీ ద్వారా రావలసిన సరైన లాభాలు ఈ రాష్ట్ర యువకులకు రాకుండా అన్యాయం జరుగుతున్నది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కలుగచేసుకొని, అన్అఫీషియల్స్ మరియు ఎక్స్‌పర్ట్సుతో ఒక కమిటిని వేసి, మొత్తం విషయాలను కూలంకషంగా తెలుసుకొని మన కట్టుబాటులోకి తెచ్చుకోవడం మంచిదని సలహా ఇస్తున్నాను. మంత్రిగారు దీని విషయమై ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, వెంకటావుగారు నేను చెప్పిన డాటా కరెక్టు కాదని చెప్పి డౌట్ చేస్తున్నారు. అక్కడ అంతా సిస్టమేటిక్‌గా జరుగుతున్నది. డాటా కరక్టే. స్టీల్ ప్లాంట్ కోసం ఒక ప్రత్యేకమైన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ను నెలకొల్పడం జరిగింది. నిర్వాసితులను ప్రత్యేకంగా రిజిష్టరు చేయడం జరుగుతుంది. కరెక్టు ఇన్‌ఫర్మేషన్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో ఉంది. ఇప్పటివరకు నిర్వాసితుల నుండి 6241 మందిని తీసుకోవడం జరిగింది. చిన్న, చిన్న పోస్టుల్లోనైనా అక్కడి వాళ్ళను తీసుకోవచ్చు కదా అని వెంకటావుగారంటున్నారు. అట్లా చేయడం జరిగింది ఆల్‌రెడీ సెమీ–లిటరేట్స్‌ను 1104 మందిని, ఇల్–లిటరేట్స్‌ను 1433 మందిని తీసుకోవడం జరిగింది. అక్కడ ఉన్న మొత్తం పాపులేషన్‌కు ఫ్యాక్టరీలో ఉద్యోగాలు కల్పించాలంటే అది కష్టమైన పని. అయినప్పటికీ, ఏదో యాన్సలరీస్‌లో జీవన ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. కమిటీ వేయవలసిన అవసరం లేదు. అక్కడ అన్ని విషయాలు సిస్టమేటిక్‌గా జరుగుతున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):– అధ్యక్షా, ఈ ఉక్కు ఫ్యాక్టరీ గురించి ఎంతో మంది ఆందోళన చేసి, ప్రాణాలు కోల్పోయారు. ఆ విషయం మంత్రిగారికి కూడ తెలుసు. వాళ్ళ ఆస్తులు కోల్పోవడం, పొల్యూషన్ వారికి మిగలడం తప్ప, వారికి కనీసం ఫ్యాక్టరీలో ఉపాధి దొరుకుతుంది మాకు ప్రయోజనం కల్గుతుందన్న అభిప్రాయం వారిలో ఈ ప్రభుత్వం కల్పించలేకపోతున్నది. ఇదొక్కటే కాదు, ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని పరిశ్రమల్లో ఇదే పరిస్థితి. స్థానికులకు ఏమైనా లాభం వస్తున్నదా అంటే వారు పొల్యూషన్ పాలు కావడం తప్ప ఇంకొకటి లేదు. అసలు ప్రభుత్వం ఈ విషయం ఎడల ఒక పాలసీ తీసుకోకపోతే, మీరు ఇట్లాగే ప్రతి దానిని దాటేసుకొని పోతూ ఉంటే, స్థానిక జనం నష్టపడి, చివరికి ఇండస్ట్రీస్ మీద తిరగబడే పరిస్థితి వస్తుందని నేను మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. కాబట్టి ఈ విషయంలో క్లియర్ కట్‌గా ఒక పాలసీని ప్రభుత్వం రూపొందిస్తుందా? పరిశ్రమల విషయంలోనే మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి (పరవాడ):- ఇప్పుడు మంత్రిగారు మళ్ళీ నిర్వాసితులకు ఉపాధి కల్పించేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పారు. నిర్వాసితులకు ఆర్-కార్డులు ఇచ్చి పది సంవత్సరాలయింది. వారందరి వయో:పరిమితి దాటిపోతున్నది. కాబట్టి రాబోయే రోజుల్లో నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించేటప్పుడు వారందరికీ వయో:పరిమితి పెంచే అవకాశం ఉందా? రెండవది, ఉక్కు ఫ్యాక్టరీలో నిర్వాసితుల్లో ఆరు వేల మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. వారందరూ నిజమైన నిర్వాసితులేనా? ఎందుకంటే వాస్తవానికి భూమిలేని వారికి, బోగస్ ఆర్ - కార్డులిచ్చారు. ఆ విషయం మీ దృష్టికి వచ్చిందా? వస్తే ఒక కమిటీని వేసి, నిజమైన నిర్వాసితులకు ఉపాధి కల్పించే విషయమై ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, రాఘవరెడ్డిగారు పాలసీ మ్యాటర్గా చెప్పారు. గవర్నమెంట్ ఇప్పటికే అడాప్టు చేసిన పాలసీని, వారు ఇచ్చిన సలహాతో జోడించి ఆలోచిస్తాం అధ్యక్షా.

ఇక సత్యనారాయణమూర్తిగారు అడిగిన దాంట్లో నిర్వాసితులు గాని వారు చాల మందికి బోగస్ ఆర్-కార్డులిచ్చారని, వయో:పరిమితిలో రిలాక్సేషన్ ఇవ్వాలని చెప్పారు. బోగస్ రిజిస్ట్రేషన్ ఏమి లేదు. అక్కడ ప్రత్యేకమైన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఓపెన్ చేయడం జరిగింది. అందుచేత రిజిస్ట్రేషన్ కరెక్టుగా జరుగుతున్నది. అటువంటి అవకాశం లేదు. ఇకపోతే, రిలాక్సేషన్కు సంబంధించి, అక్కడ ఉన్న వారికి సరైన క్వాలిఫికేషన్స్ లేకపోతే, రిలాక్సేషన్ ఇవ్వడం జరిగింది. ఏజ్ రిలాక్సేషన్ విషయంలో కూడ చాలా లిబరల్ యాటిట్యూడ్ను అడాప్టు చేసి, ఎంప్లాయిస్ను తీసుకోవడం జరిగింది డిస్ప్లేస్డ్ పర్సన్స్ విషయంలో అని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. గురునాథరావు:- అధ్యక్షా, స్టీల్ప్లాంట్ మొత్తం నా నియోజకవర్గంలో ఉంది. మంత్రిగారు చెప్పినట్లు 40 శాతం మంది నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించామన్నారు. కాని ఇంకా అక్కడ సుమారు 20 వేల ఉద్యోగావకాశాలున్నాయి. అక్కడి మేనేజ్మెంట్ లోపం వల్ల వారందరికీ ఉద్యోగాలు కల్పించడం లేదు. ఫ్యాక్టరీ ఎం.డి.గా వచ్చే వారంతా ఒరిస్సా, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుండి రావడం వల్ల ఉన్నతమైన స్థానాల్లో ఆయా రాష్ట్రాల వారినే నియమించుకొని, డ్రైవర్లు, అటెండరు వంటి చిన్న చిన్న పోస్టుల్లో మాత్రమే మన వారిని తీసుకొంటున్నారు. కాబట్టి, ఈ విషయంలో మిగతా సభ్యులు కోరినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్లాంట్ యాజమాన్యంతో కలిపి ఒక కమిటీని వేసి, మిగిలిపోయిన నిర్వాసితులందరికీ ఉద్యోగాలు వచ్చేటట్లు చేయవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, నేను ముందుగానే మనవిచేసాను. ఇది గవర్న మెంట్ ఆఫ్ ఇండియా అండర్టేకింగ్. మనం నేరుగా దాని మీద మేనేజ్మెంట్ చేయడానికి వీలులేనటువంటిది. అయినప్పటికీ, ప్రజల పట్ల ఉన్న ఇంటరెస్టుతో పర్యవేక్షణ చేయడర

జరుగుతుంది. హయ్యర్ పోస్టుల్లో ఇతర స్టేట్స్ నుండి వచ్చిన వారిని తీసుకొంటున్నట్లు సభ్యులు చెప్పారు. ఆ పోస్టులు కేవలం మెరిట్ మీద తీసుకొనే పోస్టులు కాబట్టి, దాంట్లో We cannot help. So far as lower posts are concerned, preference is given to the local people and displaced persons even by giving relaxation of qualification and age also. కమిటీ వేయవలసిన అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్:- ఎం.డి. పోస్టులో ఎవరయితే వస్తున్నారో, వారు తమ రాష్ట్రాల నుండి వచ్చే వారికి ఉద్యోగాల్లో వేసుకొంటున్నారని సభ్యుల అభిప్రాయం. కాబట్టి అది జరగకుండా చూడాలి.

శ్రీ ఎ. ధర్మారావు:- కొంత మంది ఎక్స్‌పర్ట్స్ కావాలి కదా అధ్యక్షా!

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ ఫర్ ఎండోమెంట్స్.

(ఈ దశలో శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు మరియు శ్రీ బి. సత్యనారాయణమూర్తి అంతరాయం కల్గిస్తూ ఉండగా ...)

లోకల్ పీపుల్ తీసుకొంటారు. I have given sufficient time.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కేంద్రానికి సంబంధించి అంటే ఎట్లా అధ్యక్షా? ఫ్యాక్టరీకి కావలసిన భూమిని రాష్ట్రం నుండి తీసుకొన్నారు.

మిస్టర్ స్పీకర్:- లోకల్ పీపుల్ గురించి చర్య తీసుకొంటామన్నారు. మళ్లీ అదే ప్రశ్న వేసి వై డూ యు వేస్ట్ ది టైమ్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 8 వేల మంది నిర్వాసితుల గురించి ఏమి చెప్పడం లేదు. కమిటీని వేయమనండి.

మిస్టర్ స్పీకర్:- కమిటీని వేయవలసిన అవసరం లేదు. డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ జరిపిస్తామన్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇంత అన్యాయం జరుగుతుంటే ఎట్లా చూడండి సార్. జవాబులో 8 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేది లేదని చెప్పారు. ఒక కమిటీని వేయమనండి.

మిస్టర్ స్పీకర్:- నేను న్యాయానికి దోహదం చేస్తాను. ద్రోహం చేయను. 'Is there anything to say (Sri A. Dharma Rao)?

శ్రీ ఎ. ధర్మారావు:- అక్కడ ఏదైనా ఫ్రాడ్ మరొకటి జరిగితే కమిటీ వేయవచ్చు. కాని అక్కడ everything has gone systematically. There is absolutely no need to appoint a committee.

మిస్టర్ స్పీకర్:- ఈటీ విజయలక్ష్మిగారు కూడ లోకల్ పీపుల్ గురించి, బోగస్ రిజిస్ట్రేషన్ గురించి అంటున్నారు .....

Sri A. Dharma Rao:- Already the State Government has contacted them and requested them to take local people only by giving preference and we will further pursue the matter with the Management Sir

### వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన భూమి దురాక్రమణ

2-

*9585-సర్వశ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల), ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్), ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం):- రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంగారెడ్డి జిల్లా, శంకరపల్లి మండలం, జొన్నవాడ గ్రామంలోని వేణు గోపాలస్వామి ఆలయానికి చెందిన 270 ఎకరాల భూమిని కొందరు సంఘ వ్యతిరేకశక్తులు దురాక్రమణ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆక్రమణదారులను తొలగించడానికి తీసికొన్న చర్య ఏమి?

దేవాదాయ శాఖమంత్రి (శ్రీ కె. యానాదిరెడ్డి):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

8.50 ఉ. శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఈ ప్రశ్నలకు మంత్రిగారు లేదండి, ఉత్పన్నం కాదండీ అంటూ జవాబిచ్చారు. నా నియోజకవర్గంలో 275 ఎకరాలు దేవాలయానికి సంబంధించిన భూమిని కొందరు ఈ శాసనసభలో వున్న సభ్యుల ప్రోద్బలంతో ఒక సంవత్సరం క్రితం కబ్జా చేశారు. దేవాలయానికి సంబంధించిన ఈ భూమిని కులవృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న 48 పేద కుటుంబాలవాళ్లు సాగు చేసుకుంటూ, దేవాలయానికి రొక్కం చెల్లిస్తూ వున్నారు. ఆ పేద వాళ్లను నెట్టివేసి, ప్రభుత్వంలో వున్న కొందరి అండదండలతో ఆ భూమిని కబ్జా చేశారు. కావలిస్తే దానికి సంబంధించిన ఆధారాలు నా దగ్గర వున్నాయి, మంత్రిగారికి పంపిస్తాను. మరొకసారి దానిమీద విచారణ జరిపించండి. ఇది దేవాలయానికి చెందిన భూమి. పాపం తగులుతుంది. అన్యాయంగా పేదవాళ్లను నెట్టివేశారు. దానిని

రక్షించడానికి చర్యలు తీసుకుంటారా? అంతేకాకుండా, మొత్తం ఆంధ్రప్ర– లెక్కల ప్రకారం దేవాలయ పరిధిలో లక్షా 30 వేల ఎకరాల భూమి సర్వైన సాగులేకుండా వుంది. ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమలలో వున్న ఈ దేవాలయ భూములను పేదవాళ్ళకు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఆలోచిస్తే వాటికి గైడ్ లైన్సు ఏమిటి? ఏ విధంగా చేస్తారు? మంత్రిగారు జవాబు చెప్పాలి. వేణుగోపాలస్వామి దేవాలయానికి సంబంధించిన సమాచారం నా వద్ద వుంది. పంపిస్తాను, చర్య తీసుకోండి. ఆ లక్షా 30 వేల ఎకరాల భూమిని పేదవారికి పంపిణీ చేసే ఆలోచన వుందా లేదా స్పష్టం చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. యానాదిరెడ్డి:– ఇంద్రారెడ్డిగారు చెప్పింది వేరు, నా వద్ద వున్న సమాచారం వేరు.

మిస్టర్ స్పీకర్:– వారడిగినది సప్లిమెంటరీకి ఉత్పన్నం కాదు.

**Sri K. Vidyadhara Rao**:– Hon'ble Speaker, instead of eliciting information, is putting answer in the mouth of the Minister. ఆయన స్పష్టంగా సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నారు. తమరేవిధంగా చెప్పి, పక్కదోవ పట్టించకండి. రాష్ట్రంలో అనేక దేవాలయాల ఆస్తులు దుర్వినియోగం అవుతున్నాయి. అవి చాలా చౌకగా విక్రయింపబడుతున్నాయి. 1940లో యిచ్చిన కౌళ్ళు ఈ రోజు కూడా అమలు చేస్తున్నారు. వాళ్ళు సబ్‌లీజులకు యిచ్చి లక్షలు సంపాదిస్తున్నారు. ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆయన వద్ద వున్న సమాచారం చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్:– ఆయన వద్ద వున్న సమాచారం వేరు అంటున్నారు. అది చెప్ప వచ్చు. మీ వద్ద వున్న సమాచారం చెప్పండి. అది ఉత్పన్నం అవుతుందా కాదా తర్వాత చూద్దాం.

శ్రీ కె. యానాదిరెడ్డి:– ఇంద్రారెడ్డిగారు అడిగినదానికి సమాధానం చెబుతాను. రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జొన్నవాడ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందిన 288 ఎకరాల భూమి కలదు. ఈ భూమిని సదరు దేవాలయమహంతుగా వున్న హరి భజనదాసు, ధూలిపేట వాస్తవ్యులైన చతుర్‌సింగ్‌కు కౌలుకు యిచ్చివున్నారు. ఆ గ్రామ హరిజనులు ఆ భూమిని చతుర్‌సింగు నుంచి సబ్ లీజుకు తీసుకుని వున్నారు. ఈ చతుర్‌సింగు తమను బాధించుచున్నారని, ఆ హరిజనుల నుంచి భూములను తీసుకోడానికి ప్రయత్నిస్తున్నారని తేది. 10–11–1979న ఆర్.డి.ఓ. చేవెళ్ళగారి వద్ద పటిషను దాఖలు చేయగా ఆ ఆర్.డి.ఓ. విచారణ జరిపి, పై భూములు వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందినవని, కాబట్టి చట్టప్రకారం తాసిల్దారుగారిని ఆ భూములను గవర్నమెంటు ఆధీనం లోకి తీసుకోవలసిందిగా తేదీ. 23.3.84న తీర్పు యిచ్చారు. పై తీర్పు పై చతురసింగు హైకోర్టులో .....

శ్రీ ఎన్. చంద్రాబాబునాయుడు:– అధ్యక్షా, మాకు అర్థం కావడం లేదండీ.

మిస్టర్ స్పీకర్:– వన్ మినిట్. మీకు అర్థం కావడం లేదా? అర్థం అయ్యేలా చెప్పడానికి వాయిదా వేద్దాం.

శ్రీ కె. యానాదిరెడ్డి:– నన్ను పూర్తిగా చెప్పనీయండి. అర్థమయ్యేలా చెబుతాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఇది చాలా కాలంగా జరుగుతున్న వ్యవహారం ఈ రెండేళ్లనుంచో మూడేళ్ల నుంచో జరుగుతున్నది కాదు. ఇంతకు ముందు నుంచి వాళ్లు అనుభవిస్తున్నారు. ఇదివరలో (తెలుగుదేశంపార్టీ సభ్యుల నుద్దేశించి) మీరు అధికారంలో వున్నప్పుడు కూడ కొన్ని చర్యలు తీసుకుని వుండవచ్చు. అలాగే యిప్పుడు కూడా ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటోంది. అదీ కాకుండా, వారి వద్ద సమాచారం వుంటే 'ఎక్రాస్ ద టేబిల్' చర్చించే కంటే చంద్రబాబునాయుడుగారు ఒకసారి మంత్రిగారితో కూర్చుని చర్చ చేయండి. అంత ఆసక్తి వుంటే వారితో డిస్కస్ చేయండి. చర్చించి ఒక మార్గం కనుక్కుంటే మంచిది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రోశయ్యగారు చెప్పిన దానికి నేను అభినందిస్తున్నాను. కొన్నేళ్ల బట్టి వస్తోంది నిజమే కానీ, యిటీవల చాలా ముమ్మరంగా బేరసారాలు చేసుకుంటున్నారు. టెనన్సీ యాక్టు కింద అర్బన్ ఏరియా ల్యాండు కింద కొన్ని కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తులు అమ్మివేస్తున్నారు. చాలా సార్లు చెప్పాం. ఉదాహరణకి, 247 ఎకరాలు తూర్పుగోదావరిజిల్లాలో ఒక ఎం.ఎల్.ఏ. బంధువుకి కట్టబెట్టడానికి జి.వో. రెడీ అయింది. కోటీ 70 లక్షల ప్రాపర్టీని 35 లక్షల రూపాయలకి అమ్మివేయడానికి జి.వో. ఇష్యూ చేస్తున్నారు. ఈ మూడు నెలల్లో అన్నీ అమ్మివేయకుండా, తిరుపతిలో హాతిరాజ్ మఠం, బుగ్గమఠం, కన్యకాపరమేశ్వరి టెంపుల్ వంటివి చెప్పాము. ఆ రోజు మంత్రిగారు మధ్యస్థం చేశామన్నారు. నేను కాదు, అమ్మివేస్తున్నారని అంటున్నాను. నేను కోరేది, ఈ ప్రాపర్టీలను కాపాడవలసిన అవసరం ఉందని. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుండి, దేవుడనే భయం వుంటే దయచేసి ఒక జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి. ఆ ప్రాపర్టీని మీ యిష్ట ప్రకారం అక్షను వేయకుండా అమ్మడానికి వీలు లేదు.

మిస్టర్ స్పీకర్:– ఇది డిస్కషను కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అక్షను వేయకుండా జి.వో.ల ద్వారా అమ్మివేస్తున్నారు. ముఖ్యమంత్రిగారిచ్చిన హామీలు నిలబెట్టడం లేదు. ఇష్టప్రకారం చేస్తున్నారు. అవసరమైతే హౌస్ కమిటీ వేయండి. ఎష్యూరెన్సు యివ్వండి. లేకపోతే జుడీషియరీ కమిటీ వేసి మొత్తం ఆపు చేయమనండి.

శ్రీ కె. యానాదిరెడ్డి:– అధ్యక్షా, నాయుడుగారడిగేదానికి, దీనికి సంబంధం లేదు. ఈ తీర్పుపై హైకోర్టులో చతుర్సింగు మరల దావా వేశారు. సదరు కేసు పునర్విచారణ

చేయడానికి హైకోర్టు వారు ఆదేశాలు యిస్తూ స్టాటస్‌కో మెయిన్‌టెయిన్ చేయాలని ఆదేశాలిచ్చారు. ఆర్.డి.ఓ.గారు చూస్తూన్నారు. తీర్పు వచ్చే వరకూ మేము ఏదీ చెప్పే పరిస్థితి లేదు.

Mr. Speaker:- In that case, I shall postpone the question మీది క్వశ్చనుకు సంబంధించింది కాదు.

శ్రీ కె. యానాదిరెడ్డి:- అధ్యక్షా .... అధ్యక్షా .. చెప్పనివ్వండి అధ్యక్షా, 9.00 నన్ను సమాధానం చెప్పనివ్వకపోతే ఎట్లా? చెప్పనివ్వండి సార్. ఉ.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- ముందు చంద్రబాబును అడగనివ్వండి.

శ్రీ కె. చంద్రబాబునాయుడు:- సార్, ముఖ్యమంత్రిగారు ఇంటర్‌ఫియర్ అయ్యారు కాబట్టి చాలా సంతోషం. నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చేది ఏమిటంటే, రాష్ట్రంలో టెనెన్సీ పేరు మీద కొన్ని కోట్ల రూపాయలుచేసే ఎండోమెంట్స్ భూములు ఆక్షన్ వేయ కుండా మామూలుగా టెనెన్సీ పేరుతో ఇస్తున్నారు. 5, 6 లక్షల విలువ చేసే ప్రాపర్టీని 50 వేలకే ఇస్తున్నారు. ఇందులో చాలామంది రాజకీయ నాయకుల ఇంటర్‌ఫియరెన్స్ ఉంది. పార్టీపేరు చెబితే బాగుండదు కానీ, ఈ రాజకీయ నాయకులు బినామీపేర్లతో హ్యాండోవర్ చేసుకుంటున్నారు. తిరుపతిలో బుగ్గమఠం, అక్కరాజు మఠం ఇంకా తిరుపతిలోనే కాకుండా మద్రాసు, బాంబే, బెంగుళూరు, ఊటీలలో కూడా ఎండోమెంట్స్ ప్రాపర్టీలు వున్నాయి. ఇవన్నీ ఆక్షన్ వేయకుండా దొంగతనంగా ఎక్కడో కోర్టులో కూర్చొని ఫైనల్ చేయడం జరుగుతోంది. ఈ విధంగా చాలా జరిగాయి. అదే విధంగా 250 ఎకరాలు తూర్పు గోదావరి జిల్లాలో జక్కంపూడి వారి నియోజకవర్గంలో 1 కోటి 70 లక్షలు విలువచేసే ఆస్థిని 32 లక్షలకే ఇవ్వాలని జి.వో తయారు చేశారు. ఈ విషయంలో నేను మిమ్మల్ని కోరేది దీనిపై హౌస్ కమిటీ వేసినా సరే, లేకపోతే ఎంక్వయిరీ చేసి ఇవన్నీ ఎగ్జామిన్ చేసి ఎవరయితే భూములు అమ్ముతున్నారో వారిపై యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. ఏ ఏ దేవస్థానాలకు సంబంధించి ఇవి జరిగాయో ఆ కంప్లయింట్స్ మా వద్ద వున్నాయి. అవి కూడా ఇమ్మంటే ఇస్తాము. ఏదయినా ఓపెన్ ఆక్షన్ ఇవ్వండి, లేకపోతే ప్రాపర్టీని కాపాడమని కోరుతున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన జవాబు వాస్తవం. నేను బడ్జెట్ సమావేశాలకు ముందు జరిగిన సమావేశాలలోనే సమాధానం చెప్పాను. లీజ్‌కు ఇస్తే లీజు క్యాన్సిల్ చేసి, తిరుపతి దేవస్థానం ఆస్థి ఆక్షన్ వేయకుండా అమ్మవద్దని ఆర్డర్ చేశాను. అందుకు విరుద్ధంగా ఏమన్నా జరిగితే ఆ ఆఫీసర్స్ మీదే కాదు, అందరి మీద తప్పకుండా యాక్షన్ తీసుకుంటాను.

ఏలూరు కాలువపై రెగ్యులేటర్

*9549-శ్రీ ఎం. రత్నబోస్ (గన్నవరం) :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) విజయవాడ, ఏలూరు మధ్యన 75 కి.మీ. పొడవునవున్న ఏలూరు కాలువపై రెగ్యులేటర్ (లాకులు)ను ఇంకను ఏర్పాటు చేయని విషయం వాస్తవమేనా,

(ఆ) ఆ కాలువ కొసనగల భూములకు నీరు అందని కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనా,

(ఇ) సదరు కాలువకు ప్రతి సంవత్సరం గండ్లు పడుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, రెగ్యులేటర్ నిర్మాణపు పనిని ఎప్పుడు చేపడతారు, దానిని ఎప్పటి లోగా పూర్తి చేస్తారు?

ముఖ్యమంత్రి తరఫున వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ కుడుపూడి ప్రభాకరరావు).- (అ) ఏలూరు కాలువపై హెడ్ రెగ్యులేటర్ 1.920 కి.మీ. వద్ద కాలువ చివరిభాగంలో 54.80 కి.మీ. వద్ద మొత్తం రెండు రెగ్యులేటర్లు ఉన్నాయి.

(ఆ) కాలువలో నీరు 1250 క్యూసెక్కులకన్నా తక్కువ ఉన్నప్పుడు కాలువ చివరి భూములకు నీరు సరఫరా చేయడం ఇబ్బంది అవుతుంది.

ఇ) కాలువగట్లు బలహీనంగా ఉన్నందువల్ల ఏలూరు కాలువకు గండ్లు పడుతున్నాయి.

(ఈ) రెగ్యులేటరు నిర్మాణం అవసరంలేదని టెక్నికల్ మోనిటరింగు కమిటీ వారు సెంట్రల్ డిజైన్సు ఆర్గనైజేషను చీఫ్ ఇంజనీరు భావించారు. రెగ్యులేటరు నిర్మాణానికి ఆ కాలువకు గండ్లు పడకుండా నివారించడానికిగాను రామిలేరు డ్రైయిను క్రింద వరదనీరు పోవడానికి నిర్మించిన టన్నల్‌కు అభివృద్ధి పనులు చేయాలని వారు సలహా ఇచ్చారు. ఆ పనులు పూర్తి అయ్యాయి. బలహీనంగా వున్న రీచిలలో కాలువగట్లు పటిష్టవంతం చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ ఎం. రత్నబోసు:- అధ్యక్షా, దాదాపు 65 కిలోమీటర్లు పొడుగు వుండే ఈ ఏలూరు కాలువకు రెగ్యులేటర్ లేకుండా వుండడం ప్రపంచంలోనే బహుశా ఎక్కడా వుండి

వుండదు. మంత్రిగారు అంటున్నారు, ఈ కెనాల్ మీద రెగ్యులేటర్ అవసరం లేదని మానిటరింగ్ ఇంజనీరింగ్ కమిటీవాళ్ళు చెప్పారని చెబుతున్నారు అది అవాస్తవం. అక్కడ నుండి జిల్లా సి.ఇ., ఎస్.ఇ. ప్రపోజల్స్ అప్రూవ్ చేసి పంపారు. ఈ వర్క్‌ను సి.ఇ.ఆర్.పి. వర్క్‌గా ఇనుక్లూడ్ చేయమని చెప్పారు. ఆ విధంగానే చేయడం జరిగింది. చివరలో ఫండ్స్ లేకపోవడం వలన డ్రాప్ చేశారు. దీనివలన ఇబ్బంది ఏమిటంటే, ప్రతి సంవత్సరం ఈ ఏలూరు కెనాల్ గన్నవరం దగ్గర గండి పడుతున్నందున, దాదాపు నెలా పదిహేను రోజుల వరకు పరిస్థితి ఇదేవిధంగా ఉండడంవలన పంటలు చాలా నష్ట పోతున్నాము. ఎట్టి పరిస్థితిలోనైనా ఈ సంవత్సరం ఎలూరు కెనాల్‌మీద రెగ్యులేటర్ తీసుకొని తీరాలి. చాలా అత్యవసరం. కావాలంటే జిల్లా ఎస్.ఇ. నుండి రిపోర్టు తెప్పించు కోండి. ఇక్కడ హైదరాబాదులో కూర్చుని మానిటరింగ్ కమిటీ చెప్పారు. అవసరం లేదని చెప్పడం తప్పు. అవాస్తవం. ఫైనాన్స్‌వారు అభ్యంతరం పెడుతున్నారని చెబుతున్నారు గాని కాలువ కెపాసిటీ 1600 క్యూసెక్స్ ఉంటే ఎప్పుడూ అంత నీరు వదలడంలేదు ఇది లైఫ్ అండ్ డెత్ సమస్య. ప్రతి సంవత్సరం కాలువవచ్చి గండిపడుతోంది. కాబట్టి రెగ్యులేటర్ కట్టించమని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఆయనను సమాధానం చెప్పనిస్తారా లేదా. మీరు కూర్చోవాలి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది, కెనాల్ పొడుగుకూ, టైల్ ఎండ్‌కు కూడా నీరు అందించాలి అంటే ఆ కెనాల్ డిజైన్ డిస్‌చార్జింగ్ కెపాసిటీ 1643 క్యూసెక్స్. కానీ ఈవేళ కాలువ గట్ల యొక్క పరిస్థితి ఉండవలసిన స్టాండర్డ్స్‌లో లేదు కాబట్టి 1250 క్యూసెక్స్ కన్నా ఎక్కువ నీరు పంపితే కాలువ గండ్లు పడుతుంది. గౌరవసభ్యులు ఇటువంటి పొడుగు కాలువకు రెగ్యులేటర్ లేకపోవడం అవాస్తవం అని అన్నారు. యాక్చువల్‌గా టెక్నికల్ స్టాండర్డ్స్ ప్రకారం, సాధారణంగా రెగ్యులేటర్ ఎక్కడ వుండాలి. అంటే కాలువలో అన్‌ఈవెన్ అంటే ఎత్తుపల్లాలు ఉంటే అక్కడ రెగ్యులేటర్ అవసరం ఉంటుంది. ఇక్కడ ఈ ఏలూరు కెనాల్ 64 కిలోమీటర్లు కాంటూర్ కెనాల్. అందుచేత మధ్యలో దానికి రెగ్యులేటర్ పెట్టవలసిన అవసరం లేదు. అంతేకాకుండా నావిగేషన్ కెనాల్ కాబట్టి రెగ్యులేటర్ అండ్ లాక్ సిస్టం పెట్టడానికి అవకాశం లేదు. ఆ విషయం పరిశీలన చేసిన తరువాత ఛీఫ్ ఇంజనీర్ 24వ కిలోమీటరు వద్ద కడితే బాగుంటుందని అనుకొన్నారు. తరువాత సిఇఆర్‌పి వర్క్స్ వరల్డ్ బ్యాంక్ లోన్‌తో చేయాలని నిర్ణయం తీసుకొని దీనిని సిఇఆర్‌పి ఇంజనీర్ ఆఫ్ డిజయిన్స్‌కు రిఫర్ చేయడం జరిగింది. వారు ఏమన్నారు అంటే టెక్నికల్ స్టాండర్డ్స్ ప్రకారం లాక్స్ అవసరం లేదని చెప్పడం జరిగింది. కానీ వారు ఇచ్చిన సలహా ఏమిటంటే రామిలరు డ్రెయిన్‌కు బండ్స్ సరిపోవడం లేదు కాబట్టి దాని డిస్‌చార్జింగ్ కెపాసిటీ ఎక్కువ చేయడానికి మొత్తం 8 బండ్స్ కడితే బాగుంటుందని సూచించగా 8 బండ్స్ కట్టాము. దీనికి 121 కోట్ల 20 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. మొన్న క్లోజ్ పీరియడ్‌లో కొన్ని చోట్ల బ్యాంక్స్ వీక్‌గా వుంటే 10 లక్షలు ఖర్చుపెట్టి వాటిని రెయిజ్ చేయడం జరిగింది. మిగిలిన వల్‌నరబుల్ పార్ట్స్‌ను వచ్చే క్లోజప్ పీరియడ్‌లో చేస్తాము. పైగా ఈ కాలువ 40 రోజులకంటే ఎక్కువగా క్లోజ్ చేయ డానికి వీలులేని పరిస్థితి ఉంది. ఏలూరుకు డ్రింకింగ్ వాటర్ ....

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పింది క్లియర్‌గా వుంది. ఇంతకంటే చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ ఎం. రత్నబోసు:- ఇప్పుడు 1620 కెపాసిటీ అని మంత్రిగారే అంగీకరించారు. కానీ 1250 కంటే ఎక్కువ ఇవ్వలేకపోతున్నారు. దీనికి ప్రధాన కారణం రెగ్యులేటర్ లేక పోవడం. రాములేరుకు ఈ కాలువకు సంబంధం లేదు. గండి గన్నవరం వద్ద పడుతోంది నీరు నిలవాలంటే తూములు కడితే తప్ప నీరు ఉండదు. దీనికి ఫండ్స్ లేకపోవడం మన కట్టలేదా? దీనిని కట్టిస్తారా? ఎప్పుడు కట్టిస్తారు? చెప్పండి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- అధ్యక్షా, 1620 క్యూసెక్కుల నీరు క్రిందకు వెళ్ళాలంటే కాలువ గట్లు ఎక్కువగా ఉండాలి. కానీ ప్రస్తుతం కాలువ గట్లు ఎత్తుగా లేవు. ఏలూరు కెనాల్ అప్పర్ రీచెస్‌లో వాగులు ఎక్కువగా వున్నందున వర్షాకాలంలో ఆ వాగుల నుండి నీరు ఏలూరు కాలువకు చేరడంతో ఓవర్‌ఫ్లో అయి గట్లు బ్రీచ్ అవుతున్నాయి. ఈ నాచ్యురల్ బ్రీచెస్‌కంటే మ్యాన్‌మేడ్ బ్రీచెస్ ఎక్కువగా అవుతున్నాయి; ఈ నాచ్యురల్ బ్రీచెస్ కంటే మ్యాన్‌మేడ్ బ్రీచెస్ ఎక్కువగా జరుగుతున్నాయి; వారి వారి పొలాలు పాడైపోతాయని నీరురాకుండా పైననే బ్రీచ్ చేస్తున్నారు. unless & until, some norms and standards are followed, it is not possible to push through water to the tail-end. ఈ సమస్య సర్దుబాటు చేయడానికి వాళ్ళు ఇచ్చిన సలహా ఏమిటంటే, రాములేరు డ్రైన్ కాకుండా ....

9.10 ఉ. (శ్రీ ఎం. రత్నబోసుచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- టైమ్ లేదు కదా అన్ని సప్లిమెంటరీలకి If you do not know the procedure, I cannot help. మీరు ఆ పద్ధతిలో మాట్లాడి, మీ ఇద్దరే మాట్లాడితే ఇక్కడి మేము ఎందుకు?

(శ్రీ ఎం. రత్నబోసుచే అంతరాయం)

మీ బెంచ్‌కు ట్రైనింగ్ ఎవరు ఇవ్వాలి?

Sri K. Prabhakara Rao:- The question of deviation does not arise.

(శ్రీ ఎం. రత్నబోసుచే అంతరాయం)

ఫండ్స్ లేకపోవడం చేత క్యాన్సిల్ చేయడం కాదు. సుమారుగా రు. 35 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. కొన్ని ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. మీరు ఒప్పుకుని తీరాలి. Practical problems are there. This cannot be postponed for more than 40 days because it has to carry water to Eluru.

మిస్టర్ స్పీకర్:- మీరు సమాధానం చెప్పిన కొద్దీ సప్లిమెంటరీలు నాలుగు ఎక్కువ వస్తున్నాయి.

శ్రీ కె. ప్రభాకరరావు:- (శ్రీ ఎం. రత్నబోసు వైపు చూస్తూ) నేను చెప్పేది వినండి మీకు రెగ్యులేటరే అక్కరలేదు. రెగ్యులేటర్ లేకపోయినా, సరే, బండ్ క్రియేట్ చేస్తే పర్పస్ సర్వ్ అవుతుంది. దానిని చేయడానికి ప్రయత్నం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:- మినిష్టర్‌గారూ, మీరు ఇద్దరూ మాట్లాడితే నాకు చాలా ఇబ్బంది అవుతుంది.

Sri K. Prabhakara Rao:- Shall I read the answer.

Mr. Speaker:- There is another supplementary also. Let it come. మీరు ఒకేసారి సమాధానం చెబితే, ఎలాగైనా 40 నిమిషాలకు తక్కువ కాకుండా మీరు సమాధానం చెప్పరు. ఇంకొక సప్లిమెంటరీ రానివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, సమాధానంలో 1250 క్యూసెక్కుల నీరు ఒదిలితే టెయిల్ ఎండ్స్‌కు నీరు సరిపోదని అన్నారు. What is the capacity of the canal? Is the present canal carrying water to its capacity? If not, what is the action taken by you? మీరు కెనాల్ బండ్స్ ప్రతి సంవత్సరమూ బ్రీచ్ అవుతున్న మాట వాస్తవమే, వీక్‌గా ఉన్నాయి కాబట్టి రు. 10 లక్షలు ఖర్చు పెడితే ఆ బండ్స్ 'కన్‌స్ట్రక్షన్' అవుతుంది అంటున్నారు. Is it not a fact that it is not due to the bunds? Because of lack of regulator there, it is not able to carry water to its capacity. దానికి సమాధానం చెప్పమనండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, కెనాల్ టెయిల్ ఎండ్స్‌కు పూర్తి నీటి సరఫరా చేయాలంటే 1650 క్యూసెక్కుల నీరు కనుక పుష్ చేస్తే తప్ప టెయిల్ ఎండ్స్‌కు నీటి సరఫరా సరిపోదు. కాని ఈ రోజు నాటికి 1250 క్యూసెక్కుల కన్నా నీరు ఎక్కువ పంపిస్తే, కెనాల్స్ ఓవర్ ఫ్లో అయి బ్రీచెస్ అవుతాయి. కనుక 1250 క్యూసెక్కుల కంటె ఎక్కువ నీరు పంపించ లేకపోతున్నాము. అందుచేత టెయిల్ ఎండ్స్‌లో ఉన్నవారు క్రిటికల్ పిరియడ్స్‌లో ఇబ్బంది పడుతున్నారు. అందుచేత రొటేషన్ సిస్టమ్ పెట్టుకోవడం జరుగుతుంది. ఇవి అన్నీ దృష్టిలో పెట్టుకుని ఏమి చెయ్యాలో అన్నీ టెక్నికల్‌గా .....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, వారు ఇప్పుడు సమాధానం చెబుతూ అన్నారు. 1250 క్యూసెక్కుల కంటే నీరు పంపలేకపోతున్నాము, అందుచేత రొటేషన్ పద్ధతి అవలంభిస్తున్నాము అన్నారు. When you have designed your canal, you

have registered an ayacut for 1650 cusecs. మీరు 1250 క్యూసెక్కుల కంటె ఎక్కువ నీరు పంపలేకపోతున్నాము అంటే, Is it not contradictory of your own stand. ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకొంది? 1650 క్యూసెక్కుల నీరు పంపడానికి మీరు ఏమి చర్య తీసుకున్నారో చెప్పండి. What are the reasons for the canal not able to carry that much of water.

Mr. Speaker:- You are taking much time.

శ్రీ కె. ప్రభాకరరావు:- ఏలూరు కెనాల్‌కు ఉన్న ప్రాబ్లమ్ ఏమిటనేది విద్యాధర రావుగారు గమనించాలి. కాలువలో ఉన్న నీరు కాకుండా వర్షాకాలంలో దీనిలోకి కొన్ని ఇతర వాగులలోని నీరు కూడా అదనంగా వచ్చి పడడంవల్ల నీరు ఎక్కువ అయి, బండ్స్ బ్రీచ్ అయిపోవడం జరిగింది. ఎక్కువ ప్రదేశాలలో బ్రీచెస్ పడడం జరిగింది. అవి ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉంది. అందుచేత రామిలేరు కాలువలోని నీరు కొంత డైవర్ట్ చేయడానికి ఎక్స్‌ట్రా వెన్ట్లు క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతో 3 వెన్ట్లకు బదులు 8 వెన్ట్లను నిర్మించడం జరిగింది. ఈ 8 వెన్ట్లు పనిచేస్తున్నాయి. కాబట్టి కొంత నీరు దానివల్ల డిస్చార్జి అయిపోవడంవల్ల 5 వెన్ట్లు ఇంప్రూవ్ చేయడం జరిగింది. రు. కోటి 20 లక్షలతో ....

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగిన దానికి, క్వశ్చన్‌కూ సరిపోవడంలేదు. క్వశ్చన్ నెం. 9352.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, సమాధానం చెప్పనివ్వండి. దయచేసి తమరు ఆలోచించండి. వారు చెప్పిన సమాధానానికి చాలా ఆందోళనపడవలసిన అవసరం ఉంది. 1650 క్యూసెక్కుల నీరు పంపకపోతే టెయిల్ ఎండ్స్‌కు నీరు అందదు అన్నారు. 1250 క్యూసెక్కుల కన్నా ఎక్కువ నీరు పంపే అవకాశం లేదు అన్నారు. రొటేషన్ పద్ధతి మీద నీరు పంపిస్తామని చెప్పారు. మంత్రిగారే ఈ పద్ధతిలో స్పష్టంగా సమాధానం చెబితే అక్కడ ఇంజనీర్లు ఏమి చేస్తారో చెప్పండి? రైతులు ఆందోళన చెందక ఏమి చేస్తారో చెప్పండి?

మిస్టర్ స్పీకర్:- ఈ ప్రశ్నకు ఒక్క సప్లిమెంటరీకే ఇంత సమయం పడితే ఎట్లా? మీరు మంత్రిగారి ఛాంబర్‌లోకి పోయి సమాధానం వివరంగా పొందండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రైతులకు ఆందోళన కలిగే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటోందో చెప్పమనండి?

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మీరు ఆయన ఛాంబర్‌లోకి వెళ్ళి డిస్కస్ చేయండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, చాలా వల్నరబుల్ బ్రీచెస్ ట్యాకిల్ చేయడం జరిగింది. So far identified vulnerable breaches between KM 12

and KM 48 ---- ఎనికేపాడు నుంచి తేలప్రోలు గ్రామం దాకా removing all sources ....

(Interruptions)

(శ్రీ ఎం. రత్నబోసుచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు మంత్రిగారి ఛాంబర్‌లోకి వెళ్ళి సమాధానం అడగండి. ప్రభాకరరావుగారూ, ఈ డౌట్ ఇప్పుడు క్లియర్ కాదు. మీ ఛాంబర్‌లోకి పిలిచి చెప్పవచ్చు. Better if you discuss.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులకు మీరు సలహా ఇచ్చిన మేరకు వారికి అభ్యంతరం లేకపోతే, ఈ క్వశ్చన్ అవర్ అయిపోయాక ఛాంబర్‌కు వస్తే ....

శ్రీ ఎం. రత్నబోసు:- ఛాంబర్ కాదండి, 2,50,000 ఎకరాల రైతాంగం సమస్య ఇది. నా ఒక్కడిదీ కాదు. మీరు సి.ఇ.ఆర్.పి. వర్క్సులో ఇన్‌క్లూడ్ చేశారు. మినిష్టరుగారూ దయచేసి అర్థం చేసుకోండి. మీరు సి.ఇ.ఆర్.పి. వర్క్సులో రు. 35 లక్షలు ఖర్చు చేయడానికి అంగీకరించారు. థర్డ్ యూనిట్‌లో చేయడానికి అంగీకరించారు; స్థలం కూడా నిర్ణయించారు. నిర్ణయించిన తరువాత నిధులు లేవు అన్న కారణం చేత, తరువాత చేసుకుందామని పోస్ట్‌పోన్ చేశారు. అది చెప్పండి. ఎప్పుడు చేస్తారో చెప్పండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- నిధులు లేకపోవడం కాదు. వర్క్ చేసే వర్కింగ్ సీజన్ లేదు. కేవలం 40 రోజుల పీరియడ్‌కు సెకండ్ క్రాప్ క్లోజర్ జరగలేదు. ఎక్కువ వర్క్సులో అన్ని వర్క్సు జరిగే అవకాశం లేదు కాబట్టి, ఆ పనులు జరుగలేదు. అలాగే, హై ప్రీమియమ్ ఆఫ్ టెండర్స్ కోట్ చేయడంవల్ల కొన్ని పనులు జరుగలేదు. సి.ఇ.ఆర్.పి. పనులు చేయాలనే ఉద్దేశ్యంతో చీఫ్ ఇంజనీర్ (టెక్నికల్)కు పంపించడం జరిగింది.

Mr. Speaker:- You should have the minimum courtesy. ఆ మెంబర్ కూడా అడిగిన వెంటనే కూర్చోవాలి. 24 గంటలూ నిటుమంటానంటే నేనేమీ చెప్పలేను. ప్రశ్న అడిగి కూర్చోవాలని కూడా తెలియకపోతే, అసలు యాక్షన్ ఎట్లా తీసుకోవాలి? రిప్లయి ఏమి చెబుతారు?

(శ్రీ ఎం. రత్నబోసుచే అంతరాయం)

శ్రీ కె. ప్రభాకరరావు:- వారు చెప్పిన వాదనే తప్పు, నేను చెప్పేది వినడం లేదు. Sir, the construction of proposed regulator was programmed to be taken up C.E.R.P. under World Bank aid during 1992-93. The

Chief Engineer, C.E.R.P. has referred the proposals to the Chief Engineer, Central Designs Organisation for finalising the designs, but the Chief Engineer, C.B.C. has opined that the necessity of the structure is not established satisfactorily. However the matter was reffered to Technical Monitoring Committee (CERP) in its 58th meeting held on 7.10.92 at Hyderabad, the proposals for construction of cross regulator-cum-lock at M. 24/7 (KM 40.040) of Eluru canal are dropped from the C.E.R.P. programme.

As against the full supply discharge of 1643 C/s Eluru canal to cater the needs of the entire registered ayacut of 1,15,000 acres, only a minimum of 1250 C/s is drawn in Eluru canal due to weak banks the embankment reaches and also for want of repairs in the water prisum like removal of side accretions and shoales especially in the reach from KM. 12,000 to 40,000 where the programmed C.E.R.P. work is not carried out. Due to this, adequate water supply could not be maintained in the tail end reaches thereby causing hardship to the tail-end ayacutdars sometimes in peak demand. In order to mitigate this hardship to the tail end ayacutdars efforts are being taken to supply water to the tailend lands duly providing turn system.

Due to heavy rain fall in the catchment areas of Budameru Ramileru and Thammileru all the rivers and streams and drains simultaneously raise up to over and above their capacity and the flood water entering the Eluru canal resulting in breaches to the canal banks during heavy rains. The upland streams on left side of Eluru canal are discharging water into Eluru canal causing several breaches. Some of the breaches were, can be, made by the local people with an apprehension that their villages and lands would submerge and to get quick relief from submersion. These are the reasons, Sir.

9.20 మిస్టర్ స్పీకర్:- ప్రభాకరరావుగారు దీని మీద 10 లక్షల రూపాయలు ఎక్స్‌పెండిచర్
ఉ. చేసేది ఉంటే మనము ఏమయినా ...

శ్రీ కె. ప్రభాకరరావు:– రు. 10 లక్షలు చేయడం జరిగింది. ఇంకా బ్యాంక్స్ ధ్రైడ్ చేయడానికి ఖర్చు పెట్టవలసి ఉంది. ఎన్షూయింగ్ క్లోజర్ పిరియడ్స్‌లో కొంత పని టేకప్ చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:– ఇది ఇక్కడ అయ్యేట్లు లేదు. మీ ఛాంబర్స్‌లో అయితే దాని మీద అష్యూరెన్స్ ఇచ్చేట్లు చేయవచ్చు.

శ్రీ కె. ప్రభాకరరావు:– క్వైట్ వెల్‌కమ్.

## అరకులో అల్యూమినియం కార్మాగార స్థాపన

4–

*9332–శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– భారీ పరిశ్రమలశాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రూ. 2,400 కోట్ల ఖర్చుతో అరకు లోయలో రెండు అల్యూమినియం కార్మాగారాలను స్థాపించబడనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అవి ఎప్పటిలోగా ప్రారంభించబడతాయి;

(ఇ) సదరు కర్మాగారాలను ప్రభుత్వ రంగంలో స్థాపిస్తారా, ప్రైవేటురంగంలో స్థాపిస్తారా?

చిన్నతరహా పరిశ్రమల శాఖామాత్యుల తరఫున ఉన్నత విద్యాశాఖామాత్యులు (శ్రీ ఎ.ధర్మా రావుగారు):– (అ) అల్యూమినియం ప్లాంటులను నెలకొల్పేందుకు ప్రయివేటు రంగం కంపెనీల నుండి మూడు ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులకు ప్రతిపాదించిన పెట్టు బడుల వివరాలు యిలా వున్నాయి:

(1) మెసర్సు బిర్లా టెక్నికల్ సర్వీసులు – రూ. 2091.00 కోట్లు.

(2) మెసర్సు హిందూస్థాన్ డెవలప్‌మెంట్ కార్పొరేషను లిమిటెడు – రూ.2093.00 కోట్లు.

(3) మెసర్స్ కందుల అల్యూమినియం లిమిటెడు – రూ. 362.88 కోట్లు.

(ఆ) మెసర్స్ బిర్లా టెక్నికల్ సర్వీసుల వారు, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తేదీ నుండి 5 సంవత్సరాల లోపున వారు ఉత్పత్తిని ప్రారంభించగలమని సూచించారు. అయితే, ఇతర కంపెనీలు ఫాక్టరీలను ప్రారంభించే గడువు కాలాన్ని గురించి ఎటువంటి సూచన చేయలేదు.

(ఇ) ఈ యూనిట్లను ప్రయివేటు రంగంలో నెలకొల్పాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఇచ్చారు. కానీ అల్యూమినియం ఫ్యాక్టరీ యొక్క పెట్టుబడి మొత్తం ఎంత అవుతుంది? దాని వివరాలు ఏమీ చెప్పలేదు. మూడు ఫ్యాక్టరీల ముగ్గురూ కలిసి రు. 4,546 కోట్ల పెట్టుబడి పెట్టే అవకాశం ఉందని అన్నారు. దీని ప్రకారంగా ప్రైవేట్ వారికి అప్పజెప్పే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం వాటా 60 శాతం ఇందులో ఇమిడ్చి ప్రభుత్వ యాజమాన్యంలో నడపడానికి ప్రభుత్వం ఏమయినా ఆలోచిస్తుందా? ఆలోచించకపోతే దీని కొసం కేంద్రప్రభుత్వానికి ఆమోదం గురించి రాష్ట్ర ప్రభుత్వం రికమెండ్ చేసిందా? అలా అయితే ఏ తేదీన చేసినది. ఇవ్వనట్లయితే ప్రభుత్వం అనుమతి ఇవ్వని కారణం ఏమిటి? ఆ జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి? ఈ ఫ్యాక్టరీ నెలకొల్పితే ఎంత మంది పని చేసే అవకాశం ఉందో సెలవిస్తారా?

శ్రీ ఎ. ధర్మారావు:- ఈ మూడు కంపెనీలు చేసిన ప్రతిపాదనల తాలుకు మొత్తాన్ని కల్పి చినమల్లయ్యగారు ఒకే ఫ్యాక్టరీగా అభిప్రాయపడుతున్నారు. అక్కడ ఒక్క ఫ్యాక్టరీ కాదు. ముగ్గురు మూడు ఫ్యాక్టరీలు పెట్టడానికి ప్రతిపాదనలు పంపారు. ఫ్యాక్టరీ ఎంత అవుతుందంటే, దాని కెపాసిటీని బట్టి దాని కాస్ట్ ఉంటుంది. వేరియస్ కెపాసిటీస్‌తో ప్రతిపాదనలు పంపారు. ఆ మైన్స్ ఉన్న ఏరియా అంతా ఏజెన్సీ ప్రాంతంలోనిది. ఫారెస్ట్ ఏరియాకి సంబంధించినది. ఈ ఫారెస్ట్ అంతా కేంద్ర ప్రభుత్వం అధీనంలోనిది. వీటిని ప్రైవేటు కంపెనీలకు ఇవ్వడమా లేదా అనే విషయమై గతంలో ఆలోచనకి వచ్చి 1990 ప్రాంతంలో ప్రైవేట్ ఫర్మ్స్‌వారికి ఇవ్వడానికి ఇష్టం లేక రిజెక్ట్ చేయడం జరిగింది. ఇటీవల గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లిబరలైజ్ ఇండస్ట్రియల్ పాలసీని అనుసరించి ప్రభుత్వానికి ఇప్పట్లో ఫ్యాక్టరీ స్థాపించే ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేనందువల్ల ప్రైవేట్‌వారికి ఇచ్చే ఆలోచన జరుగుతోంది. ఇదమిద్ధమయిన నిర్ణయానికి ఏమీ రాలేదు. దానితోబాటు మైనింగ్ కార్పొరేషన్ వారు అప్లికేషన్ పెట్టారు. కొంత ప్రైవేట్ వారితో కొలాబరేట్ అయి ముందుకు వస్తే మైనింగ్ కార్పొరేషన్ వారికి ప్రిఫరెన్స్ ఇవ్వడం జరుగుతుంది. ఇది కేవలం ప్రతిపాదనస్థితిలోనే ఉంది కానీ అంతకు మించి ముందుకు వెళ్ల లేదు

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):- ఈ ప్రశ్నకు సమాధానం రాంభూపాల్ చౌదరిగారు చెప్పాలి. కానీ వారు అమెరికా పర్యటనలో ఉన్నారు కాబట్టి వారి బదులు హరిరామజోగయ్యగారు చదువుతారన్న నోటీస్ ఇప్పుడే వచ్చింది. కానీ ఇప్పుడు ధర్మారావుగారు చెప్తున్నారు. అసలు ఇది ఏమిటి. అసెంబ్లీలో ఏమయినా పద్ధతి ఉందా. వివరణ కావాలి?

శ్రీ ఎ. ధర్మారావు:- వారికి జవాబు వారి పద్ధతిగా వచ్చింది.

శ్రీ ఎ. నరేంద్ర:- అసలు సర్క్యులేట్ చేసిన దానికి విలువ ఉందా లేదా?

మిస్టర్ స్పీకర్:– డెలిగేటెడ్ టు హ్యాయ్యర్ ఎడ్యుకేషన మినిష్టర్

శ్రీ ఎ. నరేంద్ర:– మీరు ఇచ్చిన నోటీస్ ఇప్పుడే అందింది.

మిస్టర్ స్పీకర్:– ఆల్‌రెడీ పర్మిటెడ్. కాబట్టి సమాధానం చెప్పేటప్పుడు అబ్జక్ట్ చేస్తే ఎలా?

శ్రీ ఎ. నరేంద్ర:– పద్ధతిలేని పద్ధతిలో నడిపితే ఎలా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సపూర్):– మెసర్స్ బిర్లా టెక్నికల్ సర్వీసవారు కేంద్ర ప్రభుత్వం నుండి ఎప్పుడు అనుమతిని పొందారు. ఆ తేది వివరాలు కావాలి, ఎందుకంటే ఆ తేది నుండి 5 సంవత్సరాల లోపల పూర్తి చెయాలి కాబట్టి అది స్పష్టంగా చెప్పవలసి ఉంది. రెండవది మెసర్స్ హిందుస్తాన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, మెసర్స్ కందుల అల్యూమినియం లిమిటెడ్ ఇవి రెండూ కంపెనీల యాజమానులు ఎవరు? వీరు కేంద్ర ప్రభుత్వానికి అనుమతి గురించి ఇచ్చారా? ఎప్పుడు ఇచ్చారు? కేంద్ర ప్రభుత్వం నుండి ఎందుకు జాప్యం జరుగుతోంది. ఇది మన ఆంధ్రలో బృహత్తరమయిన కార్యక్రమం. కాబట్టి మంత్రిగారు వివరాలతో సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:– ఇందులో ఎవరి అప్లికేషనూ ఆమోదించడం జరగలేదు. కేవలం ప్రతిపాదనల దశలోనే ఉంది. మైనింగ్ కార్పొరేషన్‌వారు అప్లై చేశారు కాబట్టి న్యాచురల్‌గా మైనింగ్ కార్పొరేషనవారికి ప్రిఫరెన్స్ ఇవ్వడం జరుగుతుంది. గతంలో అంటే 1993లో జరిగిన సర్వే తప్ప లేటెస్ట్ సర్వే జరగలేదు. అప్పుడు రిజర్వ్ చెయడం జరిగింది. ఇప్పుడు మారిన పాలసీ ప్రకారం ప్రైవేట్ వారికి ఇవ్వాలనే ఆలోచన ఉంది. కాని అది ఇంకా ఒక రూపానికి రాలేదు. కాబట్టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, స్టేట్ గవర్నమెంట్ రెండూ కన్‌సల్ట్ అయి ఏజెన్సీ ప్రాంతమని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం చెయడం జరుగుతుంది. ప్రిలిమినరి స్టేజ్‌లో ఉంది. ప్రోగ్రెస్ ఇంతవరకూ జరగలేదు. మైనింగ్ కార్పొరేషనకి ప్రాధాన్యత ఇచ్చి ప్రోగ్రెస్ జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– యాజమానులు ఎవరు? వివరాలు మూడు పరిశ్రమల క్రింద ఇచ్చారు. ఇందులో మెసర్స్ హిందుస్థాన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మెసర్స్ కందుల అల్యూమినియం లిమిటెడ్ కంపెని వీరు అప్లికేషన్ ఇచ్చినట్లు స్పష్టంగా ఉంది. కాని మెసర్స్ బిర్లా టెక్నికల్ సర్వీసువారికి ఆమోదం తెలిపినట్లు సమాధానంలో ఉంది. కాని కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపిందా? లేదా? యజమానులు ఎవరు. పైన తెలిపిన వారు ఎవరు? వివరాలు తెలపండి.

శ్రీ ఎ. ధర్మారావు:– ఆమోదం ఎవరికి తెలపలేదు. నేను ఇచ్చిన సమాధానంలో అప్లికేషన ఆమోదించినట్లయితే, ఆమోదించిన దాని మొదలు 5 సంవత్సరముల లోపల వారు

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- జాప్యం ఎందుకో చెప్పడం లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- ప్రైవేట్ వారికి ఇచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వంవారికి లేదు కాబట్టి అప్పట్లో 1990లో ఈ మూడు అప్లికేషన్స్ రిజెక్ట్ చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- రిజెక్ట్ చేశారా?

శ్రీ ఎ. ధర్మారావు:- మూడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిజెక్ట్ చేశారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ప్రభుత్వం తీసుకునేందుకు ఏమి చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ ఎ. ధర్మారావు:- మైనింగ్ కార్పొరేషన్‌వారు లీజుకి అప్లయి చేశారు. దానిని పరిశీలించడం జరుగుతోంది.

9.30 ఉ. శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ఈ కంపెనీకి రు. 2,400.00 కోట్ల వ్యయం పడుతుందా? అది ప్రభుత్వం పెట్టడానికి ఆలోచిస్తున్నదా? దీనిలో ఎంతమంది పనిచేయ గల్గుతారు? దీని వల్ల ఎంత భూమి నష్టపడుతుంది? దానికి ప్రత్యామ్నాయ ఏర్పాటు సూచించారా? కేంద్రప్రభుత్వానికి ఏ తేదిన మీరు రికమండ్ చేశారు, ఎందుకు జాప్యం ఔతోంది?

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఆ ప్రాంతములో మొత్తము ఏడు వందల మిలియన్ టన్నుల బాక్సైట్ లభ్యం ఔతుంది అని విశాఖపట్టణం, ఈస్ట్ గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంతంలో ఒక అంచనా వేయబడింది, ఇక్కడ పెట్టే ఫ్యాక్టరీ యొక్క కెపాసిటీని బట్టి దాని యొక్క ఎక్స్‌పెండిచర్ ఉంటుంది, ఆ కెపాసిటీని బట్టే ఎంప్లయిమెంటు పొటెన్షియల్ ఉంటుంది; ఎంత ఔతుంది అంటే ఖచ్చితంగా చెప్పడానికి వీలులేదు.

శ్రీ డి. చినమల్లయ్య:- ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ నిర్మాణం గురించి ఏమైనా చర్య తీసుకొంటోందా? తీసుకుంటే ఎప్పటిలోగా తీసుకొంటారో చెప్పండి.

**కనీస అవసరాల కార్యక్రమం క్రింద మంజూరైన వంతెనలు**

6-

*9424-శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):- పంచాయతిరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పంచాయతీరాజ్ శాఖవారి 'కనీస అవసరాల కార్యక్రమం' క్రింద అనేక వంతెనలు మంజూరైన విషయం వాస్తవమేనా;

(ఆ) నిధుల కొరత కారణంగా వీటిలో పెక్కు వంతెనల పని ప్రారంభం కాని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, మంజూరైన వంతెనలను పూర్తి చేయుటకు అవసరమైన నిధుల పరిమాణమెంత?

పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి):- (అ) అవునండి.

(ఆ) 117 వంతెనలలో నుంచి 95 వంతెనల నిర్మాణాన్ని ప్రారంభించడమయింది. మిగిలిన 22 వంతెనల నిర్మాణాన్ని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడం అవుతుంది.

(ఇ) మంజూరయిన వంతెనలను పూర్తి చేయడానికి రూ. 372.00 లక్షల మొత్తం అవసరమవుతుంది.

Sri K.R. Suresh Reddy:- Mr. Speaker Sir, we have already noted that on many occasions, when there was some kind of misunderstanding between the Opposition and the Ruling parties - we have seen the Hon'ble Minister, playing the active role to bridge the gap. Bridging of gap for communication and for the smooth functioning of the House, which is a laudable step, taken by the Hon'ble Minister. But unfortunately it is not percolating down to the Department Sir.

The Hon'ble Minister has pointed out that 95 bridges are grounded. if 95 bridges are grounded Sir, at what stage the bridges are? And the balance 22 bridges which the Minister said are yet to be granted, what are the reasons for the delay in grounding all these bridges?

Number 3 is Sir - Rs. 372 lakhs is the amount which is required and when was the estimate made? Is this Rs. 372 lakhs as on today's rates? Is this amount enough to complete these 117 bridges Sir? These bridges which are sanctioned are under Minimum Needs Programme. To quote an example there is a project between Nizamabad and Karimnagar in Morthad mandal, which was sanctioned almost four years ago. That project has

not yet been grounded. The very programme says that it is "Minimum Needs Programme".

What are the norms for sanctioning under the Minimum Needs Programme?

Sri D.K. Samarasimha Reddy:- Sir, as I have answered to the Hon'ble Member that for these 117 bridges in all put together, the total estimated cost, as per the estimates as on that day was Rs. 947 lakhs. On that basis it was grounded. Out of which, 95 bridges are grounded. That was the answer which I gave Sir. Even the rest i.e. the remaining 22 bridges steps are also being taken to ground them. Now the total amount that is required for completion of these bridges i.e., 117 bridges, will be Rs. 372 lakhs. The Budget allocation under the Minimum Needs Programme for this year is Rs. 5 crores.

I am sure, the Bridges which the Hon'ble Member mentioned i.e. between Nizamabad to Morthad will definitely be examined and proper steps will be taken to see that it is also completed Sir.

Sri K.R. Suresh Reddy:- Sir, I asked the reasons for grounding 22 bridges after a delay of so many years.

(No Reply)

**నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో స్వయంభరణ శక్తి లేని జూనియర్ కళాశాలలు**

7-

*8812-సర్వశ్రీ ఎ. నరేంద్ర, సిహెచ్. విద్యాసాగరరావు, బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- ఉన్నత విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రత్యేకించి నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో అనేక జూనియర్ కళాశాలలకు స్వయం భరణశక్తి లేనట్లు కనుగొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వాటిని స్వయం భరణ శక్తి గలవిగా చేయుటకు ప్రభుత్వం తీసికొన్న చర్యలేవి;

(ఇ) కళాశాలలను మంజూరు చేయునపుడు అట్టివి జరగకుండా నివారించుటకై ప్రభుత్వానికి ప్రమాణాలు ఏమైనా కలవా; లేనిచో ఇట్టి జాడ్యాన్ని ప్రభుత్వం ఏ విధంగానూ అరికట్టదలచింది?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ ఆలపాటి ధర్మారావు):– (అ) రాష్ట్రంలోని చాల కొద్ది జూనియరు కళాశాలలను మాత్రమే స్వయం పోషక శక్తి లేని కళాశాలలుగా కనుగొనడమయింది.

(ఆ) విస్తృతమైన ప్రచారాన్ని ఇచ్చి, తల్లితండ్రులు, గ్రామ పెద్దలు, సర్పంచులు, మండల అధ్యక్షులు మొదలైనవారిని సంప్రదించి, విద్యార్థుల సంఖ్య పెరిగేటట్లు చూడవలసిందని ప్రభుత్వ జూనియరు కళాశాలలు ప్రిన్సిపాళ్ళకు ఆదేశాలను జారీ చేయడమయింది.

(ఇ) అవునండి. ప్రభుత్వ జూనియరు కళాశాలను ప్రారంభించే సమయంలో, ఆ ఫీడరు ప్రాంతంలోని ఉన్నత పాఠశాలల సంఖ్య ఆ ప్రాంతం యొక్క వెనుకబడినతనంవంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవడమవుతున్నది.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, చిత్తూరు, నెల్లూరు జిల్లాలో స్వయం పోషక శక్తి లేనటువంటి జూనియర్ కళాశాలలు ఏమైనా ఉన్నాయా అని నేను స్పష్టంగా అడిగాను దానికి సమాధానం లేదు, స్పష్టంగా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

(2) ఇప్పుడు రాష్ట్రం మొత్తములో కొన్ని మాత్రమే ఉన్నాయని చెప్పి మంత్రిగారు ఒప్పుకొన్నారు. అయితే అవి ఏ ఏ జిల్లాలలో ఉన్నాయనేటటువంటి విషయం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

(3) ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమంటే తల్లిదండ్రులు, పెద్దలు, మండలాధ్యక్షులు మొదలైన వారిని సంప్రదించి విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రయత్నాలు చేయాలని ప్రిన్సిపాల్సుకి లేఖలు వ్రాశామని అంటున్నారు, వారిని పిలిచి ప్రిన్సిపాల్సు మాట్లాడే పరిస్థితి వచ్చింది అంటె అసలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సరిగా నడవడం లేదు అందుకనే విద్యార్థులు రావడం లేదు అనడానికి కారణం కాదా అని అడుగుతున్నాను, ఈ కళాశాలలు సరైన రీతిలో నడవడం లేదన్నది నా ప్రశ్న ఉద్దేశ్యం అధ్యక్షా, అది చెప్పకుండా విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రిన్సిపాల్సుకి ఆదేశాలిస్తే అది సరైనటువంటిదా? అసలు విద్యాస్థాయి పెంచడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోంది? విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవాలనే అభిప్రాయం కలగడానికి ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకొంటోంది స్పష్టముగా చెప్పాలి?

(4) ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రారంభించే సమయంలో వెనుక బడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని పర్మిషనలు ఇస్తున్నామని చెప్పారు అయితే చిత్తూరు, నెల్లూరు జిల్లాలను ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించిందా? అక్కడ ఎన్ని కళాశాలలకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది, ఎన్ని కళాశాలలు ఇప్పుడు స్వయం శక్తి లేకుండా నడుస్తున్నాయి స్పష్టముగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, సభ్యులు చిత్తూరు, నెల్లూరు జిల్లాలను గురించి స్పెసిఫిక్ గా అడిగారు, ఈ నెల్లూరు జిల్లాలో మూడు కాలేజీలకు, చిత్తూరు జిల్లాలో 5 కాలేజీలు ఉన్నాయి. ఇక్కడ స్ట్రెంత్ లేకుండా తక్కువ మంది విద్యార్థులతో నడుస్తున్నది వాటి స్ట్రెంత్ పెంచడానికి కృషి చేస్తున్నాము. దానికి అసలు విద్యావ్యవస్థ బాగా లేదు అంటున్నారు మరి విద్యావ్యవస్థ అంత పర్ఫెక్ట్ గా ఉందని నేను చెప్పడం లేదు, కాని ఆ కాలేజీ ఆ స్ట్రెంత్ లేకపోవడానికి విద్యా వ్యవస్థ బాగా లేదు అనడం సరైనటువంటిది కాదు. సరైన అధ్యాపకులు లేకుండా ఇబ్బంది ఉన్న చోట స్ట్రెంత్ బాగానే ఉంది కాని ఇక్కడ లెక్చరర్స్ ఉన్నారు, కానీ స్ట్రెంత్ రావడం లేదు. ఇటీవల పెట్టిన కాలేజీలే ఇవి గత పది
9.40 సంవత్సరాల లోపలివే. వీటిని హెల్ప్ చేయకుండా స్ట్రెంతను పెంచడానికి ప్రయత్నాలు
ఉ. చేస్తున్నాము. మరి ప్రత్యేకంగా ఏవైనా స్టాఫ్ లో లోపాలున్నా, ప్రిన్సిపాల్స్ లో లోపాలున్నా గమనించి, విద్యా ప్రమాణాలను పెంచడానికి దాని మూలంగా విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, సరైన సమాధానం యివ్వకపోతే ఎలా? సమాధానం సరిగా యిప్పించండి.

మిస్టర్ స్పీకర్:– సభ్యుల రిక్వెస్టుపై ఈ ప్రశ్న పోస్టుపోన్ చేయబడింది.

## నాచారం వద్దగల ఎ.పి. ఫుడ్స్ పరిశ్రమలో సంక్షోభం

*9481–(సి)– సర్వశ్రీ ఎం. ఓంకార్, మహమ్మద్ రజబ్ అలీ:– మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ నాచారం వద్ద గల ఎ.పి. ఫుడ్స్ పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న విషయం, ముఖ్యంగా భారీ నష్టాలకు గురౌతూ, మూసివేయబడనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణములెవ్వి, ఈ యూనిట్ను పటిష్టమైన పద్ధతిలో నడుపుటకు తీసుకున్న చర్య ఏమి?

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమశాఖామంత్రి (శ్రీమతి యం. వరలక్ష్మి):- (అ) కాదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, ఏ ఆధారం మీద మీరు అది నష్టాలతో నడవడం లేదని చెపుతున్నారు? దానికి సంబంధించిన ఆడిట్ ఏమైనా వుందా? ఆ పరిశ్రమ మరింత పటిష్టవంతంగా నడవడానికి మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? ఇది మూత పడాలని నేను కోరడం లేదు. అది వుండాలని కోరుకునే వాణ్ణేతప్ప రద్దు కావాలని కోరుకునే వాన్ని కాదు నేను. కనుక ఈ విషయాలను గూర్చి వివరాలు తెలుపండి.

శ్రీమతి ఎం. వరలక్ష్మి:- గత 15 సంవత్సరాలుగా ఎప్పుడూ యిది నష్టాలతో నడవలేదు. కనుక దీనిని మూసి వేసే ప్రశ్నలేదు. వారికి యింకా ఏమైనా అనుమానాలు వుంటే వారిని ఫ్యాక్టరీకి తీసుకుని వెళ్లి చూపుతాము. ఈ మధ్య కాలంలో గౌరవనీయులు రఘువీరారెడ్డిగారూ మేమూ కలిసి వెళ్లి ఫ్యాక్టరిని చూడడం జరిగింది. పసి పిల్లలకు వాడే పాల పౌడిని తనిఖీ చేయడం జరిగింది. వారి కోసం వాడే పాలపౌడిని రెండు నెలల్లో 4 కోట్ల రూపాయల విలువగలది కావాలని, సరఫరా చేయబడేటట్లుగా ఉత్పత్తి చేయమని గౌరవనీయ ముఖ్యమంత్రిగారితో ఆలోచించి ఆ ఫ్యాక్టరీ వారిని కోరడం జరిగింది. దీని పరంగా వచ్చే హాని ఏమీ లేదు. పిల్లలకు దానిని యివ్వాలనే ఆలోచనతో వున్నాము.

## సంతాప ప్రతిపాదన:
## ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసన పరిషత్తు మాజీసభ్యులు శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారి మృతిపట్ల సంతాపము

ముఖ్యమంత్రి (శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి):- "ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారి మృతిపట్ల, ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కొద్ది కాలం పాటు 9.50 కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. భారతదేశంలోని కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాతలలో ఉ. అగ్రగన్యునిగా పేరుగాంచినారు. శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు 1914 సంవత్సరంలో జూన్ 6వ తేదిన కృష్ణా జిల్లాలో మంగళాపురం గ్రామంలో జన్మించినారు. రష్యా విప్లవం ప్రభావంతో దేశంలో వీస్తున్న సామ్రాజ్యవాదం వ్యతిరేక గాలుల్లో రాజకీయంగా

ఊపిరివోసుకున్నా వీరు 60 సంవత్సరాలు వ్యక్తిగతంగా అసల్కెన కమ్యూనిస్టు నిరాడంబర జీవితం గడిపారు. ధనిక రైతు కుటుంబం నుంచి వచ్చినా వీరు ఆ వర్గంపైనే పోరాటం జరిపారు వీరు కష్టజీవులు, పీడిత ప్రజల విముక్తి కోసం అభ్యున్నతి కోసం అవిశ్రాంతిగా పాటుపడిన మహానాయకుడు వీరు నిర్మోహామాట నిరాడంబరి, నిగర్వి, మహోన్నత మానవతావాది, అంతర్జాతీయ దృక్పధం, జాతీయ సమైక్యత, మతసామరస్యం, లౌకిక సమాజ పునాదులను పటిష్టత్వం చేయాలన్న తపన వీరిలో ఎల్లవేలలో కన్పించేది; 6 దశాబ్దాలపాటు అవిశ్రాంతిగా పోరాడిన ఆయన తీవ్రమైన శ్వాసకోస సంబంధమైన వ్యాధులతో బాధపడుతూ 1994 ఏప్రియల్ 9వ తేదీన నిజాం ఆసుపత్రిలో మరణించారు. వీరి వయస్సు ఆనాటికి 80 సంవత్సరాలు. వ్యక్తిగతంగా నాకు చాలా గౌరవమైన వ్యక్తి. ఆయన ఆసుపత్రిలో ఉన్నప్పుడు చాలసార్లు వెళ్లి చూశాను; ఆయన కొరకు ఆరోగ్యం గురించి ప్రభుత్వమే మొత్తం ఖర్చు భరించడానికి మేము ఒప్పుకొన్నాము; అంతే కాకుండా డాక్టర్లను బొంబాయి నుంచి ఢిల్లీ నుంచి కూడా తెప్పించి చూపించాము; ఒక స్టేజిలో కోలుకున్నారు అనుకొన్నాము. కాని మళ్లీ ఇబ్బంది పడ్డాడు; ఆయన ఏ పార్టీ వాడైనా మహా గొప్పవ్యక్తి; భారతదేశంలోనే కాదు, ఇతరదేశాలలో కూడా పేరెన్నికగన్నా వ్యక్తి; అటువంటి వ్యక్తిని గౌరవించడం మనల్ని గౌరవించుకొన్నట్లే; ఈ శాసనసభ ఆయన మరణానికి సంతాపాన్ని తెలపడం మన విధి. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియచేయడం మన విధి; వ్యక్తిగతంగా కాకుండా రాష్ట్రానికి దేశానికి పెద్ద లాస్ అనే భావంలో ఉన్నవాడిని అటువంటి వ్యక్తులు చాలా అరుదు. దేశంలో ఆ అరుదైన వ్యక్తులలో అటువంటి రాజేశ్వర రావుగారు సర్వం త్యాగం చేశారు; నమ్మిన సిద్ధాంతం కోసం రైతు కుటుంబంలో పుట్టిన సర్వస్వం పార్టీకి అప్పచెప్పడం జీవితాంతం పార్టీ గురించి త్యాగం చేసిన మహావ్యక్తి. ఆయన జీవితం ఆదర్శంగా ఉండాలని నా ఆశ; ఇంకా కొన్నాళ్ళు బాగుంటె ఇప్పుడు ఉన్న పరిస్థితిలలొ దేశానికి ఉపయోగపడేవాడనే నమ్మకం కూడా నాకు ఉంది. దేశానికి తీరనిలోటు అని నా భావం. మరొకసారి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వీరి కుటుంబానికి సంతాపం తెలియచేయాలని కోరుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- అధ్యక్షా, శ్రీ చండ్ర రాజేశ్వర రావుగారు కృష్ణా జిల్లాలో ఒక పెద్ద భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికి ఆస్థిని అంతా వదిలి పెట్టి పేదలు అందరికి పంచివేసి కమ్యూనిస్టు ఉద్యమంలో చేరడం జరిగింది. ఆ విధంగా సుమారు 6 దశాబ్దాలు కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తూ ఒక విధంగా ఆలోచిస్తే మొదటి జనరేషన్ ఏది అయితే ఈ కమ్యూనిజం స్థాపించారో అందులో వీరు ప్రముఖులని కూడా తెలియజేస్తున్నాను; ఆ విధంగా కమ్యూనిజంలో పని చేసి కడకు చనిపోయేటప్పుడు ఏ మాత్రం ఆస్థి లేకపోతే ధనం కాని తనకంటూ ఏమి లెకుండా చనిపోయిన వ్యక్తి శ్రీ చండ్ర రాజేశ్వరరావు అని మీకు తెలియచేస్తున్నాను; నాకు మా పార్టీ తరఫున ఫ్రెండ్లీ పార్టీగా ఉండడం ఆ విధంగా ఢిల్లీలో ఆయన జనరల్ సెక్రటరీగా ఉన్నప్పుడు కలిసే భాగ్యం నాకు కల్గింది; వారి యొక్క ఆలోచనలలో నడుచుకొని, నడవడి, కాని ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా ఉండాలని మీకు తెలియచేస్తున్నాను. అంతేకాకుండా ఈ రోజు కమ్యూనిస్టు

లీడర్షిను మనం చూసినట్లైతే ఆ జనరేషనుకు కట్టుబడిన వ్యక్తి శ్రీ చండ్ర రాజేశ్వర రావుగారు అని మీకు తెలియజేస్తున్నాను. అలాంటి వ్యక్తిని కోల్పోవడం ఈ దేశానికి ఎంతో నష్టం అని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. ఈ రోజు ఈ కమ్యూనిజం సిపిఐకే కాకుండా రాజకీయంగా దేశానికి తీరని లోటు అని మీకు తెలియచేసుకొంటూ అలాంటి మనుష్యులు పుట్టడం మన అందరం గర్వించతగ్గ విషయం. ఆ విధంగా మన రాష్ట్రానికి దేశానికి వన్నె తెచ్చిన వ్యక్తి చండ్ర రాజేశ్వరరావు అని మీకు తెలియచేస్తున్నాను. ఆయన కడపటి రోజుల్లో మరణించారు. ఆయన కొన్ని రోజులు బ్రతికిఉన్నట్లైతే ఈ ఉద్యమానికి ఇంకా ప్రజాసేవకు కలసివచ్చేది. అలాంటి వ్యక్తిని పోగొట్టుకోవడం ఈ దేశానికి తీవ్రనష్టం అని మీకు తెలియచేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కల్గాలని కోరుకొంటూ వారి కుటుంబానికి మా పార్టీ తరుఫున నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ మీ దగ్గర నుంచి సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆ తీర్మానాన్ని బలపరుస్తూ పార్టీలో ఒక కార్యకర్తగా ఉన్నాను కాబట్టి రెండు మాటలు ఈ సందర్భంగా మనవిచేయాలి. ఒక సుధీర్ఘ రాజకియ జీవితం సుమారు 6 దశాబ్దాల పాటు పేద ప్రజలకోసం, రైతాంగం కోసం అట్లాగే గని కార్మిక వర్గం కోసం ఆయన చాలా కష్టపడ్డారు. సుదీర్ఘకాలం జైలు జీవితం గడిపారు. నిజాంపాలనకు వ్యతిరేకంగా పోరాటాలు, తెలంగాణా సాయుధ పోరాటంలో ప్రత్యక్ష నాయకత్వం వహించి పాల్గొన్నారు. దేశ సమైక్యత కోసం దేశంలో మన సామరస్యం కోసం ఆయన తన చేతనైన బాధ్యతలను నిర్వహించారు. కమ్యూనిస్టుపార్టీ సిపిఐ సెక్రటరిగా దాదాపు 25 సంవత్సరాలు ఉన్నారు. నేషనల్ ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌లో అనేక విషయాలు చర్చకు వచ్చినను అస్సాం సమస్య కాని, పంజాబు సమస్య కాని లేక వివాదస్పద కట్టడం బాబ్రి మసీదు సమస్య కానీయండి అటువంటి సమస్య చర్చించినప్పుడు దాని మీద దేశసమైక్యతను, సమగ్రతను దృష్టిలో పెట్టుకొని ఆయన తన చారిత్రిక బాధ్యతను నిర్వర్తించారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వారి ప్రాణ రక్షణ కోసం అక్కడ ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు, మన ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు తమ చేతనైన ప్రయత్నం చేశారు. విశ్వసిస్తూ గౌరవం రాజకీయంగా ప్రభుత్వ అధినేతలకు ఉండగా, ఒక ప్రతిపక్షనేతకు ఇంత గౌరవం ఇవ్వడం అనేది ఒక సాధారణమైనటువంటి విషయమే. ఆయనకు వచ్చిన జబ్బు దాదాపు అస్వస్థం. మన మధ్యనే లేకుండా పోయినారు. కాని ఆయన రాసిన విలునామా చూస్తే బాధ కల్గుతుంది. ఎందుకంటే నేను ఒక 40 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తున్నాను. వారు పెద్ద నాయకుడిగా ఉన్నప్పుడు నేను విద్యార్థిగా ఉండేవాడిని. ఒక పెద్ద ధనిక రైతు కుటుంబంలో జన్మించినారు. ఆయన వైద్య కోర్సును చదువుతూ మధ్యలో విద్యను ఆపుచేసి ప్రజల కోసం పనిచేయాలని నాకు డిగ్రి ముఖ్యం కాదు అని వచ్చినటువంటి ఆయన, అతి ఉన్నతమైన కుటుంబంలో పుట్టిన ఆయన చివరికి ఆస్థి ఏమీ

మిగల్చకుండా ఎక్కువ భాగం పార్టీకే ఇచ్చారు. బహు కొద్ది బాగం వాటా ప్రకారం
భార్యకుపోయింది. ఆయన ఆస్తి పుస్తకాలు పార్టీకి, బట్టలు అవసరమైనటువంటి పేద
10.00 ప్రజలకు ఇవ్వమని తన వీలు నామలో రాసారు. నాకు ఈ ఆర్భాటాలు వద్దు, నేను
ఉ. హైదరాబాదలో ఉన్నాను, హైదరాబాద్‌లో చనిపోతే హైదరాబాదలోనే దహన సంస్కారాలు
చేయాలి, ఎక్కడకూ తీసుకొని వెళ్ళవలసిన అవసరం లేదు అని ఆయన వీలునామాలో
వ్రాసారు. నిజంగా పుట్టినచోట ఇవన్నీ జరగాలని అందరం అనుకుంటాము. చల్లపల్లి
జమీందారీ వ్యతిరేకపోరాటంలో, జాగీర్దారీ వ్యతిరేక పోరాటంలో అగ్రభాగాన నిలబడిన
వ్యక్తిగా ఆయనను చూస్తారు. ఆయన ఎంత గంభీరంగా ఉంటారో అంత మెత్తటి మనసు
ఆయనది. చిన్న కార్యకర్తనుంచి పెద్ద నాయకులవరకు అరమరికలు లేకుండా మాట్లాడే
మనిషి ఆయన. శ్రీ పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రి అయిన తరువాత
మొదటిసారి హైదరాబాద్ వచ్చినప్పుడు చండ్ర రాజేశ్వరరావుగారిని కలియాలని అన్నారు.

శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు ఆరోగ్యరీత్యా ఆల్ ఇండియా సెక్రటరీ బాధ్యతలు శ్రీ ఇంద్రజిత్ గుప్తాగారికి అప్పగించి ఢిల్లీనుంచి హైదరాబాద్ వచ్చి ఉంటున్నారు. శ్రీ పి.వి. నరసింహారావుగారు అక్కడ ఉన్నటువంటి పరిచయంతో చండ్ర రాజేశ్వరరావుగారిని కలియాలనే కోరికను వెలిబుచ్చినప్పుడు ఎవరో ఒకరు వెంట ఉండాలి. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో నన్ను వెంట తీసుకొని వెళ్ళారు. శ్రీ పి.వి. నరసింహారావుగారితో ఆయన అరమరికలు లెకుండా మాట్లాడారు. దేశం సుభిక్షంగా ఉండటానికి, దేశం ఐక్యంగా ఉండటానికి, మత సామరస్యాన్ని కాపాడి దేశాన్ని ముందుకు తీసుకొని వెళ్ళడానికి మీరు ఏమి మంచి ప్రయత్నం చేసినా మేము దానికి అడ్డంకి కాదు, మేము సహాయం చేస్తామని అరమరికలు లెకుండా చెప్పారు. నేను సాధారణ కార్యకర్తగా ఉన్నప్పుడు కూడా ఆయన చెప్పారు. దేశానికి నష్టం అయ్యే విషయాలు ఏమైనా వస్తే – మీకు తెలుసు. మేము మొట్టమొదటినుంచి కొన్ని ప్రిన్సిపుల్స్ కోసం నిలబడేవారం, అరమరికలు లేకుండా అవి కూడా చెప్పగలుగుతాము అని ఆయన చెప్పారు. మేము చాలా నేర్చుకోవలసిన అవసరం ఉంది. నాయకుల దగ్గరకు పోయి అంత నిర్మొగమోటంగా చెప్పడం కష్టంతో కూడినది. అయినా ఆయన అట్లాగ చెప్పగలిగిన వ్యక్తి. ఏ కార్యకర్తకు అయినా బాధ కలిగితే ఆ బాధను తొలగించడానికి పరిశీలన చేసేటటువంటి వ్యక్తిగా మిగిలి ఉండడం వల్ల అన్ని పార్టీల యొక్క అభిమానాన్ని చూరగొనడానికి కారకులయ్యారు. ఇందాకా చీఫ్ మినిష్టరుగారు చెప్పినట్లు అటువంటి మహోన్నతమైన వ్యక్తి ఇంకా కొంతకాలం బ్రతికి ఉంటే ఈ దేశానికి ఈ రాష్ట్రానికి సేవ చేయడానికి అవకాశం ఉండేది. దురదృష్టవశాత్తు ఆయన చనిపోయారు. ఇది మా పార్టీకే కాకుండా రాష్ట్రానికి, దేశానికి నష్టమనే విషయం అందరికి తెలుసు. ఢిల్లీలో కూడా ఒక సంతాప సభ పెడితే అన్ని పార్టీలవారు, అన్ని దేశాల రాయబారులు, మన ప్రధానమంత్రిగారితో సహా పాల్గొని ఆయనగారిని స్మరించడం జరిగింది. ఇక్కడ కూడా ఆయన గురించి మేము ముఖ్యమంత్రిగారికి చెప్పాము. పరిశీలన చేస్తామని చెప్పారు. ఏదైనా ఒక శాశ్వతమైన పరిస్థితివైపు ప్రయాణం చేయడానికి ఒక ఫౌండేషను

కూడా ఏర్పాటు చేశాము. ఒక మంచి పని కోసం, దేశ ఐక్యతను, దేశ సమగ్రాభివృద్ధిని కాంక్షించేటటువంటి ఒక పరిశోధన జరపడానికి ఒక ఫౌండేషను ఏర్పాటు చేసాము. మాతోపాటు అన్ని పార్టీలవారు దహనసంస్కారాలలో పాల్గొన్నారు. బిజెపి వారితో సహా – దత్తాత్రేయగారు కూడా పాల్గొన్నారు. ఎందుకంటే మేము విధానాలపరంగా దూరంగా ఉన్నా అభిమానం రీత్యా మాతోపాటు చివరవరకు నడిచి వచ్చి దహనసంస్కారాలలో పాల్గొన్నారు. సిద్ధాంతాలమీద ఎంతైతే దెబ్బలాడుతూ ఉంటారో, అదేవిధంగా మానవత్వం కోసం, ఉన్నత విలువల కోసం నిలబడుతూ ఉంటారో వారికి ఇటువంటి అసాధారణమైన గౌరవం లభిస్తూ ఉంటుంది. అందులో శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు ఒకరు. దానికి గర్వపడుతున్నాను. ఆయన మరణానికి ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాము. వారి కుటుంబానికి – శోకతప్త హృదయంతో ఉన్నప్పుడు – ఆనాడు, ఈనాడు ఎప్పుడూ మాకు బాధ్యత రీత్యా ఉంది. అయినా ఆ కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని, మనోనిబ్బరాన్ని కలిగించడంలో మీతోపాటు మా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తామని, అటువంటి ఉన్నత విలువలను కాపాడడం కోసం, సమాజంలో మార్పు తీసుకొని రావడం కోసం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని, దానికి కట్టుబడి ఉన్నామని మనవిచేస్తున్నాను. ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావుగారి మృతి పట్ల ముఖ్యమంత్రిగారు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెడుతూ కొన్ని మాటలు చెప్పారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను. పుట్టిన ప్రతి ప్రాణి గిట్టడం సహజం. ఎవరూ శాశ్వతంగా ఉండరు. తాను బ్రతికి ఉన్నకాలంలో ఏమి చేసారనేది గమనంలోకి తీసుకున్న సందర్భంలో కొంతమంది ఎప్పుడు మరణించినా సజీవంగానే ఉంటారు. అటువంటి మృత జీవుల కోవకు చెందినటువంటివారు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావుగారు. కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావుగారు ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సందర్భంలో 1945లో నేను కమ్యూనిస్టు సభ్యుడిని అయ్యాను. నేను ఇతర వివరాలలోకి పోను. ఆయన భూస్వామి కుటుంబంలో జన్మించినా పసిపిల్లవాడు వెళ్లి మాట్లాడినా ఆయన సమాధానం చెప్పడంలో నిరాడంబరత ఉట్టిపడే స్వభావం ఉన్నటువంటి వ్యక్తి. మా పార్టీ నిర్మాణంలో పెద్ద దక్షుడు అని ఆనాటి ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో మాకందరికి ఉన్నటువంటి అభిప్రాయం, వాస్తవం కూడా. ఆయన జాతీయ ఉద్యమం వైపు ఆకర్షింపబడి బెనారస్ యూనివర్శిటీలో చదువుతున్న ఎమ్.బి.బి.ఎస్. మధ్యలో వదలిపెట్టి ఉద్యమంలోకి వచ్చారు. ఆనాడు అతివాదభావాలు కలిగినటువంటి యువకులతో సంబంధాలు ఏర్పడి తరువాత కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చారు. ఆయన తన శ్వాస విడిచేవరకు తాను నమ్మినటువంటి ఆశయం కోసం కృషి చేసినటువంటి వ్యక్తి. కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక వచ్చిన తరువాత కమ్యూనిస్టు ఉద్యమం ఒకటి కాకపోయినా ఐక్యకార్యాచరణ నడిపితే బాగుంటుందనే కోరిక ఉన్నటువంటివారు. ఆ రకమైన ఐక్య కార్యాచరణ ఉభయ పార్టీల మధ్య వచ్చిన తరువాత ఆయనకు ఇంకా ఉత్సాహం వచ్చిన పరిస్థితి ఉంది. వారి మరణం

ఈ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి కూడా తీరని లోటు. ఆ లోటు అంత తేలికగా పూడ్చు కునేది కాదు. ఏదిఏమైనా ఆయన ధన్య జీవి. అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి నటువంటి వ్యక్తి. అటువంటి వ్యక్తిని కోల్పోవడం చాలా విచారకరం. వారి మృతికి మా పార్టీ తరఫున సంతాపాన్ని తెలియజేస్తున్నాను. వారి కుటుంబంలో వారి సతీమణికి ఆనాడు వచ్చినటువంటి ఆస్తి కూడా ఆమె పోగొట్టుకున్నది. ఆమెకు మిగిలింది ఏమీ లేదు. భర్తకు చేదోడువాదోడుగా ఉండి ఉద్యమానికి చేయూత నిచ్చినటువంటి వ్యక్తి తప్ప ప్రక్కకు తప్పుకున్నటువంటి వ్యక్తి కాదు. ఈనాడు ఆమె కదలలేనటువంటి పరిస్థితిలో ఉంది. వారికి కుమారుడు ఉన్నారు. వారు ఆశయం కోసం కట్టుబడి ఉన్నటువంటి కుటుంబం. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి మృతికి మా పార్టీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గౌరవనీయులైన చండ్ర రాజేశ్వర రావుగారి మృతి పట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా పార్టీ తరఫున బలపరుస్తున్నాము. దేశ రాజకీయాలలో – ముఖ్యంగా మన ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారి పాత్ర ఎవరూ మరువలేరు. శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు ఈ మధ్య ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు ఉద్యమంలో జరుగుతున్నటు వంటి మార్పులు, విప్లవ ఉద్యమంలో వస్తున్నటువంటి పరిణామక్రమమైన మార్పులు గురించి – ముఖ్యంగా మన భారతదేశంలోని ఆర్థిక సాంఘిక పరిస్థితి, సాంస్కృతిక
10.10 పరిస్థితి గురించి చక్కటి ఆర్టికల్సు వ్రాయడం జరిగింది. వారంటే కొంతమందికి నచ్చక
ఉ. పోయినా, చండ్ర రాజేశ్వరరావుగారు స్పష్టమైన ఆర్టికల్స్ వ్రాశారు. వాటిని మేము ప్రత్యేకంగా చదవడం జరిగింది. ఆయన మహా విప్లవ యోధుడు. ఆయన చనిపోతూ వ్రాసిన వీలునామా తన కోసమేకాదు. ఒక ధ్యేయ భరితమైన జీవితాన్ని, పర్పస్‌ఫుల్ జీవితాన్ని లీడ్ చేయాలనే ఒక హెచ్చరిక వారి వీలునామాలో వుంది. దాన్ని అన్ని రాజకీయ పార్టీలు గౌరవముతో స్వీకరించాలని నేను మనవిచేస్తున్నాను. నేనొక విషయాన్ని చెప్పాలి. నేను కమ్యూనిస్టు ఉద్యమంలో పుట్టి పెరిగాను కాబట్టి నేను ఎన్నో సందర్భాలలో వారితో మాట్లాడే భాగ్యము నాకు కలిగింది. అదేవిధంగా వారు చనిపోయిన తరువాత కూడా ఆ భాంధవ్యం చెరగలేదని మనవిచేస్తున్నాను. నాకు ఎన్నో కండొలెన్సెస్ వచ్చాయి. వాళ్ళ ఏమనుకున్నారంటే, నేను చండ్ర రాజేశ్వరరావుగారి తమ్ముడినని అనుకొన్నారు. తెలంగాణా ప్రాంతానికి చెందిన కొంత మంది తప్పుగా అర్థము చేసుకొన్నారు. మా అన్న రాజేశ్వర రావుగారికి ఈ మాట చెప్పినప్పుడు, వారు ఏమన్నారంటే, "ఎప్పుడయినా చనిపోవలసిందే కదా, దీన్ని ట్రియల్‌గా భావించుకోవచ్చు," అని అన్నారు. తెలంగాణా ప్రాంతము నుండే కాకుండా, శ్రీకాకుళం, విశాఖపట్టణం నుండి కూడా నాకు కండొలెన్సెస్ వచ్చాయి. అందరూ, నన్ను చండ్ర రాజేశ్వరరావుగారి తమ్ముడనని భావించినందుకు నేను గర్వపడు తున్నాను. వారు బ్రతికున్న సందర్భములో కొన్ని క్షణాలు వారితో గడిపాను. వారు చనిపోయిన తరువాత కూడా నేను కండొలెన్సెస్ రిసీవ్ చేసుకొన్నానంటే, అటువంటి

మహోన్నతమైన వ్యక్తికి నన్ను తమ్ముడిగా భావించారంటే నేనెంతో గర్వపడుతూ, వారి మృతిపట్ల వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, మా పార్టీ నాయకుడు, కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావుగారి యొక్క మరణం –

(ఇంటరప్షన్)

వారు అప్పటి నాయకుడే కాదు, ఇప్పుడు కూడా నాయకుడే. వారు కమ్యూనిస్టుగా వున్నంత కాలము నాయకులే. వారి మరణము కమ్యూనిస్టు ఉద్యమానికే కాదు, యావత్ ప్రజాస్వామ్య లౌకిక వ్యక్తుల ఉద్యమానికే తీరని లోటు. కామ్రేడ్ రాజేశ్వరరావుగారు 1944–45 లో కమ్యూనిస్టు పార్టీలో చేరినప్పుడు, రాజేశ్వరరావుగారి, పుచ్చలపల్లి సుందరయ్యగారి పేర్లే ప్రముఖంగా వినబడుతూ వుండేవి. వారు కమ్యూనిస్టు ఉద్యమానికి నాయకులే కాదు, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో వారొకరు. తెలంగాణాలో నైజాం వ్యతిరేక పోరాటములో రైతాంగ సాయుధ పోరాటాలను నిర్మించడంలోనే కాక, నడపడంలో కూడా వారు నాయకత్వము వహించిన వాళ్ళలో వారు ప్రముఖులు. వారు నడిపిన రాజకీయ శిక్షణా తరగతులకు నేను కూడా హాజరయ్యాను. పార్టీలో చీలికలు వచ్చిన తరువాత, కమ్యూనిస్టు ఉద్యమంలో ఐక్యతను కాపాడటానికి వారు ఎంతో సేవ చేశారు. 1948–50 ఆ సంవత్సరాల మధ్య కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన సైద్ధాంతిక రాజకీయ విభేదాల్లో వారు నిర్వహించిన పాత్ర ఎవరూ మరచిపోలేరు. ఏమైనా, పార్టీలో చీలిక రావడం, కొన్ని నష్టాలకు గురికావడం, నాయకుడిగా వారు చేసిన ఉద్యమాలు, వారు చేసిన సేవలు ఎవరి మనస్సుల నుండి కూడా చెరిగిపోయేవి కావు. వారు ఏ జెండా క్రింద వున్నా, ఏ గ్రూపులో వున్నా మేము అందరం అక్కడ నుండి వచ్చిన సంతతి వారమే. మాకు అందరికి వంశ వృక్షము వారే.

వారి మృతిపట్ల మా ఎం.సి.పి.ఐ. తరఫున వారి కుటుంబానికి మా సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్.వి. క్రిష్ణయ్య (సిరిసిల్లా):- అధ్యక్షా, కామ్రేడ్ చండ్ర రాజేశ్వర రావుగారి మృతిపట్ల, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. 1964 వరకు మేమంతా ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో వున్నాము. ఆ సందర్భములో కాని, ఆ తరువాత కాని అనేక సందర్భములలో వారితో మాలాంటి వారికి సన్నిహిత సంబంధాలుండేవి. కొన్ని సందర్భాలలో అనేక అంతర్జాతీయ సమస్యలు వచ్చినప్పుడు, భారతదేశానికి చైనాకు సరిహద్దు సమస్యలు వచ్చినప్పుడు కాని,

1956లో రష్యాలో 20వ మహాసభలో వచ్చిన ప్రధానమైన తీర్మానాలు, శాంతియుత సహజీవనం, శాంతియుత పరివర్తన అనే విషయాల మీద మేమెంతో ఘర్షణ పడినా, కామ్రేడ్ రాజేశ్వరరావుగారు చూపిన రాజకీయ చొరవ గానీ, విజ్ఞత గానీ, ఇప్పటికయినా చరిత్రలో నిలిచిపోయిన విషయాలు. కామ్రేడ్ రాజేశ్వరరావు గారు కమ్యూనిస్టు ఉద్యమానికి, ఇంకా అనేక కొన్ని నిర్మాణ విషయాలలో చాలా చక్కగా వ్రాసి పెట్టిన మహనీయుడు. ఆ మహనీయుడు 1964 తరువాత, మరలా అనేక చీలికలు వచ్చినా, కామ్రేడ్ రాజేశ్వరరావుగారు మేమూ అంతా కలిసి, ఒక ఆదర్శపూరితమైన విప్లవ యోధుడిగా వారిని చూస్తూ, వచ్చాము. ఈ మధ్య వారికి ఆరోగ్యము సరిగ్గా లేనప్పుడు వారి దగ్గరకు వెళ్లినప్పుడు, ఆయన రష్యాలో జరుగుతున్న విషయాలపట్ల, చాలా బాధపడ్డారు. ఒకప్పుడు ఆయన మాతో ఘర్షణ పడ్డారు. ఒకసారి వచ్చిన విప్లవం తిరిగి పోదు, రష్యాలో పెట్టుబడిదారీ విధానము అభివృద్ధి చెందుతుందని మీరు అంటున్నారు అయితే నేను దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్న ఆ మహనీయుడి చివరి రోజుల్లో అన్న మాటలు అవి. రష్యాలో పెట్టుబడిదారీ విధానము ఏ రకంగా తిరిగి మొత్తం సర్వనాశనం అయిందో దాన్ని గురించి కూడా ఆ మహనీయుడు వేరుగా డైరెక్టుగా మాట్లాడింది ఏమిటంటే, చనిపోవడానికి కొద్ది రోజులకు ముందు అప్పుడున్న మాటను వారు అంగీకరించారు. ఎప్పుడు కూడా, వారు ఏదయినా దాచిపెట్టుకొనే వ్యక్తి కాదు, మహానాయకుడు వారు. వారి మృతిపట్ల వారి కుటుంబానికి మా సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

ఉన్నత విద్యాశాఖామంత్రి (శ్రీ అలపాటి ధర్మారావు):- అధ్యక్షా, చండ్ర రాజేశ్వర రావుగారు అగర్భ శ్రీమంతుడిగా పుట్టి, అట్టడుగున వున్న ప్రజానీకాన్ని ఉద్ధరించడానికి తన జీవితాన్ని ధారబోసిన వ్యక్తి. మాకు వారి వూరు, మంగళాపురం దగ్గర. మా చిన్న తనంలో ఒకటి చెప్పుకొనే వారు. చండ్ర సుబ్బయ్యగారు చల్లపల్లి రాజాగారికి అప్పు పెడుతూ వుంటారు అని. అంత ధనవంతులు వారు. అటువంటి ఆస్తిని వారు కరిగించి వేశారు. ఆయన సిద్ధాంతము ఏమైనా, ఆయన ఏ పార్టీ వారయినా, దేశాన్ని కాపాడ వలసిన అవసరం ఏర్పడ్డప్పుడు ఆయన సిద్ధాంతాన్ని, పార్టీని ఒక ప్రక్కకు పెట్టి, నిలబడిన సందర్భాలు అనేకం వున్నాయి. ఆయన క్లిష్ట పరిస్థితులలో దేశాన్ని కాపాడిన మహా మహులలో ఒకరు. ముఖ్యంగా ఆంధ్ర సపరేట్ ఉద్యమం వచ్చినప్పుడు వారు అహర్నిశలు పోరాడి, సమైక్యత కోసము ఎంతో తోడ్పడ్డారు. పంజాబు ఉగ్రవాద నిర్మూలన విషయంలో ఎంతో సహనముతో పోరాడినారు. వ్యక్తిగతంగా ఆయన జీవితాన్ని చూచిన వాళ్ళు చాలా ఆశ్చర్యపడలేరు. నాకు కూడా అప్పుడప్పుడు కొన్ని సందర్భాల్లో ఆయన జీవితాన్ని దగ్గరగా చూడటానికి అవకాశమొచ్చింది. పార్టీ ఏమైనా, సుందరయ్యగారు రావి నారాయణరెడ్డిగారు రాజేశ్వరరావుగారు, వీరికి భారతదేశములోనే కాదు, ప్రపంచము లోనే ఒక విధమైన గౌరవం వుంది. అది ముఖ్యంగా రాజేశ్వరరావుగారి విషయంలో తెనాలిలోని మా కాలేజీలో నాలుగురోజులు అఖిల భారత సమావేశాలను జరుపుకొంటాము, కాలేజీ ఇవ్వండని అన్న వారికి ఏవో చిన్న చిన్న వస్తువులు ఇవ్వాలని అనుకొంటూ వుంటే,

అంత శ్రమపడవలసిన పనిలేదు, మా కార్యకర్తలున్నారు, చెప్పి, ఆయనే స్వయంగా పలుగు తీసుకొని గొయ్యిలు త్రవ్వి స్తంభాలు పాతారు. దానితో కార్యకర్తలు పుర్యూతులాగి మిగతా కార్యక్రమాలను పూర్తి చేశారు. ఈ విధంగా వారు ముందు కష్టపడి, ఇతరులకు ఆదర్శవంతంగా నిలిచేవారు. వారు మచ్చలేని వ్యక్తి. రాజకీయంగా అటువంటి మహనీయుడిని కోల్పోవడం దేశానికే తీరని లోటు. ఆయనకు నివాళులర్పిస్తూ సెలవ తీసుకొంటున్నాను.

విద్యాశాఖమంత్రి (డాక్టర్ పి.వి. రంగారావు):- అధ్యక్షా, శ్యామ్‌ప్రసాద్ 10.20
ముఖర్జీ, జయప్రకాశ్ నారాయణ, చండ్ర రాజేశ్వరరావుగార్లు - ఈ ముగ్గురూ ఉ. త్యాగనిరతులు. తమదైన విప్లవ పంథాలో ఎవరికి వారే సాటి అని నేను అనుకుంటున్నాను. చండ్ర రాజేశ్వరరావుగారితో తెలంగాణా సాయుధ పోరాటములో రావి నారాయణరెడ్డిగారితో చేసిన చారిత్రాత్మక పోరాటం చైనా కమ్యూనిస్టు చరిత్రలో కూడా లిఖింపబడింది అంటే వారు చేసిన పోరాట శైలి ఎంత అద్భుతమైనదో మనము ఊహించవచ్చు. అదే విధంగా పార్టీల ప్రమేయం లేకుండా అవసరం అయితే, అవసరం అయినప్పుడల్లా శ్రీమతి ఇందిరా గాంధీ చర్యలను నిర్ద్వంద్వముగా బలపరచే ఆత్మవిశ్వాసం ఉన్న అతి కొద్ది మంది నాయకులలో చండ్ర రాజేశ్వరరావుగారు ఒకరు అనడంలో ఏ మాత్రము అతిశయోక్తి లేదు. నిజానికి ఎవరు అంగీకరించినా, ఎవరు అంగీకరించకపోయినా ఎమర్జెన్సీ పెట్టిన మొదటి రోజులలో - బహుశా నాగేశ్వరరావుగారు నాతో ఏకీభవిస్తారు అనుకుంటాను - చండ్ర రాజేశ్వరరావుగారు అత్యవసర పరిస్థితిని శ్రీమతి ఇందిరాగాంధీగారు పెడితే ప్రథమ దశలో శ్రీ రాజేశ్వరరావుగారు బలపరిచారు. ఆ తరువాత తరువాత కొన్ని పరిస్థితులకు అనుగుణ్యంగా తన అభిప్రాయాన్ని మార్చుకున్నారు. అదే విధంగా ఆంధ్ర ఉద్యమంలోను, తెలంగాణా ఉద్యమంలోను రాష్ట్ర సమైక్యత కోసం, ఈ రాష్ట్రం ఒకటిగా ఉండాలి, రెండు మూడు, నాలుగుగా విభజింపబడడానికి అవకాశం లేదు అని ఆ రోజులలో చాలా చక్కగా చెప్పారు. నిజానికి మీకు బహుశా గుర్తు ఉండే ఉంటుంది. తెలంగాణా ఉద్యమంలో తెలంగాణా ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడడానికి కొన్ని వేల గుండెలు కావాలి, ఆంధ్ర ఉద్యమంలో ఆంధ్ర ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడడానికి అనేక లక్షల గుండెలు కావాలి. అలా అనేక వేల లక్షల గుండెలకు ఒక్క చండ్ర రాజేశ్వరరావుగారి గుండె ప్రతీకగా నిలిచింది ఆ రోజులలో. Absolutely I have no hesitation to say so ..... అదే విధంగా శ్రీమతి ఇందిరాగాంధీ ఒంటరి పోరాటాన్ని కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న ప్రతీప శక్తులకు వ్యతిరేకంగా, అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాడినప్పుడు చండ్ర రాజేశ్వరరావుగారు తమ పరిపూర్ణ సహకారాన్ని వారు అందించారు పార్టీలో జాయిన్ కాకుండా. దూరంగా ఉండి వారు తమ ఆశీస్సులను, అండదండలను ఇచ్చారు అనడంలో నాకు ఏ విధమైన సందేహం లేదు. అలాంటి చండ్ర రాజేశ్వరరావుగారు వీలునామా వ్రాస్తూ మామూలుగా ఆస్తులను బంధువులకు, చరాస్తులు స్నేహితులకు దానం చేసే ఈ రోజులలో ఆస్తులను పార్టీకి, చరాస్తులను, బట్టలను పేదవారికి దానము చేసి తమ విశాలమైన

జీవితానికి ఒక నిదర్శనంగా వదలి వెళ్లిపోయారు. అలాంటి ఆదర్శమూర్తి చండ్ర రాజేశ్వర రావుగారు ఏ పార్టీకి చెందిన వారు అయినా రాజకీయ పార్టీలు అన్నిటికి వారు లేకపోవడం ఇంతో, అంతో లోటుగానే నేను భావిస్తున్నాను. Behind every successful man there is a woman. అన్నట్లు చండ్ర రాజేశ్వరరావుగారి నిరంతర పోరాట పటిమ వెనుక వారి సతీమణి చండ్ర సావిత్రమ్మగారు ఉన్నారు అనడంలో నాకు ఏ విధంగాను సందేహం లేదు. ఆవిడ మామూలు గృహిణి మాత్రమే కాకుండా కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసమే పనిచేస్తున్న తన భర్త యొక్క ఆశయాలకు అనుగుణ్యంగా అనుక్షణం స్ఫూర్తినిస్తూ ఆయనను ఉత్సాహ పరిచారు. వారి కుటుంబానికి నా హృదయపూర్వకమైన సానుభూతిని అందజేస్తూ ప్రియతమ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాలడుగు వెంకటరావు (నూజివీడు):- అధ్యక్షా, చండ్ర రాజేశ్వరరావుగారు కృష్ణా జిల్లా నాయకుడిగా, ఆంధ్రరాష్ట్ర నాయకుడిగా, భారతదేశ నాయకుడిగా పెరిగి నందుకు కృష్ణా జిల్లా వాసులకే గర్వ కారణం కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికి గర్వ కారణం. పార్టీలు వేరయినా ఆయన జీవితం త్యాగాలతోటి, పోరాటాలతోటి కూడినటువంటి ఉత్తమోత్తమమైనటువంటి జీవితం. చండ్ర రాజేశ్వరరావుగారు ఒకేఒకసారి ఉమ్మడి మద్రాసు శాసనసభలో ఉన్నా దరిమలా పదవులు, ఎప్పుడూ కూడా మళ్లీ ఏ పదవిని అలంకరించినట్లు దాఖలాలు లేవు. అయినా ప్రజలకు నాయకత్వం వహించడములో గాని, సమస్యలకు నాయకత్వం వహించడములో గాని ఎప్పుడూ ఆయన వెనుకబడలేదు. ఏ పదవులు లేకపోయినా ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయినటువంటి పోరాట పటిమ కలిగిన వీరుడు ఆయన. సిద్ధాంతాలు వేరయినా, ఇక్కడ ఒక విషయాన్ని మనము గుర్తు చేసుకోవాలి. పార్టీలు ప్రభుత్వాలు నడుపుతూ ఉన్నా సాంఘిక సమస్యలు అనేవి గాని, రాజకీయ సమస్యలు అనేవి, సంఘములో ఆర్థిక సమస్యలు అనేవి ఎప్పుడూ ఉంటాయి. ఆ సమస్యల మీద పోరాటాలు మనము రోజురోజుకి మానుకొని మన ప్రభుత్వా లను నడపడం మీద ధ్యానం పెట్టుకొన్నాము. ఇది కాదని నమ్మిన వాడు రాజేశ్వరరావుగారు ప్రతిక్షణం ఈ సంఘాన్ని సక్రమంగా నిర్వహించుకొనేందుకు ఆయన జీవితం రాజకీయా లకు మార్గం కావాలని కోరుకుంటూ, ముఖ్యంగా వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

ఉప ముఖ్యమంత్రి (శ్రీ కోనేరు రంగారావు):- అధ్యక్షా, గౌరవ ప్రియతమ ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ పెద్దలు చండ్ర రాజేశ్వర రావుగారు ఈ రాష్ట్రములో, దేశములో ఒక బ్రహ్మాండమైనటువంటి ఉద్యమానికి నాయకత్వం వహించినటువంటి ప్రజాస్వామ్య విప్లవ వాది. ఈ దేశములో రైతు కూలి రాజ్యం రావాలని, సమసమాజం స్థాపించాలనే ఉన్నతమైన ఆశయాలతో అత్యుత్తమమైనటు వంటి సర్వ త్యాగాలు చేసినటువంటి మహానాయకుడు రాజేశ్వరరావుగారు. ఈ రాష్ట్రములో

పూజ్యులు పుచ్చలపల్లి సుందరయ్యగారు, రాజేశ్వరరావుగారు లాంటి త్యాగాలు చేసినటువంటి నాయకులను మనము చాలా అరుదుగా చూస్తాము అనేటటువంటిది నా అభిప్రాయంగా తెలియజేస్తున్నాను. మా జిల్లాలో చెప్పుకుంటూ ఉండేవారు, రాజేశ్వరరావుగారు పెద్దలు చెప్పినట్లుగా ఉన్నత సంపన్నమైన కుటుంబములో జన్మించారు. ఆయన ఆనాడు కమ్యూనిస్టు ఉద్యమానికి నాయకత్వం వహించినప్పుడు తనకు ఉన్నటువంటి ఆస్తులను పంచమని తన తండ్రిగారిని అడిగి ఆ ఆస్తిని అమ్మి పార్టీకి ఆ ఆస్తి అంతా ఇవ్వాలని నిర్ణయించుకున్నప్పుడు వారి తండ్రిగారు ఆయనే ఆస్తిని అమ్మి ఆయనకు కావలసినటువంటి ధనాన్ని ఇచ్చారని, ఆ ధనం ఆ పార్టీకి అప్పగించేరనేది చెప్పుకుంటూ ఉంటారు మా జిల్లాలో. అలాంటి ఉన్నతమైనటువంటి త్యాగాలు చేసినటువంటి నాయకులు ఇద్దరే ఇద్దరు, ఒకరు సుందరయ్యగారు, మరొకరు రాజేశ్వరరావుగారు అని చెప్పుకొనేటటువంటి విషయం మనందరికి, తమరికి కూడా తెలిసి ఉంటుందని అనుకుంటాను. అలాంటి ఉన్నతమైన నాయకులు ఎంత విప్లవ భావాలు ఉన్నప్పటికి దేశానికి విపత్తు వచ్చినప్పుడు, ఆనాడు దేశ ప్రధానిగా ఉన్నటువంటి ఇందిరాగాంధీజీని బలపరచి ఈ దేశ రక్షణలో భాగస్వాములు అయినటువంటి విషయములు కూడా మనము మరచిపోకూడదని నేను తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అలాంటి ఉన్నతమైన నాయకుడు ఇంకా కొంత కాలం ఉన్నట్లయితే దేశానికి వారి సేవలు ఎంతో ఉపయోగపడేవి. అలాంటి నాయకులు మన మధ్య లేనందుకు నేను నా విచారాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి నా ప్రగాఢమైనటువంటి సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు (అవనిగడ్డ):- అధ్యక్షా, నా జీవితంలో కీర్తి 10.30
శేషులు రాజేశ్వరరావుగారి గురించి చాలా తెలుసుకున్నాను. ఇందాకా పెద్దలు చెప్పినట్లుగా ఉ. వారి తండ్రిగారు పెద్ద భూస్వామి. అతను పేద ప్రజానీకానికి సుమారు 3 లక్షల రూపాయలదాకా వడ్డీకి ఇచ్చి ప్రామిసరి నోట్లు వ్రాయించుకోవడం జరిగింది. అయితే రాజేశ్వరరావుగారు ఆ మూడు లక్షల రూపాయలకు సంబంధించిన ప్రామిసరి నోట్లను చల్లపల్లి బజారులోకి తెచ్చి ముక్కలు ముక్కలుగా చేసి ఇక పేద రైతులు డబ్బు చెల్లించవలసిన అవసరం లేదని చెప్పిన మహానుభావుడాయన. ఆ రోజులలో మూడు లక్షల రూపాయలంటే మామూలు విషయం కాదు. తరువాత చల్లపల్లి రాజాగారితో భూముల విషయంలో అనేక పోరాటాలు జరిపి పేద రైతుల కోసం అనేక త్యాగాలు చేసిన ఆ ఉద్యమ ఫలితమే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఆ భూముల్ని మేము పంచడం జరిగింది. నా నియోజకవర్గంలోనూ, అదేవిధంగా నా నియోజకవర్గం ప్రక్కనే ఉన్న పాతూరి రామయ్యగారి నియోజకరవ్గంలోనూ భూముల్ని పంచిపెట్టడం జరిగింది. వారి పోరాట ఫలితమే అందుకు కారణం. ఆనాడు వారు బనారస్ యూనివర్సిటీలో చదువుకొంటుంటే ఒక చిన్న విషయంలో యూనివర్శిటీ వారితో తగాదా వచ్చింది, అదేమిటంటే విద్యార్థులు అక్కడి విద్యార్థినులను- అల్లరిపెడుతుంటే ఆయన వారిని మందలించి దండించాడని యూనివర్సిటీ నుంచి సస్పెండ్ చేయడం కూడా జరిగింది. అయితే తరువాత వారిని యూనివర్సిటీలో

చేర్చుకొంటామని అన్నప్పటికి కూడా వినకుండా నేను సమసమాజంకోసం పేద వారికి సేవ చేస్తాను అని చెప్పి కాలేజీ చదువును మానివేసి ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. అంతటి త్యాగమూర్తి ఆయన, ఆయన చనిపోయేనాటికి ఒక్క ఎకరం పొలం కూడా లేదు. అలాంటి మహానుభావుణ్ణి మనం గుర్తుంచుకోవాలి. ఎంతోమంది పుడుతూవుంటారు, గిడుతూవుంటారు, కాని మనం గుర్తుంచుకోవలసిన వారిలో రాజేశ్వరరావుగారు ఒకరు. అందువల్ల వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. అదేవిధంగా వారి పార్టీకి కూడా నా సంతాపాన్ని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు (తెనాలి):- అధ్యక్షా, చండ్ర రాజేశ్వరరావుగారి మృతి చాలాతీరని లోటని మిత్రులు, పెద్దలంతా చెప్పారు. వారి మరణంపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. మా ఊరికీ, ఆయన ఊరికీ – అంటే మంగళాపురానికీ ఒక్క కృష్ణా నదే అడ్డం. నేను బందర్‌లోని జాతీయ కళాశాలలో చదువుకొంటున్న రోజులలో సుందరయ్యగారు కాబోయే ముఖ్యమంత్రి అనీ, వీరేమో కాబోయే హోం మంత్రి అనీ ఒక షాడో కేబినెట్‌ను కూడా ఏర్పాటు చేశారు 1955 ప్రాంతంలో. ఆనాడు నేను బందరులో ఉన్నాను, వారిద్దరూ ఎక్కడికిపోయినా క్రౌడ్స్ విపరీతంగా వస్తూ వుండేవారు, మేము అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉండి చల్లపల్లి జమీందారుగారిని సపోర్ట్ చేశాం. ఎన్నికలలో వీరు చల్లపల్లి జమీందారుగారికి కూడా వ్యతిరేకంగా పోటీ చేసి ఆస్థిపాస్తుల్ని పోగొట్టుకొన్నారు. రాజాగారికి వ్యతిరేకంగా కంటెస్ట్‌చేయడమంటే చిన్న విషయం కాదు. ఆయనకు 18 వేల ఎకరాల పొలం ఉండేది, ఈ రోజున ఎకరం దాదాపు 3, 4 లక్షల రూపాయల ఖరీదు ఉంది. రాజేశ్వరరావుగారి తండ్రిగారికి రెండు వందల ఎకరాల పొలం వుండింది. అలాంటి పెద్దకుంటుంబంలో వున్నటువంటి వ్యక్తి రాజేశ్వరరావుగారు తన సర్వస్వాన్ని త్యాగము చేసి, కమ్యూనిస్టు ఉద్యమానికి కేంద్రమైన విజయవాడలో చేయని కార్యమంటూలేదు. బహుశా యావత్ భారతదేశంలోనే మన ఆంధ్ర రాష్ట్రం నుంచి, అందులోనూ మా ప్రాంతం నుంచి వచ్చినవారే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి లీడర్‌షిప్‌ను అందించినందు వారి ఘనతను ఎంతోమంది శ్లాఘించినందుకు వారికి నేను ధన్యవాదాలు తెలుపుతూ రాజేశ్వరరావుగారి కుటుంబ సభ్యులందరికీ నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ పేర్ని కృష్ణమూర్తి (బందరు):- అధ్యక్షా, చండ్ర రాజేశ్వరరావుగారి మృతిపట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వారితో గల నా పరిచయం గురించి చెప్పదలచుకొన్నాను. వారి గ్రామమైన మంగళాపురం మా ప్రక్క ఊరు. ఆయనతో నాకు ఎక్కువగా పరిచయాలు ఉన్నాయి. మా పార్టీలు వేరైనా వారిని చూడాలన్న ఉద్దేశంతో మేము వెడుతుండేవాళ్లం. ఆయనది చాలా హెఫ్టీ పర్సనాలిటీ, మేము కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలం కాదు కాబట్టి వారిని అప్పుడప్పుడు విమర్శిస్తుండే వాళ్లం. ఆయనకు జమీందారు మాదిరిగా రెండు, మూడు వందల ఎకరాలు ఉంది,

అలాంటప్పుడు తన భూముల్ని పంచిపెడతారా అంటుండేవాళ్ళం. కాని యథార్థం తెలుసు కొనేసరికి మేము అనుకొన్నది కరెక్ట్ కాదు, వారికి మంగళాపురంలో ఉన్న స్వంత పొలాన్ని కూడా పేదలకు ఇచ్చి, ఆస్థులన్నీ పార్టీకి ఇచ్చిన మహానుభావుడని తెలిసింది. దేశాన్ని శ్రమజీవుల రాజ్యంగా తీర్చిదిద్దేందుకు శ్రమపడిన వ్యక్తులలో ఆయన ఒకడు, అలాంటి మహానుభావుడు ఆయన. ఇటీవలే సంవత్సరం, సంవత్సరంన్నర క్రితం నేను వారితో విజయవాడలో మాట్లాడడం జరిగింది. అక్కడ ఒక సభకు ఇద్దరం కలిసి వెడితే భూసంస్కరణల విషయంలో ఆయన తన ఆవేదనను వ్యక్తంచేశారు. మీరు భూసంస్కరణల విషయంలో శ్రద్ధ చూపించడంలేదు, భూమి పంపకం విషయంలో శ్రద్ధ తీసుకోవడంలేదు, మీ పార్టీవారిలోనే లెథర్జీ ఉందనుకొంటే ఇప్పుడు మా పార్టీవారిలో కూడా లెథర్జీ ఏర్పడింది, వారు కూడా శ్రద్ధ తీసుకోవడంలేదని, మిగులు భూముల పంపకం విషయంలో ఎందుకు శ్రద్ధ తీసుకోవడంలేదని ఆయన తన ఆవేదనను వ్యక్తపరచడం జరిగింది నాకు వారి పార్టీతో సంబంధంలేకపోయినా ఒక తడవ వారు మా ఇంటికి గెస్ట్‌గా రావడం జరిగింది అప్పుడు రెండు పార్టీలు కలిసే ఉన్నాయి కాబట్టి వారూ, వారితో పాటు సనకాల బుచ్చికోటయ్యగారూ ఎక్కడెక్కడో సభలలో మాట్లాడి మా ఇంటికి గెస్టులుగా రావడం జరిగింది. వారిద్దరిది హెఫ్టీ పర్సనాలిటీ. మా ఇంట్లోనేమో మడత మంచాలు ఉన్నాయి, రాజేశ్వరరావుగారి ఎత్తు ఆరున్నర అడుగులు, అదేవిధంగా కోటయ్యగారిది కూడా హెఫ్టీ పర్సనాలిటీ. ఆ ఇద్దరికీ మడత మంచాలు ఇస్తే వారు మంచాల్లో పడుకొంటే సగం కాళ్ళు బయటే ఉన్నాయి. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే వారికి సేవచేసే భాగ్యం ఆ విధంగా నాకు కలిగిందని చెప్పడానికే ఈ ఆదుర్దా అంతా. ఇటీవల వారు ఆసుపత్రిలో వున్నప్పుడు వారి సతీమణి సావిత్రమ్మగారు అక్కడ కూర్చున్నప్పుడు నీలం రాజశేఖరరెడ్డిగారు కూడా అక్కడ వున్నప్పుడు నేను వెళ్ళడం, వారి పాదాలకు నమస్కారంపెట్టి తిరిగి రావడం జరిగింది. ఆయన మహానుభావుడు, ఆయన మరణంపట్ల పాపం కమ్యూనిస్టు పార్టీవారు తండ్రిలేని బిడ్డలయ్యారా అన్న పరిస్థితి ఏర్పడింది. అలాంటి మహానుభావుణ్ణి వారు పోగొట్టుకొన్నారు, దేశం పోగొట్టుకొంది. వారు మరణించినందుకు వారి కుటుంబ సభ్యులకు, అలాగే కమ్యూనిస్టు పార్టీవారికి మీ ద్వారా నా ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ళ).— స్పీకర్ సర్, చండ్ర రాజేశ్వరరావుగారి మృతి పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బల పరుస్తున్నాను. అనేక మంది పెద్దలు చండ్ర రాజేశ్వరరావు గురించి అనేక విషయాలు తెలియజేయడం జరిగింది. స్వాతంత్ర్యానంతరంగానీ, స్వాతంత్ర్య పోరాటంలోగానీ సామ్యవాద సిద్ధాంతాల ద్వారా సమసమాజ నిర్మాణం జరగాలన్న లక్ష్యంతో ఎలాంటి రాజీ లేకుండా తన జీవితాంతం త్యాగంచేసిన మహాపురుషుడాయన. అనేక సందర్భాలలో ఈ దేశంలో ఒకవైపు ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా, అదేవిధంగా జాతి సమైక్యతకూ, సమగ్రతకూ ప్రమాదం వాటిల్లుతున్న సందర్భాలలో కూడా జాతీయ స్థాయిలో ఒక

నిర్దిష్టమైన ఆలోచనా విధానాన్ని సూచించిన వ్యక్తిగా మాలాంటి యువకులందరికీ మార్గ దర్శకులయ్యారు. జాతీయ స్థాయిలో ప్రైవేటీకరణ విధానంపై, ముఖ్యంగా బ్యాంకు జాతీయకరణ విషయంలో కేంద్రానికి నిర్దిష్టమైన సలహాను ఇచ్చిన సంఘటన మనకు మరపురాని సంఘటన అని మనవిచేస్తున్నాను. అదేవిధంగా దేశంలోగల లక్షలాది ఎకరాల మిగులు భూముల్ని పేదలకు పంపిణీచేసి వ్యవసాయ కూలీలకు న్యాయం చేకూర్చాలని ఆలోచించినటువంటి వ్యక్తిగా మనందరికీ తెలుసు. కేవలం ఆయన కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడే కాకుండా యావత్ భారతదేశంలో ఆర్థిక అసమానతలను తొలగించడానికి, రాజకీయ విలువలను కాపాడడానికి కృషి చేసిన వ్యక్తిగా ఆయనను కొనియాడక తప్పదు. ఈనాడు ప్రజాస్వామ్య విలువలు కలిగిన ప్రభుత్వాన్ని స్థాపించవలసిన అవసరం ఉంది, ప్రజాస్వామ్యంలో పత్రికలూ, రాజకీయ పార్టీలూ తమ విధానాలను గురించి నిర్దిష్టంగా చెప్పవలసిన అవసరం ఉందని భావించేవారాయన. అత్యవసర పరిస్థితి విధింపబడిన కాలంలో నేను విద్యార్థి నాయకుడిగా వున్నప్పుడు పొలిటికల్ డిటెన్యూగా ముషీరాబాద్ జైలులో
10.40 వున్నప్పుడు వారిని కలుసుకొనే అవకాశం దొరికింది. జాతీయస్థాయిలో అనేక ఉద్యమాలు,
ఉ. విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు, అధ్యాపకులు కూడా అవసరమైతే జాతి కోసం, దేశం కోసం ఉద్యమం చేయాల్సిన అవసరం వున్నదన్నారు. స్వార్థ త్యాగనిరతి కూడిన వ్యక్తి కమ్యూనిస్టు నాయకుడే కాకుండా జాతీయ స్థాయిలో నూతనోత్తేజాన్ని కలిగించిన వ్యక్తిగా పరిగణించాలి. వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లుగా కమ్యూనిస్టు పార్టీ ఏకాభిప్రాయాన్ని సాధించి పేదల పట్ల నిర్దుష్టమైన కార్యక్రమాలను రూపొందించి ఆ విధంగా నాయకులుగా గౌరవించి ప్రయత్నం చేస్తే బాగుంటుందని యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. నేను, సిహెచ్. రాజేశ్వరరావుగారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ యీ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుగారి మృతిపట్ల గౌరవ ముఖ్య మంత్రిగారు, గౌరవ ప్రతిపక్ష సభ్యులు, ఇతర గౌరవసభ్యులు చెప్పిన దానితో నేను కూడా ఏకీభవిస్తూ వారి కుటుంబసభ్యులకు నా సానుభూతి కూడా తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కోరుతూ, సభ వారిని రెండు నిముషాలు మౌనం పాటించాలని కోరుతున్నాను.

(The House observed silence for two minutes)

**ANNOUNCEMENT**

Mr. Speaker:- I am to announce to the House that Sri Budda Vengal Reddy, a Member elected from 187-Atmakur Assembly Constituency has resigned his seat in the Andhra Pradesh Legislative Assembly w.e. from the afternoon of 8th May, 1994.

## ముఖ్యమంత్రి ప్రకటన:

## శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి పేర నేషనల్ పార్కు ఏర్పాటు చేయడం గురించి

శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి:- (ముఖ్యమంత్రి):- అధ్యక్షా, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి మృతిపట్ల సభ నిన్న సంతాపాన్ని, ప్రకటించింది. ఆయన జీవితాన్ని గురించి ఏదైనా ఒక గ్రంథాన్ని రచించడానికి ఒక కమిటీ వేసి క్రోడీకరించాలని, ఏదైనా చేస్తే బాగుంటుందని సలహా వచ్చింది. దానికి తోడు, శాశ్వతంగా, ఎనిమిది సంవత్సరాలు యీ రాష్ట్రాన్ని కాపాడి, ముక్కలుకాకుండా ఐక్యతగా నిలిపిన మహానుభావుడు ఆయన కాబట్టి, ఆయన పేరు చిరస్థాయిగా ఉండాలని సలహాయిచ్చారు. నిన్న బి.ఎ.సి.లో చెప్పారు. క్యాబినెట్‌లో ఎప్రూవ్ చేశాము. ఆయన పేరుతో నేషనల్ పార్కు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం ఎంతో సంతోషంగా వున్నది. అలాగే, సిహెచ్. రాజేశ్వరరావుగారికి వారి పార్టీ తరఫున స్థలం కావాలని, స్టాట్యూ ఏర్పాటు చేయడానికి కావాలని కోరారు. వారికి కూడా ప్రభుత్వం ప్రకటిస్తుంది. ఆలోచించి చేస్తుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్, బ్రహ్మానందరెడ్డిగారికి నేషనల్ పార్కు ఆయన పేరుతో పెడతారన్నారు చాలా సంతోషం – దానికి అభినందిస్తున్నాను. అదేవిధంగా, సిహెచ్. రాజేశ్వరరావుగారు కూడా 60 సంవత్సరాలు తనకంటూ ఏమీ లేకుండా – భూస్వామి కుటుంబంలో పుట్టినా కూడా మొత్తం బీద ప్రజలకు, అంకితం చేశారు. ఆయన పేరుతో కూడా ఏదైనా ఒక కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా కోరుతున్నాను.

ఆర్థికమంత్రి (శ్రీ కె. రోశయ్య):-అధ్యక్షా, బహుశః చంద్రబాబునాయుడుగారు విన్నట్లు లేదు. ముఖ్యమంత్రిగారు బ్రహ్మానందరెడ్డిగారి పేరు చిరస్మరణీయంగా వుండడానికి ఆయన పేరున నేషనల్ పార్కు వారు పెడతామని అన్నారు. సిహెచ్. రాజేశ్వరరావుగారికి కూడా విగ్రహాన్ని పెట్టడానికి స్థలాన్ని అడిగారు, అది కూడా యిస్తాము తరువాత గవర్నమెంటు ప్రకటన చేస్తుందని చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- స్థలం కాదు నేను అడిగేది.....

శ్రీ కె. రోశయ్య:- ప్రజలలో గుర్తింపు ఉండే విధంగా చేస్తారు. ప్రకటన చేస్తామన్నారు.

## సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- బ్రీచ్ ఆఫ్ ప్రివిలెజ్ మూవ్ చేశాము. యీ మధ్య ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. కాపులను బిసిలు చేస్తూ మరికొన్ని రాయితీలు కూడా యిస్తూ నిర్ణయం తీసుకుంది.

(ఇంటరప్షన్)

అందులో ప్రభుత్వమే ఒక స్టేట్‌మెంట్‌తో వస్తుందనే అభిప్రాయంతో వున్నాము. దానిపై ప్రభుత్వం ఎలాంటి వివరణ యివ్వలేదు. అందులో, ఎప్పుడు అయితే ప్రభుత్వం యీ ప్రకటన చేసిందో అంతకు ముందు గవర్నరుగారు నోటిఫికేషన్ యిచ్చారు. రాష్ట్ర శాసనసభను సమావేశపరుస్తూ వారు యిచ్చిన నోటిఫికేషన్ ద్వారా, నోటీసు యిచ్చిన తరువాత విధానపరమైన నిర్ణయం తీసుకోవడం సభా హక్కులకు భంగం కలిగించినట్లు అవుతుంది. ముఖ్యమంత్రిగారు గౌరవ రోశయ్యగారు, మాకు అభ్యంతరం లేదు. మై ఓన్లీ సబ్‌మిషన్ యీజ్ ముఖ్యమంత్రిగారు సభను సమావేశపరిచారు. ఆ సమావేశంలో ఏ చర్యలు తీసుకుంటారో చెప్పుతారని అన్నారు. ఆయన, బహుశః పరిస్థితులు వయలెంటుగా టర్న్ అయ్యే పరిస్థితి ఉన్నది కాబట్టి శ్రీ పద్మనాభంగారి ఆరోగ్యం దృష్ట్యా నిర్ణయం తీసుకుంటే తీసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కులాలకు చెందిన ఎకనమికల్లీ బాక్‌వార్డు కమ్యూనిటీలకు ఆశ కల్పించారు — క్లారిఫికేషన్ కావాలి ప్రభుత్వం నుంచి. నిజంగా మాకు కూడా రిజర్వేషన్ యిస్తున్నారా అని వారు అడుగుతున్నారు?

మిస్టర్ స్పీకర్:— నోటీసు యివ్వండి — ఎలా చేయాలా లేదా చూస్తాను. నన్ను చూడనీయరండి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— రాష్ట్ర వ్యాప్తంగా యితర కులాలకు చెందిన ఎకనమికల్లీ బాక్‌వార్డు విద్యార్థులందరు మిస్‌అండర్‌స్టాండు చేసుకుంటున్నారు. నిజంగా, మాకు కూడా అందులో వసతి కల్పించబోతున్నారా? అని అడుగుతున్నారు.

మిస్టర్ స్పీకర్:— నోటీసు లేనిది ఏమి చేయలేను. మీరు అడిగినప్పుడు సమాధానం చెప్పడానికి తయారుగా వుండాలి కదా? నోటీసు వస్తే పరిశీలిస్తాను.

Sri Ch. Vidyasagara Rao:- I have given a notice in the Office. You can take cognizance of whatever I speak because it is a clear breach of privilege ...

మిస్టర్ స్పీకర్:— కూర్చోండి. 12.30 గం.లకు క్లోజ్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— నోటీసు యిచ్చాము. అడ్మిట్ చేయండి. సమాధానం వస్తుంది.

మిస్టర్ స్పీకర్:— పరిశీలించాలి కదా? నోటీసు యిచ్చినా దాన్ని పరిశీలించనీయరు.

శ్రీ కె. రోశయ్య:— నేను సమస్య వివరాల్లోకి వెళ్లడం లేదు. ఒక సమస్య ఉత్పన్నం అయిన తరువాత ఆ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కొన్ని నిర్దుష్ట చర్యలు

తీసుకుంది· ఆ చర్యలు బహుశ: సభాహక్కులకు భంగం అనే భావన మిత్రులు, గౌరవ నీయులైన విద్యాసాగరరావుగారికి వున్నట్లయితే, ఆ నోటీసును తమకు యిస్తే ఎగ్జామిన్ చేసి ఎలా వస్తుందో చూడండి· నేను ఒక్కటే మనవిచేస్తున్నాను· ప్రభుత్వమే కాదు, ముఖ్య మంత్రిగారే తగు సమయంలో యీ సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యల గురించి కాకుండా సమాజంలో మిగిలిన ఎకనమికల్లీ బాకువార్డు సెక్షన్స్ ఎవరు అయితే వున్నారో వారి విషయం కూడా ప్రస్థావన చేస్తూ పరిపూర్ణమైన వివరణాత్మకమైన స్టేట్‌మెంటు యిస్తారని నేను మనవిచేస్తున్నాను· యీ సున్నితమైన సమస్యను, మరొక కోణం నుంచి అపార్థం చేసుకోకుండా వుండడానికి అందరు కలిసి ఆలోచన చేస్తాము· యీ సమస్య పట్ల, అందరికి ఆందోళన వున్నది· సమస్య పరిష్కారం అయింది· యింకా మిగిలిన వారు ఎవరు అయినా వుంటే వారి కోరికల విషయంలో మరొకసారి ముఖ్యమంత్రిగారు మనకు చెప్పవచ్చు· వెల్ మేకింగ్ ఎ స్టేట్‌మెంటు మీ మాట కూడా ముఖ్యమంత్రిగారికి తెలియ పరచి వారి స్టేట్‌మెంటులో మిగిలిన వారిని గురించి కూడా ప్రస్తావన చేయడానికి ప్రయత్నం చేస్తాను·

(ఇంటరప్షన్)

శ్రీ కె· విద్యాధరరావు:- ఫైనాన్సు మినిష్టరుగారు సమాధానం చెప్తుతూ, శ్రీ సిహెచ్· విద్యాసాగరరావుగారు చెప్పిన దానికి స్పందించి సమాధానం చెప్పాలి· క్రిమిలేయర్ నాన్ క్రిమిలేయర్ అనే క్వశ్చన్ వచ్చింది· You are not giving them the status as B.Cs as they have demanded... మీరు నాన్ క్రిమిలేయర్‌కు రిజర్వేషన్ కల్పిస్తున్నారు సంతోషం ·· ఉద్యమాన్ని అంతటితో మానినందుకు సంతోషి 10·50 స్తున్నాము· ఆ విధంగా ఒకరికి ఫేవర్ చేసి మిగతా వారికి ఊరుకోవడంతో అనుమానాలకు దారి తీసే విధంగా వుంది· Sir, when we are taking a decision, everybody's views should be taken into consideration. Only those who bring pressure will be considered ... అనే నిర్ణయం మంచిది కాదు·

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, నా అప్పీలు ఒకటే· ఆ యింప్రెషన్ దయచేసి ఎవరికి అక్కరలేదు· ముఖ్యమంత్రిగారు వివరణాత్మకమైన ప్రకటన చేస్తారు· కొంచెం ఓపిక పట్టమనండి·

Mr. Speaker:- All papers deemed to have been laid and placed in the table of the House.

**PAPERS LAID ON THE TABLE**

1. A copy of the Andhra Pradesh Electricity Duty (Amendment) Ordinance, 1994, (Andhra Pradesh Ordinance No.3 of 1994)

as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

2. A copy of the Telugu University (Amendment) Ordinance 1994 (Andhra Pradesh Ordinance No.2 of 1994) as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

3. A copy in each of the following Ordinances as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

(i) The Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 1994 (Andhra Pradesh Ordinance No. 5 of 1994).

(ii) The Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 1994 (Andhra Pradesh Ordinance No.6 of 1994).

(iii) The Andhra Pradesh Municipal Corporations Ordinance 1994 (Andhra Pradesh Ordinance No.9 of 1994).

(4) A copy of the Andhra Pradesh Ganeral Sales Tax (Amendment) Ordinance, 1994 (Andhra Pradesh Ordinance No.8 of 1994), as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

(5) A copy of the Andhra Pradesh Private Educational Institutions Maintenance Grant (Regulation) Ordinance, 1994 (Andhra Pradesh Ordinance No.7 of 1994) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

(6) A copy of the Andhra Pradesh Gram Panchayats (Transitional Arrangements) Ordinance, 1994 (Andhra Pradesh Ordinance No.1 of 1994) as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

7. A copy of the Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) (Amendment) Ordinance, 1994 (Andhra Pradesh Ordinance No.4 of 1994) as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

## PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

1. A copy of the Report on the decisions on the Business Advisory Committee taken at its Meeting held on 11th July, 1994.

Mr. Speaker:- The Report of the Select Committee of the Andhra Pradesh Municipal Corporations Bill, 1993, deemed to have been presented.

## REPORT OF THE SELECT COMMITTEE OF THE ANDHRA PRADESH MUNICIPAL CORPORATIONS BILL, 1993 (L.A. BILL NO.26 OF 1993).

A copy of the Report of the Select Committee on the Andhra Pradesh Municipal Corporations Bill, 1993 (L.A. Bill No.26 of 1993) was presented to the House.

Mr. Speaker:- Now, Zero Hour.

## వివరణ నిమిత్తం కోరిన అంశము:
## పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గురించి

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా, మహిళలకు సంబంధించిన ఒక విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- మరియొకసారి సభ్యులకు సలహా యిస్తున్నాను. పది నిమిషాలో పూర్తి చేయండి. 12.30 నిమిషాలకల్లా 304 లు కూడా కోట్ అవుతాయి.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా, మహిళలకు సంబంధించిన ఒక విషయం సభ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను. సమాజంలో 51 శాతం మహిళలు వున్నారు

అన్నివర్గాలకంటే మహిళలు వెనుకబడి వున్నారు. అందుకే 1983లో మహిళలకు ప్రత్యేకంగా విద్యావకాశం కల్పించాలనే వుద్దేశంతో మా ప్రభుత్వంలో, యన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన విషయం సభకు తెలుసు. ఆ సందర్భంగా మహిళా విశ్వవిద్యాలయ చట్టంలోని రెండవ అధ్యాయంలోని 6వ సెక్షన్ ప్రకారం వైస్ ఛాన్సలర్ దగ్గరనుండి, ప్రొఫెసర్స్, రీడర్స్, బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల విషయంలో అర్హులైనటువంటి మహిళల నియామకం జరగాలని పొందుపరచడం జరిగింది. 1992 ఆగష్టు వరకు అదే ప్రకారం మహిళలను నియమించడం జరిగింది. 1992 ఆగష్టులో ఆ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్ ఫిలోమినా రాయప్పరెడ్డి అనే మహిళను వైస్ ఛాన్సలర్గా ప్రభుత్వం నియమించడం జరిగింది. అప్పటినుండి అక్కడ విపరీతమైన అవకతవకలు జరుగుతున్నాయి. పది మంది ప్రొఫెసర్స్ వుండే విశ్వవిద్యాలయంలో ఆరు మంది పురుషులను నియమించడం జరిగింది. మెన్ ప్రొఫెసర్స్ వున్న శాఖలు (1) డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రో బయాలజీ (2) డిపార్ట్మెంట్ ఆఫ్ సెరీకల్చర్ (3) డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ (4) డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ (5) డిపార్ట్మెంట్ ఆఫ్ 'లా' (6) డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యూజిక్. అరుగురు పురుషులను అక్కడ ప్రొఫెసర్స్గా అపాయింట్ చేయడం జరిగింది, ఈ వైస్ ఛాన్సలర్. మ్యూజిక్ చెప్పడానికి కూడా అర్హులైన స్త్రీలు లేరా? అర్హులైన మహిళలను మాత్రమే తీసుకోవాలని చట్టములోని రెండవ అధ్యాయం, 6 వ సెక్షన్లో పొందుపరచగా, మహిళలను కాకుండా, చట్టాన్ని ఉల్లంఘించి పురుషులనే ఈ వైస్ ఛాన్సలర్ ఎందుకు నియమించారో, ఎందుకు అక్రమాలకు పాల్పడ్డారో తెలుసుకునే హక్కు, తెలుసుకోవలసిన బాధ్యత ఈ హౌస్కు వుంది. చట్టబద్ధంగా తీసుకోకుండా చట్టాన్ని వయొలేట్ చేశారు. ప్రభుత్వ పర్మిషన్ లేదు. గవర్నర్ పర్మిషన్ లేదు. ఎటువంటి అనుమతీ లేకుండా, యిష్టారాజ్యంగా ఆమె వ్యవహరిస్తున్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రో బయాలజీ, ప్రొఫెసర్ నరసింహా రెడ్డి. ప్రొఫెసర్స్ నియామకం విషయంలో ఒక కమిటీ వుంటుంది. ఉపాధ్యాయ విభాగానికి సంబంధించి బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ కమిటీ అని ఒకటి వుంటుంది. ఉపాధ్యాయేతర విభాగానికి సంబంధించి రెండు కమిటీలు వుంటాయి. ఉపాధ్యాయ విభాగానికి సంబంధించి బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ మేక్సిమం 30 మార్క్స్ వేస్తుంది. ఉపాధ్యాయేతర విభాగానికి సంబంధించి 70 మార్క్స్ వుంటాయి. మైక్రో బయాలజీ విభాగానికి సంబంధించి యింటర్వ్యూస్ కండక్ట్ చేసే సందర్భంలో, None is eligible ...అని ఆ పోస్టుకు సూటబుల్ ఎవరూ లేరని చెప్పడం జరిగింది. వైస్ ఛాన్సలర్గారు మరలా కమిటీ వేసుకొని, మేక్సిమం మార్క్స్ యిప్పించడం జరిగింది. మొదట యింటర్వ్యూకు ఒక మహిళ, ఒక పురుషుడు, యిద్దరు వెళ్ళడం జరిగింది. బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ యింటర్వ్యూలో నరసింహారెడ్డిగారికి 9.4 మార్క్స్ వచ్చాయి. మరొక మహిళకు అదే యింటర్వ్యూలో 21.8 మార్క్స్ వచ్చాయి. 30 మార్కులకు గాను 21.8 మార్కులు వచ్చిన మహిళను ప్రక్కకు పెట్టి, ఉపాధ్యాయేతర విభాగానికి చెప్పి, (వారి చేతిలో 70 మార్క్స్ వుంటాయి) అతనికి ఎక్కువ మార్క్స్ వేయించి, ఆమెకు ఉద్యోగానికి ఎలిజిబిలిటీ లేకుండా చేయడం జరిగింది. అదే విధంగా డిపార్ట్మెంట్ ఆఫ్ సెరీకల్చర్కు కూడా ప్రొఫెసర్స్ను సెలెక్టు చేసుకోవాలి

కానీ కమిటీలో ఎవరిని వేశారు? ఒక రీడర్‌ను మెంబర్‌గా వేశారు. ప్రొఫెసర్‌ను సెలెక్టు చేయవలసిన కమిటీలో రీడర్‌ను మెంబర్‌గా వేయడం ఎంత కారణమైన విషయమో ఆలోచించ వలసిందిగా సభను కోరుతున్నాను. ప్రభుత్వాన్ని ఆలోచించవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక ప్రొఫెసర్‌ను సెలెక్టు చేయవలసిన కమిటీలో ఒక రీడర్‌ను కమిటీ మెంబర్‌గా వేయడం అంటే యింతకంటే దారుణం, దౌర్భాగ్యం ఏద్కైనా వుంటుందా? అదే విధంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ తీసుకుందాం. సోషల్ వర్క్‌కు సంబంధించి ఒక మహిళకు సెలెక్షన్ యివ్వడం జరిగింది. బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వారు సెలెక్టు చేసి మహిళకు అవకాశం యిచ్చారు. ఆమెకు వ్యతిరేకంగా కోర్టుకు కొందరు ప్రతిపక్షం వారు వెళ్ళారు. కోర్టుకు సరియగు సమాచారం యివ్వడం జరగలేదు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సెరికల్చర్ వారు కూడా కోర్టుకు వెడితే, ఆ వైస్ ఛాన్సలర్‌గారు యింతవరకు మెటీరియల్ కూడా కోర్టుకు పంపలేదు. సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి సరియగు సమాచారం యివ్వనందున, యిచ్చిన ఉద్యోగం నుండి ఆ మహిళను రిమూవ్ చేయడం జరిగింది హోంసైన్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి, వైస్ ఛాన్సలర్‌కు యింటరెస్టు వుంది కాబట్టి అడ్వకేట్ జనరల్ సలహాతో కోర్టుకు వెళ్ళారు. సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ విషయంలో వైస్ ఛాన్సలర్‌కు యింటరెస్టు లేనందున, ఒక మహిళకు అన్యాయం జరిగినప్పటికి కనీసం అప్పీలుకు కూడా వెళ్ళడం జరగలేదని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను. ఇదంతా ఒక విషస్ సర్కిల్‌గా తయారైంది వైస్ ఛాన్సలర్ తన యిష్టా రాజ్యంగా, తనకు నచ్చిన విధంగా, ప్రభుత్వాన్ని, చట్టాన్ని ఉల్లంఘించి, చట్టసభలో మనం ఎన్నో అంశాలను పొందుపరచి చేసిన చట్టాన్ని ఉల్లంఘించి, ఏ మాత్రం బాధ్యత లేకుండా బాధ్యతారహితంగా ఈనాడు ప్రవర్తించి, చట్టంలో మహిళలను మాత్రమే నియామకం చేయాలని పొందుపరచినా లెక్క లేకుండా, ప్రొఫెసర్స్‌ను, రీడర్స్‌ను, మిగతా వారిని ఏ ధైర్యంతో నియామకం చేస్తోందో తెలుసుకోవలసిన బాధ్యత ఈ హౌస్‌కు వుందని నేను తెలియజేస్తున్నాను. ఈ యొక్క అక్రమాలు, అన్యాయాలను ఏవైతే వైస్ ఛాన్సలర్ చేస్తోందో ఆమెను వెంటనే రిమూవ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఇప్పటికే చాలా సమయం తీసుకున్నారు. జీరో అవర్‌లో ఇంతసేపా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- మంత్రిగారు ఓపిగ్గా వినాలి. జవాబు కూడా యిప్పుడే చెప్పాలి. అక్కడ అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయి. ఇంతకంటే డిటెయిల్డ్‌గా ఏమి చెప్పాలి? 21.8 శాతం మార్కులు వచ్చిన వారికి ఉద్యోగం యివ్వకుండా 9.4 శాతం మార్కులు వచ్చిన వారికి ఉద్యోగం యిచ్చారు. ఎవరయితే మహిళలు అప్పాయింట్ 11.00 అయినారో, వారిని తీసివేసి, ప్రొఫెసర్స్‌ను సెలెక్టు చేసే కమిటీలో రీడర్‌ను వేశారు. ఉ. ప్రొఫెసర్స్‌ను సెలెక్టు చేసే దానిలో రీడర్‌ను అప్పాయింట్ చేసే అధికారం వారికి ఉంటుందా? ఇటువంటి అన్యాయాలు, అక్రమాలు జరుగుతుంటే, ఈ సభ దృష్టికి తెస్తుంటే, టైమ్ లేదని మంత్రిగారు అనడం కంటే శోచనీయం, విచారకరం మరొకటి లేదని

ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అక్కడ మహిళ వైస్ ఛాన్సలర్గా ఉన్నారు. ఆమె కంటే చాలా మంది సీనియర్స్ ఉన్నారు. అయినా కూడా ఆమెను వైస్ ఛాన్సలర్ చేశారు. అక్కడ రిజిస్ట్రార్ మగవాడే. అసిస్టెంట్ రిజిష్ట్రార్ మగవాడే. ఈ విధంగా అక్కడ మహిళలకు అన్యాయం జరుగుతోంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం మరొకటి వుంది. తమరు ఇక్కడ వుమెన్ వెల్ఫేర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ తరఫున మహిళా సభ్యులు తిరుపతికి వెడుతూ అక్కడ నుంచి మహిళా యూనివర్సిటీకి కూడా వెళ్ళడం జరిగింది. ఆ సందర్భంగా అక్కడకు వెళ్ళినప్పుడు దీనిని ఆమె దృష్టికి తెచ్చినప్పుడు ఆమె ఒకటే మాట అన్నారు. "నేను స్టూడెంట్స్‌తో గ్యాంబ్లింగ్ ఆడదలచుకోలేదు" అనే మాట ఉపయోగించడం నిజంగా వాస్తవంగా ఉందా అని అడుగుతున్నాను. నిజంగా మెరిట్ లేని వారికి ఏ విధంగా ఇస్తాము అంటున్నారు. కానీ రికార్డు తియ్యమనండి. ఎంత మంది చదువుకున్న మహిళలున్నారో చెప్పండి. డిగ్రీలలో ఫస్ట్‌క్లాస్ తీసుకున్నవారు, డిస్టింక్షన్ వచ్చిన వారు, గోల్డ్‌మెడల్స్ వచ్చినవారు అర్హులు కారా? మన రాష్ట్రంలో గల యూనివర్సిటీలలో ఆయా డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన రికార్డులను తియ్యండి. ఎంతమంది గోల్డ్‌మెడలిస్ట్లు ఉన్నారు? ఈ రాష్ట్రంలో చదువుకున్నవారు, డిస్టింక్షన్స్ వచ్చిన వారు, గోల్డ్ మెడల్స్ తెచ్చుకున్న వారు మహిళలు ఎంత మంది ఉన్నారనే లెక్కలు తియ్యండి. వారందరినీ అవమానించే విధంగా వైస్‌ఛాన్సలర్ మాట్లాడడం భావ్యంకాదు. ఎవరయితే పురుషులున్నారో వారిని తొలగించి, వెంటనే చట్టపరంగా, చట్టంలో పొందు పరచిన విధంగా మహిళలను వెయ్యాలి. వేసి తీరాలి. అంతకంటే ముందు ఆ వైస్‌ఛాన్సలర్‌ను రిమూవ్ చేసి, చట్టాన్ని ఉల్లంఘించి, చట్టవ్యతిరేకంగా వ్యవహరించినందుకు ఆ వైస్ ఛాన్సలర్‌ను రిమూవ్ చెయ్యడమే కాకుండా, తగిన చర్యను వెంటనే తీసుకోవాలని కూడా ఆ సందర్భంగా తెలియచేస్తున్నాను.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సీతారాం.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మనం ఇక్కడ కొన్ని లెజిస్లేషన్స్ చేశాము. వాటికి స్పష్టంగా వయొలేషన్ జరుగుతోంది. మంత్రిగారు చెప్పకపోతే ఎట్లా? పద్మావతి యూనివర్సిటీ ఎందుకు పెట్టారు? మహిళల కోసం పెట్టారు. అందులో మగవారిని ఇంటర్వ్యూకు ఏ విధంగా పిలిచారు? ఎట్లా నియామకాలు చేశారు? చర్య తీసుకుంటారా అంటే సమాధానం చెప్పకపోతే ఎట్లా?

శ్రీ ఎ. ధర్మారావు:— ప్రతిభాభారతిగారు సహజంగా మహిళలను బలపరుస్తూ, మేల్స్ మీద విమర్శ చెయ్యడం జరుగుతుంటుంది. ఈ రోజు ఇక్కడ మహిళ మీదనే ఎటాక్ చేశారు. అక్కడ వైస్ ఛాన్సలర్ మహిళే.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. దయచేసి కూర్చోండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— మహిళలను అణగద్రొక్కుతున్నారు. ఒక మహిళ వైస్ ఛాన్సలర్‌గా ఉండి మహిళలకు అవకాశం కల్పించవలసిందిపోయి వారికి సహాయం చెయ్యడానికి విరుద్ధంగా చేస్తున్న కార్యక్రమాలను చూస్తూ ఊరుకోవలసిన అవసరం లేదు. న్యాయంగా చట్టబద్ధంగా చెయ్యవలసిన న్యాయం చేసి తీరాలి. మరొక మహిళను వైస్ ఛాన్సలర్‌గా నియామకం చేసి, ప్రొఫెసర్స్‌గా, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, మిగతా పోస్టులలో ఉన్న పురుషులను వెంటనే తీసివేయాలి. మహిళలను అప్పాయింట్ చెయ్యాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మంత్రిగారు సమాధానం చెబుతారు. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎ. ధర్మారావు:— పబ్లిక్ ఇంపార్టెంట్ విషయాలుంటే సభలో చెప్పాల్సిందే, చర్చించవలసిందే. కానీ మనకు ప్రతి దానికీ కొన్ని నియమనిబంధనలున్నాయి. వారు మాట్లాడింది ఇప్పటి వరకూ నాకు తెలియలేదు. నోటీసు లేదు. జీరో అవర్‌లో డైట్ [illegible]. జీరో అవర్‌లో కేవలం మెన్షన్ చెయ్యవలసి ఉంటుంది. వైస్ ఛాన్సలర్ నియామకం న[illegible]. వైస్ ఛాన్సలర్ చేసిన నియామకాల వరకూ మొత్తం అరగంట ఏకరువు పెట్టారు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:— మంత్రిగారు మహిళ కాదు కనుక వారికి తెలేదు.

శ్రీ ఎ. ధర్మారావు:— అవి అబద్ధమనడం లేదు. అసత్యాలనడం లేదు. [illegible] వివరాలన్నీ నాకు వ్రాసి ఇస్తే విచారణ చేసి, తగు చర్య తీసుకుంటాము. [illegible]ది ఏమ[illegible] యూనివర్సిటీ అటానమస్ బాడీ. డైరెక్టుగా ప్రభుత్వానికి సంబంధం కాదు. అయినప్పటికీ కూడా దాని మీద అజమాయిషీ చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది కనుక వారు చెప్పినట్లుగా అవకతవకల గురించి వివరాలు వ్రాసి ఇస్తే, దాని మీద విచారణ చేసి చర్య తీసుకుంటాము.

(ఇంటరప్షన్స్)

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు గౌరవ సభ్యులు తమ స్థానాలలో నిలబడి అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఒక సజెషన్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు. ఒక చట్టం ఉంది. చట్టాన్ని వయొలేట్ చేస్తున్నారు. ఇది అటానమస్ బాడీ అయినప్పటికీ, ఈ యాక్టుకి లోబడి ఉండాలి తప్ప, దానిని ధిక్కరించే వీలులేదు. మహిళలు ఎలిజిబుల్ క్యాండిడేట్స్ ఉన్నప్పటికీ వారిని కాదని, రూల్స్‌ని భిన్నంగా మగవారిని తీసుకున్నారు. ఇదొక రిప్రజంటేషన్, ఈ హౌస్ ద్వారా నియామకం చెయ్యబడిన మహిళా సంక్షేమ కమిటీ అక్కడకు వెళ్ళింది. కమిటీ అక్కడకు పోతే .... she had insulted this Committee, this House. దాని మీద సీరియస్‌నెస్ ఉండి, వారు దీనిని సభలో తీసుకువచ్చారు. మంత్రిగారికి విజ్ఞప్తి చేసేదొకటే. ఒకటి వయొలేషన్. సెక్షన్ 6 ప్రకారం వీలున్నంత వరకూ మహిళలను రిక్రూట్ చేసుకోవాలి. అది వయొలేట్ చేసి మగవారిని వేసుకున్నది పరిశీలించాలి. గల్లా అరుణగారు కూడా ఆ కమిటీలో మెంబరే. రూలింగ్ పార్టీ నుంచి ఉన్నారు.... I heard a word from her. Sir, when I went to Tirupathi this issue was also reported to me. ఆవేదన ఏమంటే ఈ హౌస్ క్రింద నియామకం చెయ్యబడిన లెజిస్లేచర్ కమిటీ మహిళా యూనివర్సిటీని విజిట్ చేసిన సందర్భంగా the Vice-Chancellor spoke against the authority of the Committee. Sir, Breach of Privilege is also involved. So, I request through you Sir, మీకు ఏం అథారిటీ ఉంది అడగడానికి" అంటే సభను ధిక్కరించడం వంటిది. ప్రివిలేజ్ కూడా ఇందులో ఇన్‌వాల్వ్ అయి ఉంది. గౌరవ విద్యాశాఖ మంత్రిగారు వారి అనుభవం రీత్యా వెంటనే పరిష్కారం చెయ్యడానికి మా లాగానే స్పందించాలి. రొటీన్ కోర్స్‌లో కాదు. వెంటనే చర్య తీసుకోవాలి. దాని ద్వారా లాభం జరుగుతుంది. సస్పెండ్ చేస్తారా? ఏం చేస్తారు? It is a serious matter. The Members of this House were insulted.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రభుత్వ చట్టాన్ని వయొలేట్ చేస్తే, కళ్ళు మూసుకుని కూర్చుంటే ఏం చెయ్యాలి?

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- చట్టం తప్పినప్పుడు అటానమస్ బాడీ అయినా కాకున్నా ప్రభుత్వానికి బాధ్యత ఉంటుంది. చట్టబద్ధంగా ఏర్పడిన సంస్థ. చట్టాన్ని తప్పినప్పుడు చర్య తీసుకునే బాధ్యత లేదా? శాసనసభ కమిటీని కూడా లెక్క చెయ్యని పరిస్థితిలో ఉందన్నప్పుడు, చట్టాన్ని ధిక్కరించి ప్రభుత్వాన్ని, కమిటీని ధిక్కరించి శాసనసభను అవమానిస్తే, దానిని లెక్కచెయ్యకుండా ఎందుకుండాలి? మంత్రిగారు దీనిని సీరియస్‌గా

తీసుకోవాలి. అషామాషీగా తీసుకుంటే ఎట్లా? అటానమస్ బాడీ నాకు సంబంధం లేదని తప్పించుకుంటే ఎట్లా?

శ్రీ ఎ. ధర్మారావు:– రూల్స్ వయొలేట్ చేశారని స్పష్టంగా ఆరోపణ చేశారు. కానీ ఇంతవరకూ ప్రభుత్వం ముందు ఆధారం లేదు. వారి ఆరోపణ ఇప్పుడు వచ్చింది.

(ఇంటరప్షన్స్)

నన్ను చెప్పనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:– ఒక సబ్మిషన్ సర్.

శ్రీ ఎ. ధర్మారావు:– నన్ను చెప్పనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, మంత్రిగారు అన్నారు. రూల్సు వయొలేట్ 11·10
చేశారన్నది. మా దృష్టికి రావాలి. మేము యాక్షన్ తీసుకోవాలి అంటున్నారు. మహిళా ఉ. యూనివర్సిటీలో పురుషులను అపాయింట్ చేయడం వయొలేషన్ కాక ఏమిటి? అసలు పురుషులను మీరు ఇంటర్వ్యూకి ఏ విధంగా పిలిచారు? ఎందుకు పిలవాల్సి వచ్చింది? కోర్టు ద్వారా వచ్చింది అంటున్నారు. అపాయింట్‌మెంట్ చేసేది కోర్టు కాదు. మీరు ఏ విధంగా పిలిచారు? Is it not the violation of the Enactment? When she has violated, suo-motto you have to take action. ఈ సభ చేసిన చట్టాన్ని ధిక్కరిస్తే మీరు చర్య తీసుకోవాలి.

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, వారు చెప్పిన దానిలో ఆలోచించవలసిన విషయం ఉంది. చర్య తీసుకోవలసిన విషయం ఉందని చెప్పి మేము విశ్వసించబట్టే యూనివర్సిటీ అయినప్పటికీ కూడా, వి.సి. అయినప్పటికీ కూడా ఎంక్వయిరీ చేయించి వెంటనే చర్య తీసుకోవాలనుకుంటున్నాము. మేల్సను అపాయింట్ చేశారంటున్నారు వారి మాట కాదనడం లేదు. నిజం అయి ఉండవచ్చు. కాని అసలు చట్టంలో మేల్సని వేయకూడదని లేదు.

(అంతరాయం)

ఇట్లా అయితే సమస్య పరిష్కారం కాదు. వారు అంత మంది చెప్పింది నేను విన్నాను. నేను చెప్పే విషయం వారు వినకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారిని సమాధానం చెప్పనివ్వండి. వారి సమాధానం అయి పోనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:– యూనివర్సిటీ పెట్టింది వాళ్ల కొరకే.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఒక సబ్మిషన్ సర్. మంత్రిగారు చెప్పింది ఏమంటే పద్మావతి యూనివర్సిటీలో మగవాళ్లను వేయకూడదని లేదు అంటున్నారు. యూనివర్సిటీ పెట్టింది దాని కోసమే పెట్టారు. యాక్టు ఉంది. యాక్ట్ కూడా క్లియర్‌గా ఉంది. మీ పరిస్థితి చూస్తుంటే మహిళా యూనివర్సిటీలో మగ స్టూడెంట్లకు కూడా అడ్మిషను ఇచ్చేటట్లుగా ఉంది. దానికి యూనివర్సిటీ ఎందుకు? ఒక ప్రత్యేకమయిన పర్పస్ కోసం యూనివర్శిటీ పెట్టారు. అక్కడ మహిళల కోసం పెట్టారు. ఉద్యోగస్థులు కాని లెక్చరర్స్ కాని రీడర్స్ కాని ప్రొఫెసర్స్ కాని విద్యార్థులు కాని మహిళలే ఉండాలి. ఈ ఫండ మెంటల్ తెలియకుండా మంత్రిగారు మాట్లాడితే దీనికి సంబంధం లేదు. మీరు షీల్డ్ చేస్తున్నారు. ప్రొఫెసర్లను 6 మందిని పురుషులను వేశారు. ఈ ప్రభుత్వానికి సిగ్గు ఉందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి చంద్రబాబునాయుడుగారు. మీరు సభ దృష్టికి తెచ్చారు కదా కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్, శ్రీమతి ప్రతిభాభారతి చెప్పిన అంశం చాలా స్పష్టంగా సభలో ఉన్న అందరికీ అర్థం అయిన అంశం. మంత్రిగారు ఏమనుకున్నారో కానీ – వారికి అర్థం కానట్లుగా నాకు అనిపించింది.

శ్రీ ఎ. ధర్మారావు:- మంత్రిగారిని అసలు చెప్పనిస్తే కదా? మీరు వన్‌సైడెడ్ డ్రైవ్ చేద్దామని తప్ప, నిజం తెలుసుకుందామని లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారికి అంత కోపం ఎందుకు? మీరు పురుషాధిక్యతను ప్రకటిస్తే మంచిది కాదు. అంత కోపానికి రావద్దు. మంత్రిగారు అంటున్నారు కాబట్టి నేను అంటున్నాను. ఇందులో చట్టప్రకారంగా వారికి సంక్రమించే హక్కులను పరిరక్షించాలన్నది ప్రత్యేకమయిన అంశం. వారి హక్కుల పరిరక్షణ కాలేదు. ప్రతిభాభారతి మొత్తం పురుషులకు వ్యతిరేకంగా మాట్లాడిన అంశం కాదు. చట్టపరంగా ఒక కమిటీ పోతే వారికి గౌరవం ఇవ్వలేదు. వారు హ్యూమిలియేట్ చేయబడ్డారు. ఇటీజ్ ఏ బ్రీచాఫ్ ప్రివిలేజ్ అన్నారు. మంత్రిగారి వద్ద సమాధానం లేదు కాబట్టి వారికి ఇబ్బంది కలగవచ్చు. అది కూడా ఉంది. కాని వెంటనే రేపు కాని ఎల్లుండి కాని మీ ఛాంబర్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేయండి. చాలా స్పష్టంగా చెప్పినప్పుడు ఇంత ఆందోళనకరమయిన విషయం ఉన్నప్పుడు చట్టానికి భిన్నంగా ఉన్నప్పుడు మీరు ఛాంబర్‌లో ఒక సమావేశం ఏర్పరచి మహిళల హక్కులను పరిరక్షించండి. దానికి మీరు ప్రయత్నం చేయండి. ఎంతోమంది ఎడ్యుకేటెడ్ ఉన్నారు. ఎలిజిబుల్ క్యాండిడేట్స్ ఉన్నప్పుడు వారిని కాదని మేల్సని అడ్మిట్ చేయడం చట్ట వ్యతిరేకం అవుతుంది. కాబట్టి మీరు కోపగించుకోకుండా మహిళల పట్ల మంత్రిగారు సమన్వయంగా వారి ఛాంబర్‌లో వెంటనే సమావేశం ఏర్పరచి

దానికి సంబంధించిన వాళ్లను పిలిచి ఈ సమస్యను పరిష్కారం చేయవచ్చు. కమిటీని ఏ విధంగా అవమానపరచిన దాని మీద కఠినాతి కఠినమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి కోరుతున్నాను.

శ్రీ జి. అరుణ (చంద్రగిరి):- అధ్యక్షా, గౌరవనీయులైన శాసనసభ్యులు నాగేశ్వరరావుగారు చెప్పారు. కాని మేము వెళ్లినప్పుడు అడిగేదానికి మీకు ఏమి అధికారం ఉందని వి.సి. అనలేదు. కాకపోతే మేము అడిగాము. మగవాళ్లను ఎందుకు రిజిస్ట్రార్‌గా తీసుకున్నారో చెప్పవలసిందిగా కమిటీ తరఫున అడిగాము. అంటే మెరిట్ ఉన్నవాళ్లు దొరకలేదన్నారు. డెప్యూటేషన్ మీద మెరిట్ ఉన్నవాళ్లను తీసుకోవచ్చుకదా అని తోటి శాసనసభ్యులు అడిగితే అలా మెరిట్ ఉన్నవాళ్లు లేరన్నారు. అంటే ఆంధ్రదేశంలోనే లేరని చెప్పడం నిజంగా చాలా బాధాకరమయిన విషయం మహిళా యూనివర్శిటీలో మగవాళ్లను తీసుకురావడం అంతకన్నా బాధాకరంగా ఉంది మంత్రిగారు వెంటనే తగిన న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- సర్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అందరూ మీ భావాలు చెప్పారు. మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. వారి సమాధానం వినాలి కదా? ముద్దు కృష్ణమనాయుడుగారూ కూర్చోండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకురావాలి. ఇది సెలక్షన్ చేసిన తరువాత బోర్డాఫ్ మేనేజ్‌మెంట్ ఉంది. బోర్డాఫ్ మేనేజ్‌మెంట్ అప్రూవల్ అవుతుంది. దీని అప్రూవల్ కోసం గవర్నమెంటు రిప్రజెంటేటివ్స్ ఫైనాన్స్ సెక్రటరీగారు, ఎడ్యుకేషన్ సెక్రటరీగారు, డైరెక్టరాఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వీళ్లు ముగ్గురూ వెళతారు. వీళ్లు త్రీ టైమ్స్ వీజిట్ చేశారు. ఇది చెల్లదు, మగవాళ్లను అపాయింట్ చేయకూడదని, గవర్నమెంటు రూల్సుకు విరుద్ధమని, యాక్ట్‌కు విరుద్ధమని త్రీ టైమ్స్ బోర్డాఫ్ మేనేజ్‌మెంట్‌లో ఒక్క పోస్టు అప్రూవల్ చేయలేదు. న్యూస్ పేపర్లలో వచ్చింది. అయినా కూడా వాళ్ల మీద పైనుంచి ఇక్కడ ఉంటే రాజకీయ నాయకుల ప్రమేయంతో కొంతమంది బోర్డాఫ్ మేనేజ్‌మెంట్ వాళ్లు గవర్నమెంట్ అఫీషియల్స్‌ని కూడా ఏమీ పట్టించుకోవద్దని చెప్పి లాస్ట్‌లో అప్రూవల్ తీసుకుని దాదాపు 4 నెలలు వివాదం జరిగింది. 4 నెలల వివాదం తరువాత మగవాళ్లను అపాయింట్ చేయడం జరిగింది. ఇది చట్ట వ్యతిరేకం. క్వాలిఫైడ్ వుమన్ క్యాండిడేట్స్ ఉన్నా వాళ్లను కాదని మగవాళ్లను అప్పాయింట్ చేశారు. వారికి కావలసిన వారిని తీసుకున్నారు. ఇది చాలా అన్యాయం, అక్రమం. అంతకు ముందు రిజిస్ట్రార్‌గా మహిళ ఉంది. ఆమె యాక్టింగ్ వి.సి.గా పని చేసింది. అటువంటి వాళ్లను కాదని మగవాళ్లను రిజిస్ట్రార్‌గా వేసుకోవడం, ప్రొఫెసర్లుగా వేసుకోవడం అన్యాయం ఆ యూనివర్శిటీ యాక్ట్‌లో ఆడవాళ్లను వేసుకోవాలని ఉంది. మహిళా యూనివర్శిటీ యాక్ట్ సపరేట్‌గా ఉంది. మహిళలకు పదవులు ఇవ్వాలని

ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పి యాక్టులో క్లియర్‌గా ఉంది. అది అంతా వయొలేట్ చేయడం మహిళా యూనివర్శిటీ పర్పస్ వెల్లదు. కనుక వి.సి. మీద యాక్షన్ తీసుకోవాలని కోరు తున్నాను. వారిని ఇమీడియట్‌గా సస్పెండు చేయాలి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఒక మనవి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎర్రన్నాయుడుగారూ అంతా తెలిసి దీని మీద అందరూ మాట్లాడాలంటే నేనేమి చేయాలి? ఇది జీరో అవరో, 304 నాకు అర్థం కావడం లేదు. కూర్చోండి. మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మహిళలకు అన్యాయం జరుగుతున్నది. చట్టాలను ఉల్లంఘిస్తున్నారు. దాని మీద చర్య తీసుకోవాలి. రూల్స్ చూడండి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, ధర్మారావుగారు న్యాయ శాస్త్ర కోవిదులు. లెజిస్లేషన్‌లో క్లియర్‌కట్‌గా 'షల్' అని ఉంది. భారతదేశంలేనే ఒక పవిత్రమయిన చట్టాన్ని ఈ శాసనసభలో మహిళల గురించి మహిళా విశ్వవిద్యాలయం అని చేశాము. వి.సి. నుంచి ప్రతి ఒక్కరూ మహిళలు ఉండాలని 'షల్' అని ప్రొవిజన్ పెట్టాము. నాట్ అప్ టు ది మార్క్ అని చెప్పి ఎంతోమంది మహిళలు ఇంటర్వ్యూకి వెళితే వారిని కాదని పురుషులను అపాయింట్ చేసుకోవడం అంతకంటే ఘోరం ఏముంది? శాసన సభను కించపరచడం కాదా? లెజిస్లేషన్‌ను ఓవర్‌రైడ్ చేసి ఇష్టం వచ్చినట్లు అలానమస్ బాడీ అని చెప్పి ఇంటర్వ్యూకి మహిళలు వెళ్లినా నాట్ అప్‌టు ది మార్క్ అంటే ఇది ఎలా తీవ్రమయిన విషయం. కాబట్టి మంత్రిగారు వారిని వెంటనే రిమూవ్ చేయాలి. వి.సి.కి శిక్ష వేయాలి. యూనివర్సిటీలలో ఈ రోజు చాలా ఘోరాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, జీరో అవర్‌లో సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. కాని సభ్యులు చాలా ఆందోళన వ్యక్తం చేశారు. మీరు చెప్పండి అంటే చెబుతున్నాను. సమాధానం చెప్పనివ్వరు కదా? ఒక సెంటెన్సు చెబుతూనే నలుగురు లేస్తారు. వారు వింటే రెండు నిముషాలు నేను సమాధానం చెబుతాను. ఈ ఒక్క దానిలోనే మనం కాలక్షేపం చేస్తే ఎలా? అందరూ కామ్‌గా ఉంటే చెబుతాను. పూర్తి ఫ్యాక్ట్సు నా వద్ద లేవు కాని నాకు తెలిసినంత వరకూ చెబుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- యాక్టు చెబుతాను. మీకు పంపుతాను.

శ్రీ ఎ. ధర్మారావు:- యాక్టు నాకు పంపనక్కరలేదు. ముద్దుకృష్ణమనాయుడు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వమన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రాధాన్యత కాదు. యాక్ట్‌లో క్లియర్‌గా ఉంది.

శ్రీ ఎ. ధర్మారావు:- ఇక ఆయనే చెబితే నేను ఎందుకు? తుమ్మడం తరువాత తథాస్తు అనుకోవడం అన్నీ ఆయనే. నన్ను చెప్పనివ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూల్సును వయొలేట్ చేస్తే యాక్షన్ తీసుకుంటారా అంటున్నారు. యాక్ట్ పంపించండి. మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. మీకు సమాధానం వద్దా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నన్ను వినండి. మంత్రిగారు రెండుసార్లు మాట్లాడారు. మొట్టమొదటి సారిగా యాక్ట్ లేదన్నారు ఇప్పుడు ముద్దు కృష్ణమనాయుడు చెప్పారు. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పి అన్నారు. ఇది రెండూ వాస్తవాలు కాదు. యాక్ట్‌లో చాప్టర్ 2 క్లాజు 6 చూడండి.

శ్రీ ఎ. ధర్మారావు:- రెండు రకాలుగా చెప్పలేదు. మొదటిసారి రెండవసారి ఒకే రకంగా చెప్పాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారిది తప్పు అండీ. యాక్ట్ చూడండి. Chapter- 11.20
II, Clause (vi) of the Act:- "The University shall be open to ఉ.
al women of whatever race, creed, caste or class and and it shall not be lawful for this University to adopt or impose on any person any Test whatsoever of relegious belief or profession in order to entitle her to be admitted therein as a Teacher or student or to hold any office there on or to graduate there or to enjoy any privilege thereof; provided that nothing in this action shall be deemed to prevent the University from making special provision for admission of students of the weaker sections of the people and in particular of the Scheduled Caste and Scheduled Tribe." It is very clear that .... మహిళా యూనివర్శిటీలో మహిళలకు గాకుండా వేరే వాళ్ళను రిక్రూట్ చేసుకోడానికి వీలులేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఇప్పుడు చట్టం మీద డిబేట్ జరుగుతున్నదా తప్పు చేసిన వైస్ ఛాన్సలర్‌ను కానీ, అధికారిని కానీ, మరి ఎవ్వరిని అయినా రక్షించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదు. తప్పు చేసిన వారిని రక్షించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకోదు. చర్య తీసుకునే బాధ్యతే ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ముఖ్యమంత్రిగారిని షీల్డ్ చేస్తున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– షీల్డ్ చేశారు. అమ్మెడు ....

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– తప్పు చేశారు.

(అంతరాయం)

శ్రీ ఎ. ధర్మారావు:– నిజానిజాలు తెలుసుకోవడం కానీ, సమస్య పరిష్కారం కానీ వారికి అక్కరలేదు. వారు వన్ స్పైడ్‌గా గోల చేసి అవి పత్రికలలో రావడమే వారికి కావలసినది. ఈ స్థితిలో నేను ఏమి చెప్పినా వారికి అర్థం కాదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ముఖ్యమంత్రిగారిని షీల్డ్ చేశారు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– మహిళలకు అన్యాయం చేస్తున్నారు.

శ్రీమతి వి. అరుణమ్మ:– అధ్యక్షా, .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ప్రతిభా భారతిగారు మీ భావాలు మీరు చెప్పారు. వెంటనే మంత్రిగారు వయలేట్ చేస్తే చర్య తీసుకుంటానని చెప్పారు.

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, ప్రతిభాభారతిగారు చెప్పిన దానిలొ చివరకు సోషియాలజీ ప్రొఫెసర్ గురించి చెప్పారు. ఆ విషయం నేను ఈ పోర్ట్‌పోలియో ఛార్జి తీసుకున్న తరువాత నా దృష్టికి వచ్చింది. రిమూవ్ అయిన సోషియాలజీ లెక్చరర్ నాకు మరియు ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చింది. ఆమెను రిమూవ్ చేసి ఒక మేల్ పర్సన్‌ను ఆ స్థానంలో వేశారు నాకు ఇది కొంచెము అబ్జర్డ్‌గా కనిపించింది ముఖ్య మంత్రిగారికి కూడా అబ్జర్డ్‌గా కనిపించింది ఆ విధంగా కనబడడం వలన ఏమమ్మా ఎందుకు చేయవలసి వచ్చిందని చెప్పి ప్రిన్సిపల్ సెక్రటరీగారితో వైస్ చాన్సిలర్‌ను కాంటాక్టు చేయించాను. ముఖ్యమంత్రిగారు కూడా వెంటనే ఒ.ఎస్.డి. చేత కాంటాక్టు చేయించారు చేయిస్తే ఆయనను తీసుకోమని, ఈమెను ఊస్టు చేయమని హైకోర్టు తీర్పు ఇస్తూ వారు అప్పీల్ చేసుకోడానికి రెండు మాసాలు టైమ్ కూడా ఇచ్చింది, ఆ రెండు మాసాలు కూడా 22వ తేదీతో పూర్తి అయిపోయిన తరువాత కూడా ఇంప్లిమెంట్ చేయకపోతే కంటెంప్టు ఆఫ్ కోర్టు క్రిందకు వస్తుందనే విషయం చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:– మంత్రిగారి సమాధానంలోనే వున్నది. వైస్ ఛాన్సిలర్‌ను సస్పెండ్ చేశామని వున్నది.

(అంతరాయం)

శ్రీ ఎ· ధర్మారావు:– నన్ను చెప్పనియ్యండి· వన్‌వే ట్రాఫిక్ అయితే ఎలా? మేము చెప్పవలసిన అవసరం లేదా? ఫ్రీ అండ్ ఫేర్ డిస్కషన్ కావాలనుకుంటే చెబుతాము· సమ్ సెక్షన్స్ ఆఫ్ ద యాక్ట్ దాని మీద ఆమె సుప్రీం కోర్టుకు వెళ్లింది· సుప్రీం కోర్టు మరల ఆమెను రీ ఇన్‌స్టేట్ చేయమని ఆర్డర్ ఇచ్చింది· ఆ విషయం వారికి తెలియదేమో· అయినప్పటికి దీనిలో వైస్ ఛాన్సిలర్ కానీ, డిపార్ట్‌మెంట్ కానీ అలసత్వంతో వ్యవహరించారా లేక కోర్టులో ప్లీడర్‌గారు సరిగ్గా డిఫెండ్ చేయలేదా అనే అనుమానం నాకు కూడా వున్నది· దాని మీద విచారణ చేయమని ఆల్‌రెడీ మా సెక్రటరీకి కూడా చెప్పాము· ఇకపోతే గతంలో కూడా మేల్స్‌ను వేశారని ఇప్పుడు చెబుతున్నారు· నాకు ఆ విషయం ఇప్పుడే తెలిసింది· మేల్స్‌ను టోటల్‌గా ప్రొహిబిట్ చేయమని లేదు· కానీ ఈ ప్రొఫెసర్ పోస్టులలో లేడీస్‌కు ప్రిఫరెన్స్ యివ్వమని మాత్రం వున్నది·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– సర్, యాక్ట్‌లో క్లియర్‌గా వున్నది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయన సమాధానం పూర్తి కానియ్యండి·

. శ్రీ ఎ· ధర్మారావు:– స్టూడెంట్స్ వరకు మాత్రం పూర్తిగా లేడీసే· చట్టం ప్రకారంగా కానీ, రూల్స్ ప్రకారంగా కానీ వైస్ చాన్సిలర్ ఏదయినా తప్పు చేసి వుంటే దాని మీద విచారణ జరిపించి చర్య తీసుకొంటాము· వైస్ చాన్సిలర్‌ను ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు· తప్పు చేసినట్లయితే తప్పక చర్య తీసుకుంటాము· దీనిని పూరిక అల్లరి, ఆగం చేయడంలో ప్రయోజనం లేదు· ప్రాక్టికల్‌గా, కన్‌స్ట్రక్టివ్‌గా వర్క్ జరగాలి· యూనివర్సిటీ సక్రమంగా నడవాలి· అక్కడ లేడీస్‌కు బెనిఫిట్ జరగాలి· దానె కోసం చర్య తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని మనవిచేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ··

శ్రీ జె·కె· రెడ్డి:– అధ్యక్షా, ····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విద్యాధరరావుగారు ఇది జీరో అవర్· ఒక నిమిషంలో పూర్తి చేయాలి·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ఇది జీరో అవరే కానీ, ఇది ప్రాముఖ్యత అయిన విషయం· మహిళలకు చెందిన విషయం· వారు ఆందోళన చెందుతున్నారు· ప్రభుత్వం చెప్పలేకపోతున్నది· కాబట్టి తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను· యాక్ట్‌లో క్లియర్‌గా వున్నది· స్త్రీల కోసం మహిళా యూనివర్సిటీ ఓపన్ చేశారంటే అర్థం ఏమిటి? అతను కోర్టుకు వెళ్ళాడు· కోర్టు ద్వారా ఆర్డర్ వచ్చింది· రెండు నెలలు సమయం కూడా ఇచ్చారు· టైమ్ దాటి పోయింది కాబట్టి అప్పాయింట్ చేయకపోతే

కంటెంప్ట్ ఆఫ్ కోర్టు అవుతుందని వైస్ చాన్సిలర్‌గారు సమాధానం చెప్పారని మంత్రిగారు చెబుతున్నారు. మొదటే ప్రకటన చేసినప్పుడే ఇది మహిళలకు మాత్రమే అని ఎందుకు అడ్వర్‌టైజ్ చేయలేదని అడుగుతున్నాను. వైస్ ఛాన్సిలర్ మీద ఎందుకు డిసిప్లినరీ యాక్షన్ తీసుకోలేదు? రెండవది, వారే సమాధానం చెప్పారు. రెండు నెలల్లో అప్పీల్ చేయలేదు కాబట్టి టైమ్ అయిపోయింది గనుక కంటెంప్ట్ ఆఫ్ కోర్టు అవుతుందని ఆవిడ సమాధానం చెప్పిందన్నారు. ఇలాంటి పరిస్థితికి తావు ఇచ్చిన గవర్నమెంట్ ప్లీడర్‌ను ఎందుకు ఇమ్మీడియట్‌గా రిమూవ్ చేయలేదు? వైస్ ఛాన్సిలర్ దానిని పర్‌స్యూ చేయనందుకు ఆవిడ మీద ఎందుకు చర్య తీసుకోరు? ఎవరిని షీల్డ్ చేసే ఉద్దేశ్యం లేదని మంత్రిగారు చెప్పారు. మహిళల కోసం యూనివర్సిటీ ఓపెన్ చేశారనేది క్లియర్‌గా వున్నది. 1983వ సంవత్సరంలో మహిళల కోసం మహిళా యూనివర్సిటీని ఓపెన్ చేస్తే ఈనాడు మంత్రిగారు ట్విస్ట్ చేసి ఈ హౌస్‌లో సమాధానం చెబుతున్నారు. మరి ఇది వైస్ ఛాన్సిలర్‌ను షీల్డ్ చేసే దురుద్దేశ్యం కాదా అని అడుగుతున్నాను. ప్రభుత్వానికి నిజంగా దురుద్దేశ్యం లేకపోతే immediately whoever have been appointed other than women shall be removed from the service because it is violation of the Constitution of the University. తరువాత ఆ అవకాశం ఇచ్చిన ఈ వైస్ ఛాన్సిలర్‌ను కూడా సత్వరమే రిమూవ్ చేయండి. And take legal action on the Government Pleader for not going for Appeal within the stipulated time because she has colluded. We have authentic information that the Government pressurised the Government Advocate not to Apopeal. అప్పీల్ చేయకుండా చేసింది ఈ ప్రభుత్వమే. అందుచేత అప్పీల్ చేయలేదు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వారి మీద చర్య తీసుకుంటుంది. ఆ విషయం మంత్రిగారిని చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూల్స్ వయలేట్ చేసినా, ఇంకోటి చేసినా చర్య తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు:- తమరు కూడా అడ్వకేట్‌గారే. మహిళా యూనివర్సిటీ అంటే అర్థం ఏమిటి? ప్రభుత్వానికి నిజంగా మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా, సానుభూతి వున్నా, మంచి ఉద్దేశ్యం వున్నా దానిని అవకాశంగా తీసుకుని ఈ విధంగా చేస్తారా? మహిళలకు అన్యాయం జరుగుతున్నదని మహిళా శాసనసభ్యులతో కమిటీని ఏర్పాటు చేసుకున్నాము. దానిలో కూడా పురుషులను పెట్టనందుకు చాలా సంతోషిస్తున్నాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- చట్టానికి వ్యతిరేకంగా వైస్ ఛాన్సిలర్ వ్యవహరించింది అని క్యాటగారికల్‌గా చెప్పడమే గాకుండా వెళ్ళిన కమిటీ వారిని మీరు ఎవరనే పద్ధతిలో అగౌరవపరచిన పరిస్థితి అక్కడ వున్నది. నేను మంత్రిగారితో సవినయంగా మనవిచేసేది ఒక్కటే. యాక్ట్‌కు విరుద్ధంగా వెళ్ళారా, లేదా అనేని స్పష్టంగా పరిశీలించండి. ఇందులో

మీరు షీల్డ్ చేస్తున్నారని నేను అనడం లేదు. షీల్డ్ చేయవలసిన అవసరం లేదు. చాలా స్పష్టమైన ఉపమానాలు గౌరవనీయులైన కమిటీ సభ్యులు చెప్పారు. చట్టంలో క్లియర్‌గా వున్నది. వయలేట్ చేశారా, లేదా? వారి పైన ఏ రకమైన చర్య తీసుకోవాలి, ఏమిటి అనేది కనీసం ఈ సమావేశంలో రేపు అయినా మంత్రిగారిని ప్రకటన చేయమనండి. వైస్ ఛాన్సిలర్ చాలా స్పష్టంగా, కావాలని చేసింది. ఇప్పటికే అనేక రకాల ఆందోళనలు వస్తున్నాయి. వైస్ ఛాన్సలర్ కావాలనే ఇదంతా చేస్తున్నది. ఇప్పటికే అనేక రకాలుగా ఆందోళనలు 11.30
వస్తున్నాయి. అన్ని వార్తా పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తుంటే, సిగ్గుతో తల ఉం- దించుకొనే పరిస్థితి రాబోతున్నది. కాబట్టి, ఇటువంటి దశలో పత్రికల్లో వచ్చే వార్తలను చూచిన తరువాత అయిన ప్రభుత్వం స్పందించాలి. కాబట్టి నా రిక్వెస్టు ఏమిటంటే, ఆమె చట్టాన్ని ఉల్లంఘించిందా లేదా అనే విషయాన్ని రేపటిలోగా క్యాటగిరికల్‌గా మంత్రిగారు ఒక స్పష్టమైన ప్రకటన చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చారు. వారు యాక్షన్ తీసుకొంటామన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఆమె చట్టాన్ని ఉల్లంఘించినట్లుగా స్పష్టంగా కన పడుతున్నది.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఇవన్నీ ఈవేళ జరిగినవి కావు. చాల కాలం నుండి జరుగుతున్నాయి. ఇప్పుడేదో ఎమర్జన్సీ మ్యాటర్‌గా జీరో అవర్‌లో తీసుకొని వచ్చి ఇప్పటికిప్పుడు ప్రకటన చేయమనడం సమంజసం కాదు. వారు ఆరోపణలు చేయకముందే, మా దృష్టికి ఒక సంఘటన వచ్చింది. అందుకే వారి ఆరోపణలకు కొంత విలువ ఇచ్చి, దాని మీద ఎంక్వయిరీ జరిపించి, సాధ్యమైనంత త్వరలో ఎంక్వయిరీ రిపోర్టు తెప్పించుకొని అవసరమైన చర్య తీసుకొంటామని చెప్పిన తరువాత కూడా ఇంకా ఏదో రోజు ప్రకటన చేయండి, ఇవ్వాళే ఆమెను డిస్మిస్ చేయండి అంటే అది అసాధ్యం. మేము చట్ట ప్రకారం, చట్టం ప్రకారం, ప్రొసీజర్ ప్రకారం పోవాలి. అందులోనూ అది అటానమస్ బాడీ. అయినప్పటికీ కూడ ప్రభుత్వానికి ఉన్న పవర్స్ మేరకు తప్పనిసరిగా వెంటనే చర్య తీసుకొంటాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు చర్య తీసుకొంటామన్నారు. కానీ యాక్ట్‌కు భిన్నంగా ఆమె వ్యవహరించిందా అనే అంశం వచ్చినప్పుడు, యాక్ట్‌కు భిన్నం కాదని, చట్టంలో ఉందని చెప్పుతున్నారు. ఇది చాల వివరంగా తెలుసుకోవలసిన అంశం. ఈ శాసనసభ అయిన తరువాత మళ్లీ ఈ అంశం ఎక్కడ పోతుందో ఎవరికి తెలియదు. కాబట్టి, మంత్రిగారు దయచేసి వారి ఛాంబర్స్‌లో ఒక మీటింగ్ పెట్టాలి. శాసనసభ కమిటీ అక్కడకు వెళ్లిన తరువాత, వారు యాక్ట్‌ను ఉల్లంఘించారా లేదా ప్రకటన చేయండి. మంత్రిగారు యాక్ట్‌ను చాల క్షుణ్ణంగా చదువుతున్నారు. నేను పది నిమిషాల నుంచి చూస్తున్నాను. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలంటే ....

శ్రీ ఎ. ధర్మారావు:- యాక్షన్ అంతా స్పష్టంగా ఉంటే

(ఈ దశలో శ్రీ కె. విద్యాధరరావు మరియు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు అంతరాయం కల్గించారు.)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు యాక్షన్ చేసిన తరువాత మళ్లీ మీరు ఏమైన జి.వో.లు ఇచ్చారా? లేదా? ఇవన్నీ ఇప్పుడు పరిష్కారం కావంటే మీరు రేపు మీ ఛాంబర్స్‌లో మీటింగ్ పెట్టండి.

Sri A. Dharma Rao:- There is absolutely no purpose to convene a Meeting in my Chambers. I have already made it clear that the Government's intention is not to shield anybody, not to cover up any irregular activities but to make enquiry against the irregular activities and take action is the Government's intention. I have made it absolutely clear that there is no need for any such meeting.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 ... సీతారామ్ ....

(శ్రీమతి డి. నాగావళి, శ్రీమతి కె. ప్రతిభాభారతి, శ్రీమతి వి. అరుణమ్మ తదితరులు అభ్యంతరం తెలిపారు.)

శ్రీ జె.కె. రెడ్డి:- సార్, నాకు ఒక అవకాశం ఇవ్వండి ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్ అయిపోయిందండీ. అన్నీ పార్టీల వాళ్ళు మాట్లాడారు.

శ్రీ జె.కె. రెడ్డి:- మీరు జీరో అవర్‌లో టి.డి.పి. వాళ్ళకు అవకాశం ఇచ్చారండీ..

(ఇంతలో శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు మాట్లాడటానికి ప్రయత్నిస్తుండగా....)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు దయచేసి కూర్చోండి... మీరు చాలా వివరాలు సభ దృష్టికి తీసుకొని వచ్చారు. మంత్రిగారు యాక్షన్ తీసుకొంటామన్నారు.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

Mr. Speaker:- Is this Zero Hour? Unless you cooperate with me, it cannot go on.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ఇది జీరో అవరా లేక 304 అనే అనుమానం మీకు వచ్చింది కాబట్టి చెప్పుతున్నాను ... తాను చేసిన చట్టం చట్టమా, కాదా అనే అనుమానం ప్రభుత్వానికి వచ్చినప్పుడు, ప్రభుత్వానికి తెలియజెప్పవలసిన బాధ్యత మాపై ఉంది. మంత్రిగారు కొద్దిసేపుమో అందరికీ అవకాశం ఉందన్నారు. ఇంకొంతసేపుమో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇప్పుడు నిజంగా చట్టాన్ని ఉల్లంఘించారనే చెప్పారు. పద్మావతి యూనివర్సిటీలో మహిళలకే అవకాశం ఉందనే విషయం స్పష్టంగా చెప్పమనండి. మాట్లాడకుండా కూర్చొంటాం.

మిస్టర్ స్పీకర్:– మీరు కో–ఆపరేట్ చేయాలండి. ఇట్లాగే పట్టుకొని కూర్చొంటే, జీరో అవర్, 304 కావు. మీరే 12.30 కి క్లోజ్ చేసి, బిల్స్ తీసుకొందామన్నారు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– ఇది చాలా ఇంపార్టెంట్ విషయం.

మిస్టర్ స్పీకర్:– ఇంపార్టెంట్ విషయాన్ని జీరో అవర్‌లో తీసుకొంటారా? యు కమ్ విత్ ఏ నోటీస్. మీరు నోటీసు ఇవ్వలేదు. ఈ విధంగా చేయడం బాగోలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– లెజిస్లేటివ్ కమిటీకి అన్యాయం జరిగింది.

మిస్టర్ స్పీకర్:– ఈ పద్ధతి మీరు విడవండి. ఇంకో నోటీసు ద్వారా రావాలి.

శ్రీ కె. విద్యాధరరావు:– టైమ్ ఏది?

మిస్టర్ స్పీకర్:– టైమ్ లేదు కనుక జీరో అవర్‌లో సమాధానం చెప్పమని ఉందా? మీరు కో–ఆపరేట్ చేయవలసిన అవసరం ఉంది ....

(ఇంకనూ తెలుగుదేశంపార్టీకి చెందిన మహిళా శాసనసభ్యురాళ్ళు లేచి నిలబడి ఉండటంతో.....)

ఇట్ ఈజ్ నాట్ ఎటాల్ వెల్ ... నెక్స్ట నాగేశ్వరరావుగారు ....

(శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడులు అంతరాయం కల్గిస్తూ ఉండగా .... )

It does not look nice. I have to adjourn the House for Tea break. All 304s are deemed to have been answered అని అనవలసి వస్తుంది. మీ కోఆపరేషన్ లేకపోతే నేనేమి చేయాలి ... ప్లీజ్ ...

శ్రీ పి. నాగేశ్వరరావు:- బి.ఏ.సి.లో అనుకొన్నట్లుగా మేము కోఆపరేట్ చేస్తామండి. పర్లమెంట్ పాయింట్‌లో చట్టాన్ని ఉల్లంఘించిన పరిస్థితిని, శాసనసభ కమిటీని అగౌరవపరిచిన పరిస్థితిని మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చి చర్య తీసుకోమని కోరారు. ఈవేళ కాకపోతే రేపు చెప్పవచ్చు. ఆయన ఇష్టం. కాని because it is a serious matter....మీ దృష్టికి, మిమ్మల్ని ఇంప్రెస్ చేయడానికి ఈ విషయాలన్నీ చెప్పడానికి ప్రయత్నం చేశాం. There is a violation of Act itself. Privilege is involved sir. నేను మంత్రిగారిని కోరేదేమిటంటే, ఇందులో ఒక స్పెసిఫిక్ యాక్షన్ తీసుకోవలసిన నెసెసిటీ ఉంది. అసలు ఆ అడ్వర్‌టైజ్‌మెంటే తప్పు సార్. ఇట్ ఈజ్ ఓపెన్ ఫర్ ఉమెన్ అంటే, మేల్ అప్లికేషన్స్ ఎట్లా తీసుకొంటారండీ?

మిస్టర్ స్పీకర్:- దీని మీద విచారించి, మీకు సమాధానం చెప్పాలా వద్దా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- చెప్పాలండీ ... When there is a violation and insulting the house, breach of privilege is involved. దానికి సంబంధించినంత వరకు దయచేసి మంత్రిగారిని ... ఇది మా ఒక్కరి సమస్య కాదు... 1992 నుండి జరుగుతున్నదని మంత్రిగారు చెప్పుతున్నారు. ఐ అగ్రీ, అప్పటి నుంచి అయినా, ఇప్పటి నుంచి అయినా, వారు తగు చర్య తీసుకొని ఏదైనా ప్రకటన చేస్తే మంచిది. తరువాత 304కి పోదామండీ. ఐ యామ్ ఓన్లీ అపీలింగ్.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, I am with an open mind with regard to the provisions of the Act or the Rules or with regard to the activities they have done there. నేను ఒక స్టైడ్ తెలుసుకొని కమిట్ అవ్వాలని లేదు. ఫ్యాక్ట్స్ తెలుసుకొనే ఉద్దేశ్యంతో, కరెక్టు చర్య తీసుకోవాలనే ఉద్దేశ్యంతోనే నేను ఉన్నాను. శాసనసభ కమిటీని ఇన్‌సల్ట్ చేస్తూ ఆమె మాట్లాడితే, ఆ విషయాన్ని తప్పకుండా పరిగణనలోకి తీసుకొంటాం. మరో వైపు బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ జరిగింది కాబట్టి ఇట్ ఈజ్ ఓపెన్ ఫర్ దెమ్. రెండవ వైపున డిసిప్లినరీ స్టైడ్ కూడ మేము ఆలోచిస్తాం. పోతే, అక్కడ ఇర్‌రెగ్యూలారిటీస్ జరిగాయా లేదా అన్న దానికి సంబంధించి మ్యాటర్ సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. అందుచేత ఈ విధంగా ఇంటర్‌ప్రెట్ చేసుకొంటూ పోతే లాభం లేదు. Legal experts have to decide. I am with an open mind. Ultimately, the decision is for the legal authority. Government is accepting the interpretation given by the Legal authority. Accordingly, we will take action.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా శాసనసభ్యురాళ్లు నిలబడి అంతరాయం కల్గించసాగారు.)

మిస్టర్ స్పీకర్:- మీరు ఇట్లా నిలుచుంటే ఎట్లా అమ్మా? ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్. జీరో అవర్ ఎన్ని తీర్మానాలుగా వాడుతారో మళ్ళీ ఒకసారి డిసెషన్ తీసుకోవాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు కూడ ఆడ వారి రెస్క్యూకి రావాలి సార్.

మిస్టర్ స్పీకర్:- మగవాళ్ల రెస్క్యూ అవసరం లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అన్యాయాలు జరుగుతున్నాయని మీరే ఈ హౌసులో విమెన్ కమిటీ ఒకటి కానిస్టిట్యూట్ చేశారు. ఇది లీగల్‌గా ఎగ్జామిన్ చేయాలనిఉ మంత్రి గారంటున్నారు. అక్కడే వచ్చింది ప్రాబ్లెం. అడ్వర్టయిజ్‌మెంటు యిచ్చేక ఒక పద్ధతి ప్రకారం ఓపెన్ కాంపిటీషనులో యిచ్చారు. కోర్టులో మీ యూనివర్సిటీ లాయర్ డిఫెండు చేయలేదు. ఆయన అమ్ముడుపోయారు. 11.40

శ్రీ ఎ. ధర్మారావు:- యూనివర్సిటీలో లేడీ లాయరండీ!

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- హైకోర్టులో ఏమయింది? మీ వాళ్లు కొల్యూడ్ అయ్యి కావాలని చేశారు.

Mr. Speaker:- It is 11-41 A.M. Every 304 will be closed.

శ్రీ ఎ. ధర్మారావు:- ఇంతకుముందే ఆ విషయం మీద మేము విచారణ చేస్తున్నాం. విచారణ కొరకు మేము యిదివరకే ఆర్డరు యిచ్చాం. ఇదేదో అనుమానాస్పదంగా వుందని, సరిగ్గా డిఫెండ్ చేశారా లేదా అని ఆల్‌రెడీ ఎంక్వయిరీ చేయడానికి ఆర్డరు వేశాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 10 మంది ప్రొఫెసర్లలో 6 మంది మగవాళ్లను వేశారు. రిజిస్ట్రారు, ముగ్గురు అసిస్టెంట్ రిజిస్ట్రార్సు మగవాళ్లను వేశారు. వాళ్లను తీసివేయడమో లేదా కనీసం అబేయన్సులో పెట్టడమో చేయండి. యాక్షను తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- ఓపెన్ మైండ్‌తో దాని మీద ఎంక్వయిరీ చేస్తానన్నపుడు మీరు విడిచిపెట్టాలి. When he said it, you must leave it at that.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ హౌసులో చెప్పినదానికే లేదు. ముఖ్య మంత్రిగారు ఒకసారి యిదే మాదిరిగా చెప్పి, యిప్పుడు కొండమీద బ్రహ్మాండమైన గెస్టు హౌసు కడుతున్నారు. లాడ్జి కడుతున్నారు. ఇక్కడ చెప్పిన హామీకే లేదు.

Mr. Speaker:- That does not come in it. ఓపెన్ మైండ్‌తో పరిశీలిస్తామన్నప్పుడు మీరు విడిచిపెట్టాలి. Now, I will have to adjourn the House. Next Zero Hour ....

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- నాకు ఒక్క అవకాశం యివ్వండి అధ్యక్షా.

Mr. Speaker:- It does not look nice. He is with the open mind. He will look into that matter. That is all.

శ్రీ కె. విద్యాధరరావు:- ఏం యాక్షను తీసుకుంటారో రేపు చెబుతారా?

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. ఆయనను చెప్పనివ్వండి. ఈవేళ కాకపోతే రేపు చెబుతారు. If you have no belief, I can't help.

శ్రీ కె. విద్యాధరరావు:- ఫ్యాక్ట్సు వెరిఫై చేసి రేపు ఏం యాక్షను తీసుకుంటారో చెప్పమనండి.

Mr. Speaker:- Let him (the Minister) verify. రెండు మూడు రోజుల్లో కాకపోతే అసెంబ్లీ అయ్యేలోగా చెబుతారు. రేపే అంటే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- హౌసు నాలుగు రోజులే వుంది. యూనివర్సిటీలో అనుకున్న ప్రకారం, యాక్టు ప్రకారం జరగడం లేదని పదే పదే ఈ ప్రభుత్వానికి చెప్పాం. చూస్తాం, పరిశీలిస్తాం అన్నారే కాని చర్య తీసుకోలేదు. నేను విజ్ఞప్తి చేసేదేమంటే మహిళా యూనివర్సిటీలో పురుషులను ఎపాయింటు చేసే విషయం, దానిమీద మీ ప్రభుత్వ ప్లీడరు తీసుకున్న చర్య, అడ్వర్టయిజుమెంటు చట్టప్రకారం చేశారా, చట్ట విరుద్ధంగా చేశారా - దయచేసి పరిశీలన చేసి రేపయినా మీరు తీసుకునే చర్య చెబుతారా?

మిస్టర్ స్పీకర్:- రేపో ఎల్లుండో చెబుతారు. చెప్పకుండా వుంటారా?

శ్రీ కె. విద్యాధరరావు:- ఎప్పుడు చెబుతారు? నవంబరు తర్వాత వీరు ప్రకటించ నవసరం లేదు. రాబోయే ప్రభుత్వమే ప్రకటిస్తుంది.

శ్రీ ఎ. ధర్మారావు:- ఇప్పుడు వారు చెప్పిన అవకతవకలకు సంబంధించిన ఆరోపణలు కొన్ని సంవత్సరాల నుంచే జరుగుతున్నాయి.

(వెంటనే తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి గట్టిగా అభ్యంతరం చెప్పారు.)

ఇంతకుముందు ఎవరూ కూడా ఈ ఆరోపణల గురించి ఈ హౌసులో వ్రాతపూర్వకంగా యివ్వలేదు. For the first time, they are making allegations now. I am taking cognizance of them now.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మంత్రిగారు డ్రైవర్ను చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ ఎవరికీ రాకుండా చేస్తున్నారు. నేను 11 గంటల నుంచి మొదలుపెట్టాను. 44 నిముషాలు ఒక్క తెలుగుదేశం పార్టీ వాళ్లే తీసుకున్నారు.

Sri P. Nageswara Rao:- My zero hour is about Ananthapur. If you allow me ....

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా, .... అధ్యక్షా....

Mr. Speaker:- I have to take action. It does not look nice.

(శ్రీమతి కె. ప్రతిభాభారతి, శ్రీమతి ఇ. సీతారామమ్మ, శ్రీమతి పి. అరుణమ్మ, శ్రీమతి డి. నాగావళి, డా.కె. జయమ్మ స్పీకరు పోడియం వద్దకు వెళ్లి నిలబడ్డారు.)

మిస్టర్ స్పీకర్:- మీరు స్పీకర్-మాట వినకపోతే నేను మీ మాట వినను. Ask them to go to their seats. Please go to your seats.

Sri P. Nageswara Rao:- We are requesting them.

మిస్టర్ స్పీకర్:- ఇది పద్ధతా? I am not going to look into that, if you do not go to your seats. You have no right. Please resume your seats.

(స్పీకరు పోడియం వద్దకు వెళ్లిన గౌరవ సభ్యులు తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నా.

ఇప్పటికే 50 నిముషాలు తీసుకున్నారు. ఇంక ఈ నాలుగు రోజులు సభను నడవనివ్వ కుండా చేస్తారా? దయచేసి ఎవరైనా ఒక్కరు మాట్లాడితే వింటాను. ఐదుగురు నిలబడితే ఎట్లానడుస్తుంది? ఒక్కరు చెప్పండి. బి.ఎ.సి.లో మీరు మాట్లాడేరు. If four or five of you stand, How can I .....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, జీరో అవర్లో ఇంత సేపు ఈ విషయం కొన సాగినందుకు సభ్యులతో బాటు మాకు కూడా ఆవేదన వుంది. కాని మంత్రిగారు హౌసును తప్పుదోవ పట్టేలా కొన్ని సంవత్సరాలుగా జరుగుతోందని అన్నారు. కొనసాగుతోందని అన్నారు. అది వాస్తవం కాదు. కేవలం 1992 సంవత్సరం నుంచే, ఈవిడ వి.సి.గా వచ్చినప్పటి నుంచి అవకతవకలు జరుగుతున్నాయి. దానిని కప్పిపుచ్చడానికి తప్పుదోవ పట్టించేలా కొన్ని సంవత్సరాలుగా జరుగుతోందనడం సరైనది కాదు. దయచేసి మీరు కరెక్టు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- రెండు సంవత్సరాలంటే కొన్ని సంవత్సరాలు కాదా? I am perfectly correct.

Sri K. Vidyadhara Rao:- You will have to come to our rescue. He is shielding the Vice-Chancellor. రెండవది, మీరు (మిస్టర్ స్పీకరునుద్దేశించి) రాకముందు కొన్ని ప్రకటనలు జరిగాయి. అసలు మహిళా యూనివర్సిటీలో మహిళలనే తీసుకోవాలని ఎక్కడా లేదని మంత్రిగారన్నారు. తర్వాత ప్రాతినిధ్యం అన్నారు. తర్వాత 'shall' అని కోట్ చేశాక వారు బహుశా అంగీకరించి వుండవచ్చు. So, let him clearly pronounce in this House whether the posts of Lecturers, Readers and non-teaching staff in Mahila University are for women or not. క్లారిఫై చేయండి. అది ఒక్కటే క్లారిఫై చేయమని చెప్పండి. మేము కూర్చుంటాం.

మిస్టర్ స్పీకర్:- పరిశీలించి రెండు రోజులలో చెబుతారు.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, దాని మీద వారికి వున్న నాలెడ్జి, నాకు ఉన్న నాలెడ్జి, మా ఇంటర్‌ప్రెటేషన్సుతో ఫైనల్ కాదు. ఫైనల్‌గా లీగల్ ఇంటర్‌ప్రెటేషన్ కావాలి. I am with an open mind. అవకతవకలు జరిగితే వాటిని రెక్టిఫై చేయడానికి, అటువంటి వారిపై చర్యలు తీసుకోవడానికి యాక్షను తీసుకుంటున్నాం. వి.సి. ఎపాయింటుమెంటే యిర్రెగ్యులర్ అనే ఆరోపణతో స్టార్టు అయింది. రెండు, మూడేళ్ళ క్రితం జరిగిన దాని మీద నన్ను యిప్పుడే ప్రకటన చేయమంటే, దాని వాలిడిటీ గురించి యిప్పుడే ప్రశ్నించి అక్కడ నుంచి ఈవెంట్సు నెరేట్ చేయమని, చర్య తీసుకోమని అంటే సాధ్యమా? We must hold an impartial enquiry. The matter will be enquired into.

11.50 ఉ. మిస్టర్ స్పీకర్:- జీరో అవర్లోనే కనుక్కొని చెప్పాలంటే ఏమిటి అర్థం?

Sri K. Vidyadhar Rao:- What is the 'policy' of Government with regard to Padmavathi Mahila University? Is it only for women, or open to other gender too?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్లో ఆన్సర్ చెప్పేది పొరబాటు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇందులో మహిళలకు అన్యాయం జరుగుతోంది. కాబట్టి ఈ మహిళా యూనివర్సిటీమీద మహిళల ఇంటర్‌ప్రెటేషన్‌లో ప్రభుత్వ పాలసీ ఏమిటో చెప్పండి. ఆ ఒక్కటి చెప్పండి చాలు.

మిస్టర్ స్పీకర్:- ఈ రెండు మూడు రోజులలో లీగల్ ఒపీనియన్ చూసి అప్పుడు చెబితే బాగుంటుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- పాలసీ చెప్పమనండి. పాలసీ చెప్పడానికి ఏమిటి?

Mr. Speaker:- Suppose it is otherwise. Whatever it is, there is a democratic procedure to be followed.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము చెప్పము అనండి.

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పేవి ఎన్ని విన్నా కూడా మీరు కూర్చోరు.

శ్రీ కె. విద్యాధరరావు:- పాలసీ కూడా చెప్పరు. మీ ప్రభుత్వానికి ఏమి అర్హత ఉందండీ?

మిస్టర్ స్పీకర్:- మీరు ఏమి చెప్పినా కూర్చోరు. మీ పద్ధతి ఎట్లా ఉందంటే మీది తప్ప ఏదీ వినము అంటే ఎట్లా?

శ్రీ ఎ. ధర్మారావు:- మహిళా యూనివర్సిటీ పోస్టులు మహిళలకు ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. మరి హైకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం అందులో లకూనా ఎట్లా వుందో ఎగ్జామిన్ చేయవలసి ఉంది. మహిళా యూనివర్సిటీ పోస్టులు మహిళలకు ఇవ్వాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం. హైకోర్టు తీర్పుకు అర్థం ఎగ్జామిన్ చేయవలసి ఉంది

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఈ మ్యాటర్ ఇక్కడితో క్లోజ్ చేయండి. There can be only one stand. He has asked a pertinent question. మిమ్ములను దేవుడు కూడా కంట్రోల్ చేయలేడు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ హౌస్ ఎడ్జర్న్ అయ్యేలోపల స్టేట్‌మెంట్ ఇవ్వండి. యాక్ట్‌లో ఏమన్నా లూప్‌హోల్స్ ఉంటే ఎమెండ్‌మెంట్ పెట్టండి 16 బిల్లులు పెట్టారు. ఈ బిల్లు కూడా పెట్టండి. ఇవన్నీ కళ్లతుడుపు చర్యలు. కావాలనే మగవాళ్లను అపాయింటు చేస్తున్నారు. నేను అడిగింది చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- లీగల్ ఒపీనియన్ తీసుకొని తొందరలో చెబుతామన్నారు ఓపెన్ మైండ్‌తో చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మూడు రోజులలో ఒకస్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

Mr. Speaker:- "Legal opinion is being obtained", that is what the Minister has said.

Sri N. Chandrababu Naidu:- How many years it will take.

శ్రీ ఎ. ధర్మారావు:- రెండు సంవత్సరాలు ఊరుకొని ఇప్పుడు స్టేట్‌మెంట్ అంటే ఎట్లా? ఇన్నాళ్ల నుండి కామ్‌గా మూరుకున్నారు. ఇప్పుడు మూడు రోజులలో, మూడు గంటలలో సమాధానం చెప్పమంటే ఎట్లా సార్. He need not apprehend. Justice will be done. ముఖ్యమంత్రిగారు కూడా మగవాళ్లను ఎందుకు అపాయింట్ చేయించారని వెంటనే కంటాక్ట్ చేయించారు. ప్రభుత్వం మైనారిటీ వర్గాలకు న్యాయం చేయాలనే దృఢసంకల్పంతో ఉంది.

(అంతరాయం)

Smt. K. Pratibha Bharati:- Professors, lecturers, Readers; Dy. Registrar, Registrar - all are males. The Principal has violated the rules and not regularised services of any woman employee.

శ్రీ పి. నాగేశ్వరరావు:- డెమొక్రటిక్ పాలసీలో వాళ్లతో రిక్వెస్ట్ చేస్తున్నాను. అధ్యక్షా, వాళ్లకు ఇష్టం లేకపోతే వాకౌట్ చేస్తామని చెప్పమనండి. మీరు నాకు అవకాశం ఇచ్చారు. సార్ ... అనంతపూర్ జిల్లా అట్టుడికినట్లు ఉడికిపోతోంది.

(అంతరాయం)

Mr.Speaker:- I am not allowing anybody now. మీరు కూర్చుంటారనేది ఎవరయినా నమ్మాలి కదా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- మంత్రిగారికి ఒక విషయం తెలియజేస్తున్నాను సార్. ప్రభుత్వపరంగా నాకు ఇన్ఫర్మేషన్ ఇస్తే చాలు. మహిళలను అపాయింట్ చేయాలని చట్టంలో పొందుపరచడం జరిగింది. మొత్తం. పదిమంది ప్రొఫెసర్స్‌లో 6 మందిని పురుషులను తీసుకోవడమే కాకుండా, మిగిలిన వాళ్లను కూడా రిజిస్ట్రార్‌ను గానీ, అసిసెంట్ రిజిస్ట్రార్‌ను గానీ, రీడర్స్‌ను గానీ వేయడం జరిగింది. ఈ ఆరుగురు ప్రొఫెసర్స్ ఎవరయితే మేల్ పర్సన్స్ వున్నారో వారిని ఎపాయింట్ చేయడం చట్టానికి వ్యతిరేకం, కాబట్టి వారిని వెంటనే తొలగించి మహిళలను అపాయింట్ చేసి న్యాయం చేయాలని మంత్రిగారికి ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాను. ఇంతకంటే ఏమి కావాలి?

శ్రీ ఎ. ధర్మారావు:- తప్పకుండా న్యాయం చేస్తాను.

(అంతరాయం)

Mr. Speaker:- The matter is closed.

శ్రీ కె. విద్యాధరరావు:- మహిళల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఈనాడు మంత్రిగారు చెప్పే సమాధానం బట్టి అర్థం అవుతోంది. మీకు చిత్తశుద్ధి వుంటే మీ ప్రభుత్వం యొక్క పాలసీని స్పష్టంగా ప్రకటించండి. ఏదన్నా లకూనా వుంటే తగిన ఎమెండ్‌మెంట్ తెండి. పద్మావతి యూనివర్సిటీ ప్రత్యేకంగా మహిళలకు మాత్రమే సంబంధించింది. లెక్చరర్లు కూడా మహిళలే వుండాలని స్పష్టంగా ఉంది. 1992 లో ఈ వైస్ ఛాన్సలర్ పి.ఆర్. రెడ్డి వచ్చిన తరువాత She had violated rules. She has not regularised serveces. అయినా కూడా ఎటువంటి చర్య తీసుకోకుండా, పై నుండి వత్తిడి తెచ్చినా ఎటువంటి చర్య తీసుకోకుండా, సమాధానం కావాలని వత్తిడి తెచ్చినా నాలుగు రోజులలో సమాధానం చెబుతామని దురుద్దేశ్యంతో సమాధానం చెప్పకుండా తప్పించుకోవాలనే ఆలోచన చేస్తున్నందున, మహిళలకు వ్యతిరేకంగా తీసుకున్న చర్యపట్ల వ్యతిరేకత తెలియజేస్తూ, మా తెలుగుదేశం సభ్యులందరం వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులందరూ వాకౌట్ చేశారు)

## సభా కార్యక్రమము

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అనంతపూర్ జిల్లాలో ...

శ్రీ పేర్ని కృష్ణమూర్తి:- ఇప్పటికి మూడుసార్లు అడిగాను. నాగేశ్వరరావుగారికి అయితే ఇస్తారు. నాకు కూడా మూడు నిముషాలు ఇవ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మన రాష్ట్రంలో పెద్ద యూజిటేషన్ జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ మొదలుపెట్టి చాలాసేపయింది. మీరు త్వరగా ముగించితే 304 తీసుకుంటాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను ఓపెన్‌గా చెబుతున్నాను. అనంతపూర్ జిల్లాలో కూడా పరిపాలనా బాధ్యత ప్రభుత్వం వారిదేనని గుర్తించాలి. డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారు కూడా ఇక్కడ వున్నారు వారిని కూడా వినమని కోరుతున్నాను. ఈ హౌసులో రిప్రజెంట్ చేసిన మేజర్ పార్టీలు అనంతపూర్ జిల్లాలో ఆందోళన చేస్తున్నాయి. రీజన్ ఏమిటంటే మంచి కలక్టరును ట్రాన్స్‌ఫర్ చేసి ఎసిబి ఎంక్వయిరీ వున్న కలక్టరును అక్కడ పోస్టు చేశారు.

అది న్యాయం కాదని ఆందోళన చేస్తున్నారు. It has reached such a stage at a particular point. ఇప్పుడు ఏ పరిస్థితి వచ్చిందీ అంటే, మేము ఏదో ల్యాండ్ స్ట్రగుల్ చేస్తున్నాము. కోనేరు రంగారావుగారికి బాగా తెలుసు. ఈ ల్యాండ్ స్ట్రగుల్‌లో మా జిల్లా పార్టీ సెక్రటరీతో పాటు చాలా మందిని అరెస్టు చేశారు. They are in jail at this particular point. మా జిల్లా పార్టీ సెక్రటరీ రామకృష్ణ జెయిల్‌లో ఉన్న సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టరును ట్రాన్స్‌ఫర్ చేశారు. దీనికి ఆవేదన చెంది జ్యుయిల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారు. ఒకవేళ కమ్యూనిస్టు పార్టీవారు వేరే రకమైన ఆలోచనతో ఇదంతా చేస్తున్నారని మీకు అనిపించవచ్చు. కాని ఒక మంచి ఉద్దేశ్యంతో చేస్తున్నారు. టి.డి.పి. పార్టీవారు జిల్లా అంతా ధర్నాలు చేస్తున్నారు. ఇప్పుడు అనంతపురం పట్టణానికి చెందిన రూలింగ్ పార్టీ ఎం.ఎల్.ఏ. నారాయణరెడ్డిగారు అమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ముద్రగడ పద్మనాభంగారి లైఫ్‌ను రక్షించాలనే ఉద్దేశ్యంతో మనమందరమూ ఆందోళన చేసినట్లు, విజ్ఞప్తి చేసినట్లు, అన్ని పార్టీల వారూ కలిసి ఒక మంచి పని కోసం అడుగుతున్నారు. దయచేసి రీయాక్టు అవండి. లేకపోతే అనంతపురం జిల్లా తగలపడిపోయే పరిస్థితి ఉంది. నాకు తెలిసిన మేరకు, నా ఇన్‌ఫర్మేషన్ కరెక్టే అని నాకు తెలుసు, ఒకవేళ కాదని అంటే, కరెక్టు చేసుకుంటాను. నాకు తెలిసిన మేరకు ప్రజలంతా ఆందోళనలో పాల్గొంటున్నారు. వందలు, వేల మంది ప్రజలు బజారులోకి వస్తున్నారు. On this particular issue, though you may treat as private ఒక సంవత్సరం లోపలే మంచి కలెక్టరును ట్రాన్స్‌ఫర్ చేశారనే అభిప్రాయంతో
12.00 ఆయననే ఉంచమని ప్రతిపక్ష, అధికారపక్ష ఎం.ఎల్.ఏ.లు, నాయకులూ కలిసి
మ. ఆందోళన చేస్తున్న పరిస్థితి ఉంది. మా పార్టీ జనరల్ సెక్రటరీ జెయిల్‌లో ఉన్నాడు. మీరు తక్షణమే పరిశీలన చేసి, మేము అడిగే కోర్కెలో న్యాయం ఉంటే, దానిని ఆర్డర్‌లో పెట్టే ప్రయత్నం చేయండి. లేదంటే అనంతపురం జిల్లా మరొక రకంగా మారే ప్రమాదం ఉంది. లా అండ్ ఆర్డర్ పరంగా మరొక పరిస్థితి వచ్చే అవకాశం ఉంది. Through you I am requesting the Dy. C.M.

(డా. టి. వెంకయ్య అధ్యక్ష స్థానం వహించారు.)

Chairman:- It is zero hour. You may note down.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు తిరిగి సభలోకి ప్రవేశించారు.)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, చాలా సంతోషం. ఎందుకంటే, నోట్ డౌన్ చేసుకోవాలని అన్నారు. అందులో రంగారావుగారు వచ్చిన తరువాత నోట్ చేసుకోరనే అభిప్రాయం కూడా నాకు లేదు. నేను ఈ రోజే ఇప్పుడే స్పందించమని అడగడం లేదు, ఇప్పుడే సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. పరిస్థితులు మన చేయి దాటక ముందే, లా అండ్ ఆర్డర్ సమస్య మరింత పెద్దది అయి, మీరు ఇన్‌వాల్వ్ అయ్యే పరిస్థితి రాకముందే మీరు దయచేసి యాక్షన్ తీసుకోండి. అనంతపురం జిల్లాను రక్షించండని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ముఖ్యమంత్రిగారు లేనప్పుడు డెప్యూటీ సి.ఎం.గారు లేచి సమాధానం చెప్పవచ్చు. మీ ఎం.ఎల్.ఎ. అమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. అంతే కాకుండా ప్రజలలో కూడా పెద్దగా రివల్యూషన్ ఉంది. రాజకీయాలకు అతీతంగా, అన్ని రాజకీయ పార్టీలు కూడా ఈ ఆందోళనలో పార్టిసిపేట్ చేస్తున్నాయి. ముఖ్యమంత్రిగారు లేరు కాబట్టి డెప్యూటీ సి.ఎం. గారిని సమాధానం చెప్పమనండి.

ఛైర్మన్:- డెప్యూటీ సి.ఎం.గారు స్పందించి సమాధానం చెబుతారు కానీ, దయచేసి మీరు కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పేర్ని కృష్ణమూర్తి:- అధ్యక్షా, ఈ సొద ఏమిటండీ? మమ్మల్ని మాట్లాడ నివ్వరా? అసెంబ్లీ అంటే వారికేనా?

Chairman:- Would you like to answer, or pass on the information to Minister concerned? మీరు స్పందించారా? లేదా అనేది ప్రశ్న.

శ్రీ కె. రంగారావు:- అధ్యక్షా, నేను ఈ గౌరవ సభలో బిజినెస్ రూల్స్‌ను గౌరవించదలచుకున్నాను. ఆ ప్రొసీజర్స్ ప్రకారం నేను నోట్ చేసుకున్నాను, సి.ఎం.గారికి చెబుతాను.

Chairman:- The matter is over. You cannot raise it again.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అమరణ నిరాహార దీక్ష చేస్తున్న ఎం.ఎల్.ఎ.ను కాపాడండి.

(శ్రీ జి. నాగిరెడ్డి, శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు లేచి మాట్లాడబోయారు)

Chairman:- Mr. Muddu Krishnama Naidu, please be seated. I will give chance.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పేర్ని కృష్ణమూర్తి (బందరు):- అధ్యక్షా, ఎంతసేపూ మీరు కృష్ణమూర్తి అనడం, నేను అధ్యక్షా అనడంతోటే సరిపోతోంది. నాకు టైమ్ ఇవ్వడం లేదు. మీ

కూర్చున్న డెప్యూటీ స్పీకరుగారు పేర్ని కృష్ణమూర్తి అని సంబోధించడం జరిగింది. అక్కడ కూర్చున్న వారిని అధ్యక్షా అని సంబోధిస్తాము. మీరు 'ఆనరబుల్ మెంబర్స్' అనో, చంద్రబాబునాయుడుగారు అనో, పేర్ని కృష్ణమూర్తిగారు అనో అనడం బాగుంటుంది. కాని అలా కాకుండా పేర్ని కృష్ణమూర్తి, కూర్చో అనో, చంద్రబాబు నాయుడు, కూర్చో అనో అనడం బాగోలేదు. దానికి నా తీవ్ర అభ్యంతరం తెలియజేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 112 మునిసిపాలిటీలు, 3 కార్పొరేషన్లు ఉన్నాయి. మీ ద్వారా మునిసిపల్ శాఖామంత్రిగారికి చెప్పేది ఏమిటంటే, దాదాపు అన్ని మునిసిపాలిటీలలోనూ ఉర్దూ టీచర్ల నియామకం చాలా సంవత్సరాల నుంచి జరగడం లేదు. మీరు కూడా మునిసిపాలిటీలలో అనుభవం గలవారు కాబట్టి చెబుతున్నాను. ఉర్దూ టీచర్ల నియామకం జరగడం లేదు. అందుకు గల కారణం – రోటేషన్ పద్ధతిపై ఎస్.సి., ఎస్.టి.లకు పోస్టులు కేటాయించినవి ఖాళీగా ఉన్నాయి. ఉర్దూ స్కూల్సు అన్నీ మూతపడే ప్రమాదం ఉంది అని చెబుతున్నాను. ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులు ఉర్దూలో అర్హత కలిగిన వారు లభించడం లేదు. వారు నియామకం చేయమంటే చేయమంటున్నారు. చాలాసార్లు ఈ విషయాన్ని మునిసిపల్ శాఖామాత్యుల దృష్టికి తీసుకువెళ్ళడం కూడా జరిగింది. వారు స్పందించడం కూడా జరిగింది. వారు ఆదేశాలూ, సూచనలూ ఇస్తే, ఆ ఫైలు సర్క్యులేషనులో ఉందని చెబుతున్నారు. కాని దాదాపు 5 సంవత్సరాల నుంచి మునిసిపాలిటీలలో కాని, కార్పొరేషన్లలో కాని, ఉర్దూ టీచర్ల నియామకాలు జరుగలేదు. ఈ విషయాన్ని నేను చాలా బాధతో చెబుతున్నాను. అక్కడ మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన పిల్లలు చదువుకోవాలంటే టీచర్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై మునిసిపల్ శాఖామాత్యుల వారిని తగు చర్య తీసుకోవలసిందిగా ఆదేశించమని కోరుతున్నాను. జూన్‌లో స్కూల్స్ తెరిచారు. పిల్లలు ఉన్నారు కాని టీచర్లు లేదు. ఇది చాలా బాధతో చెబుతున్నాను.

ఇంక రెండో విషయమేమిటంటే, యూనాని డాక్టర్ పోస్టులు చాలా చోట్ల ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులు కూడా ఎస్.సి., ఎస్.టి.లకు కేటాయించబడినవని చెప్పి, పోస్టులు నింపకుండా ఖాళీగా ఉంచారు. యునాని వైద్యం ఒక్క ముస్లిం సోదరులు మాత్రమే చేస్తారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకురాగా, వారు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే, సెక్రటరీ సంబంధిత అధికారులు చూస్తాం, చూస్తామని చెబుతున్నారు కాని, ఆ పోస్టులు ఎవరూ నింపడం లేదు. అవి ఖాళీగానే ఉన్నాయి. మునిసిపల్ శాఖ మంత్రిగారు కాని, డెప్యూటీ సి.ఎం.గారు కాని వెంటనే స్పందించి, ఉర్దూ టీచర్ల విషయం, యూనాని డాక్టర్ల విషయం గురించి బాగా ఆలోచించి వెంటనే తగు చర్య తీసుకోవాలని, పోస్టులను నింపాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఇంక మూడో విషయం ఏమిటంటే, ఈ మధ్య 5 సంవత్సరాలకు పైగా సర్వీసు గల ఎన్.ఎం.ఆర్.లను రెగ్యులరైజ్ చేయాలని 212 జి.ఒ. ఇవ్వడం కూడా జరిగింది. దానిని
12·10 ఇంప్లిమెంట్ చేయడం జరుగలేదు. దానిని ఇంప్లిమెంట్ చేయాలని మీ ద్వారా కోరు
మ· తున్నాను. చాలా మంది వడ్డీ వ్యాపారుల దగ్గర బందీలు అవుతున్నారు కాబట్టి వారిని

రెగ్యులరైజ్ చేయాలని, జి.వో.ని ఇంప్లిమెంట్ చేయాలని కోరుతూ ఈ అవకాశం నాకు కల్పించినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

شری ابراہیم بن عبداللہ مسقطی (یاقوت پورہ):۔ ایک ممبر بہت ہی اچھی بات پوچھے ہیں متعلقہ منسٹر صاحب کو چاہیئے کہ اسکا جواب دیں۔ جب ایک بات اچھی پوچھی گئی ہے کوئی ممبر اسکی تائید نہیں کر رہے ہیں۔ ہمارے مسئلہ پر کوئی بھی بات نہیں کر رہے ہیں دوسروں کے مسئلہ پر ہر ایک بات کرتے ہیں۔ ہمارے مسائل پر کوئی بھی بات کرنیوالا نہیں ہے۔ منسٹر صاحب کو چاہیئے کہ کچھ تو جواب دیں۔ یا کم سے کم اسمبلی کے اندر یہ بیان دے دیں کہ ہم تقررات نہیں کرنیوالے ہیں۔ اردو ٹیچرس کے تقررات نہیں کرتے۔ کچھ تو جواب دیں۔ ڈپٹی چیف منسٹر صاحب ایوان میں بیٹھے ہوئے ہیں۔ انھیں زبان کھولنا چاہیئے۔ ہمارے مسائل پر کوئی بھی بات بولنے والا نہیں ہے۔

శ్రీ కె. విద్యాధరరావు:- రాష్ట్రం మొత్తంగా ఉర్దూ టీచర్స్‌ని అపాయింట్ వేయడం లేదు. Even in mandals where there is Muslim population the Government have not sanctioned Urdu schools. దీని గురించి ప్రభుత్వ ఉద్దేశ్యము చెప్పాలి. మెంబర్స్ అందరూ ఆందోళన చెందుతున్నారు. మహిళలపట్ల, ముస్లింలపట్ల, ఎస్.సి., ఎస్.టి.ల పట్లయినా ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందా?

ఛైర్మన్:- డిప్యూటీ చీఫ్ మినిస్టర్ నోట్ చేసుకున్నారు. He has noted down the matter raised by the Member and he will convey the matter to the Municipal Minister and he will take necessary action.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అందరమూ బలపరుస్తున్నాము. చెప్పమనండి. ఇతరులను టీచర్లుగా పెట్టడం కన్నా ఉర్దూ వారిని టీచర్స్‌గా పెట్టడం అవసరం.

ఛైర్మన్:- సేమ్ రిపీట్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అది కాదండి. ఇతరులకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా రెండవ తరగతి విద్యార్థులకు ఈనాటికీ పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదు. స్కూల్స్ తెరచి నెల రోజులు అయింది. ప్రస్తుతం ఇక్కడ విద్యాశాఖామాత్యులు లేరు. నేను చెప్పేదంతా అరణ్య రోదనఅయ్యే పరిస్థితి అయింది. మంత్రిగారు ఉన్నప్పుడు అయితే బాగుంటుందని చెప్పాను. దయచేసి ఈ విషయం ఎవరయినా నోట్ చేసుకొని విద్యాశాఖా మంత్రికి ఇచ్చి కనీసం మూడు నాలుగు రోజులవరకయినా వారికి అందించే ప్రయత్నం చేయమనండి. లేకపోతే విద్యార్థులు విద్యను నష్టపోతారని, తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఏ. ధర్మారావు:- సంబంధిత మంత్రిగారికి చెప్పి త్వరగా పుస్తకాలు సప్లయి అయ్యేట్లు చేయిస్తాను.

ఛైర్మన్:– ఉర్దూ టీచర్స్ గురించి మునిసిపల్ శాఖామంత్రిగారికి కన్వే చేయండి.

شری ابراہیم بن عبداللہ مسقطی :- کم سے کم اٹھ کر جواب دینا چاہیے ۔

శ్రీ కె. రంగారావు:– గౌరవసభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత మినిస్టర్‌గారికి తెలియజేస్తానని, ఇందాకే చెప్పాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మేము జీరో అవర్‌లో ప్రధానమయిన అంశాల్ని లేవనెత్తుతున్నాము. నోట్ చేసుకొని పరిష్కారానికి తోడ్పడుతారని ఆశిస్తున్నాము. కొంత మందికి మాట్లాడడానికి చాలా సమయం దొరుకుతుంది. సందర్భాన్నిబట్టి కొందరికి తక్కువ సమయం దొరుకుతుంది. ఉపముఖ్యమంత్రిగారు కూడా నోట్ చేసుకుంటాను అనే జాబితాలో చేరినందుకు మాకు చాలా సంతోషం. తమ ద్వారా ఉప ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేది ఏమంటే నాలుగు సంవత్సరాల 9 మాసాలు ఈ ప్రభుత్వ పరిపాలన అయింది. కానీ నాకొక అనుమానం వస్తోంది. అసలు ఈ ప్రభుత్వం పరిపాలన చేసిందా లేదా అనే అంశాన్ని వారు తేల్చాలి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 5 సంవత్సరాల క్రితం కరీమ్‌నగర్ జిల్లాలో బీర్‌పూర్ అనే గ్రామంలో నక్సలైట్లు పేల్చిన మందుపాతరలో ఒక జీపు పేలి అందులోని వారంతా మహిళాలతోసహా చనిపోయారు. జీపు తునాతునకలయింది అప్పుడు ప్రభుత్వం వారు ఆ దుర్ఘటనలో చనిపోయిన వారి పిల్లలు ఏడుగురు అనాధలను గుర్తించి వారిని చదివించాలనీ, స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని జి.వో. ఇచ్చింది. రాష్ట్ర శాసనసభలో ప్రస్తావన వచ్చింది. అప్పటినుండి ఇప్పటికి 4 సంవత్సరాల 8 మాసాలు అయినట్లే ఆ పిల్లలు కూడా పెరుగుతున్నారు. కానీ ఆ ఫైల్ అలాగే ఉంది. ఎన్ని సంవత్సరాలు గడిచినా కాలేదు. ఆ స్కాలర్‌షిప్స్ ఎవరు ఇవ్వాలి? ఉప ముఖ్యమంత్రిగారికి హోమ్ పోర్ట్‌ఫోలియో ఉంది కాబట్టి మనవిచేస్తున్నాను. స్కూల్ ఎడ్యుకేషన్ వారు ఇవ్వాలా? ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారు ఇవ్వాలా? సోషల్ వెల్‌ఫేర్‌వారు ఇవ్వాలా, లేకపోతే ప్రత్యేకమయిన విభాగం అని సి.ఎం.గారు ఇవ్వాలనే సంశయం మీద నాలుగున్నర సంవత్సరాలు గడిచిపోయింది. కలెక్టర్‌గారు ఈ పిల్లలకు స్కాలర్‌షిప్స్ ఫిక్సప్ చేస్తూ రు. 700, రు. 900 ఇస్తే వారి జీవితం గడిచిపోతుందని ప్రభుత్వానికి వ్రాయడం, అక్కడ మళ్లీ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌వారు ఏ డిపార్ట్‌మెంట్‌కి ఇవ్వాలనే దానితో అలాగే తొక్కిపెట్టారు. స్కూల్ ఎడ్యుకేషన్‌వారు స్కాలర్‌షిప్ ఇవ్వాలి కాబట్టి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆ ఫైల్ డీల్ చేసేవారు కానీ ఇంతలో ఆ పిల్లవాడు 10వ తరగతి పాసయి 11వ తరగతికి వెళ్లిపోతున్నాడు. అప్పుడు స్కూల్ ఎడ్యుకేషన్ వారు ఇది తమకు సంబంధం లేదని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్‌కి వెళ్లాలని, తాము డీల్ చేయమని అంటున్నారు. ఇటువంటి హాస్యాస్పదమయిన పరిస్థితి ఉంది అడ్మినిస్ట్రేషన్‌లో, తమ ద్వారా నేను మనవి చేసేదేమంటే, ఆ అనాధలను ఆదుకొమ్మనమని, వెంటనే స్పష్టమయిన ప్రకటన చేయించి స్కాలర్‌షిప్స్ ఎక్కడ నుండయినా ఇవ్వమని కోరుతున్నాను. 5 సంవత్సరాల స్కాలర్‌షిప్స్‌తో బాటు భవిష్యత్తులో వారికి బాసటగా నిలిచేటట్లు ప్రకటన ఇస్తే ప్రభుత్వం ఉందని

అనుకుంటాము లేకపోతే పరిపాలన లేదని అనుకుంటాము, కనీసం దీనికయినా స్పందించ మని కోరుతున్నాను · చెప్పకపోతే పరిపాలన లేదన్నట్లు భావించడం తప్ప మరొకటి లేదు ·

ఛైర్మన్:- ఐయామ్ వెరీ సారి · మినిస్టర్స్ సభలో లేరు ·

శ్రీ సిహెచ్ · విద్యాసాగరరావు:- శాసనసభలో మాధవరెడ్డిగారు హోమ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు హామీ ఇవ్వడం అయింది · ఆ హామీ ఎన్ని సంవత్సరాలైనా అమలు కాకపోతే ఎలా? మేము ఎన్నో సంవత్సరాల నుండి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నాము · సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి వెళుతున్నాము · ఎవ్వరూ రెస్పాన్సిబిలిటీ తీసుకోవడానికి సిద్ధంగా లేరు · ఎవరు స్కాలర్‌షిప్ ఇవ్వాలనేది నిర్ణయించలేకపోతున్నారు ·

ఛైర్మన్:- ఇంతకు ముందుదాని మీద రెస్పాన్స్‌లేదని అదంతా వర్క్‌వుట్ చేసి విద్యాసాగరరావుగారు చెబుతున్నారు · వారు దాదాపు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను జీరో అవర్‌లో రైజ్ చేశారు · దానికి స్పందించి మంత్రిగారు యాక్షన్ తీసుకుంటామని పరిష్కరిస్తామని చెబితే సంతోషంగా ఉంటుంది · నేను కామెంట్ చేసేదేమంటే, కన్సర్న్డ్ మినిష్టర్స్ హౌజ్‌లో ఉండి కొంచెం రెస్పాన్స్ అయితే బాగుంటుంది · ఏ ఒక్క మినిస్టర్నో నేను నోట్ చేసుకోమని చెబితే అది బాగుండదు · I am very sorry to say that the Ministers are not present in the House.

శ్రీ కె · రంగారావు:- ఇది మానవతా దృక్పథంతో ఆలోచించవలసిన అవసరం · వారు రైజ్ చేశారు · నేను నోట్ చేసుకున్నాను · తప్పకుండా దీనిని పరిశీలించి ఆ పిల్లలకు న్యాయం చేయడానికి తగు ప్రయత్నం చేస్తాను ·

ఛైర్మన్:- వెరీ గుడ్ ·

Sri Mohd. Virasat Rasool Khan:- Sir, since 11 A.M. I have been waiting for my chance. Thank you for giving me the chance now. I request the Minister for Higher Education who is present here and the Minister for Secondary Education will never be present in the House. We are reading a number of matter in the Press. It is a very very important matter concerning thousand and thousands of school-going children. I am not criticising the Congress Government. It is not my personal problem. It is a question of thousands and thousands of school-going children. Kindly give me some patient hearing. We have been reading in the newspapers and hearing from Radio and T.V. stating that the Government is taking lot of steps to

eradicate illiteracy. They say education for all and everybody should be literate. In the S.S.C. examination lakhs of students have passed. Only those who have secured first division are getting admission in Junior Colleges. The students who have secured second class and third class and passed compartmentally are not getting admission. They are not getting admission in Government aided colleges. So, I request the Government to immediately announce increasing of seats so that the students can get admission. Whether the Government is thinking of increasing seats, the Minister present here may announce in the House.

శ్రీ ఎ. ధర్మారావు:- ఎస్.ఎస్.సి.లో ఒక గ్రేస్ మార్కు ఇచ్చిన తరువాత తొమ్మిది వేల మంది విద్యార్థులు అదనంగా ఉత్తీర్ణులైనారు. అందువల్ల ఇంటర్‌మీడియట్‌లో సీట్స్‌కి మొదటి కంటే కొంచెము ఎక్కువ వత్తిడి అయినది. మంచి కాలేజీలో జాయిన్ కావాలన్న చోట వత్తిడి ఎక్కువగా ఉంది, కొన్ని కాలేజీలలో ఇంకా ఖాళీలు ఉన్నాయి. మొత్తము మీద సీట్స్‌కి ఇబ్బంది పడే వారు అక్కడ ఇక్కడ కొద్దిగా ఉండవచ్చు కాబట్టి ఆ ఇబ్బందిని తీర్చడానికి గాను ప్రభుత్వం మొత్తము మీద 110 విద్యార్థులను మించకుండా ప్రతి ఇంటర్‌మీడియట్ సెక్షన్‌లో తీసుకోవడానికి అవకాశం ఇస్తున్నది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్న చోట మాత్రమే.

Sri Mohd. Virasat Rasool Khan:- In the entire twin cities there are only two Urdu-medium Junior Colleges - One is Mahaboobia and the other is Hussaini Alam degree college. I have requested Dr. P.V. Ranga Rao to increase the sections and till now he has not increased the sections. The Vice Chancellor of Osmania University has visited Hussaini Alam degree college and he assured the students that he will increase the sections and post the teachers. Till now nothing has been done. Sir, in private colleges, unaided colleges, aided colleges and Government colleges they should be provided with seats.

Sri A. Dharma Rao:- In all the intermediate colleges, junior colleges 110 ... వరకు సెక్షన్స్‌లో అడ్మిట్ చేసుకోవడానికి Wherever there is accommodation in private, aided and un-aided colleges they will be provided seats.

Sri Mohd. Virasat Rasool Khan:- Thank you very much.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, ప్రస్తుతం విద్యాశాఖమంత్రిగారు ఇక్కడ లేరు, వారు ఉన్నా మాకు ఈ సమస్యపై మూడు సంవత్సరాలుగా ఒకే సమాధానం చెపుతున్నారు, మీరు చక్కగా మెన్షన్ చేశారు కనీసం మంత్రులందరూ ఈ సభలో ఉంటే ప్రజా సమస్యలను గురించి ఆలోచన చేయడానికి అందరకు అవగాహన ఉంటుంది కనీసం ఈ నాలుగైదు రోజులైనా మంత్రులందరు ఉంటే బాగుంటుంది ముఖ్యంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు లేక ఎన్నో పాఠశాలలు మూతపడి ఉన్నాయి. తెరచిన పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు లేరు, రాష్ట్రంలో 30 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గత మూడు సంవత్సరాలుగా ఈ శాసనసభ ద్వారా చెప్పడానికి ప్రయత్నం చేశాము. రాష్ట్రంలో మూడు వేల మంది క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారు. వారి సమస్య పరిష్కారం చేయడానికి డి.ఎస్.సి. జరిపి పోస్టులను భర్తీ చేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇప్పటికైనా సరైన శ్రద్ధ తీసుకొని పోస్టులను భర్తీ చేసి భావి భారత పౌరులను తయారు చేయాలి. వయోజన విద్యా మొదలైన కార్యక్రమాలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఈ పోస్టులను వెంటనే భర్తీ చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. శ్రీ పి.వి. రంగారావుగారికి పిల్లలు లేరు, ఆ పిల్లల బాధ వారికి తెలియదు, ఆ పిల్లలు చదువు లేకపోతే ఎట్లా బ్రతుకుతారు, అన్న అవగాహన లేదు. సభలో లేని మంత్రిగారిని మీరైనా మందలించి ఈ విద్యా సంవత్సరమైనా సరిగా జరిగేట్లు చూస్తారని భావిస్తున్నాను. ఉన్నత విద్యాశాఖ మంత్రిగార్కి, ఉప ముఖ్యమంత్రిగార్కి తెలుసు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలలో పేద పిల్లలు పడే బాధలు, స్కూల్స్ మూసి వేసే పరిస్థితి ఉంది. కాబట్టి ఉప ముఖ్యమంత్రిగారు మీరైనా మీ అధికారం ఉపయోగించి ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు.- ప్రాథమిక విద్యాశాఖామంత్రిగారికి ఈ విషయాన్ని విన్నవిస్తాను. వారికి పిల్లలు లేకపోబట్టే ఈ కష్టాలు తెలియవన్నారు. అది కరెక్టు కాదు అధ్యక్షా. స్కూల్లో చదువుకొంటున్న అందరూ ఆయన పిల్లలనే భావించి శ్రద్ధాశక్తులతో చూస్తున్నారు.

శ్రీ జె.కె. రెడ్డి:- ఆ భావనే ఉంటే విద్యకి ఈ గతి పట్టేది కాదు, దయచేసి ముఖ్యమంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు చర్చించుకొని ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, నేను వేసే ప్రశ్న వైద్యశాఖ మంత్రిగార్కి మరియు ముఖ్యమంత్రిగార్కి సంబంధించినది. ఎం.బి.బి.ఎస్. చదువుకొన్న విద్యార్థులకు పోస్టు గ్రాడ్యుయేషన్ కోసం ఒక ఎన్‌ట్రెన్స్ పరీక్ష పూర్వం పెట్టారు, ఆ ఎన్‌ట్రెన్స్‌లో అనేక అవకతవకలు జరిగినాయని కొందరు విద్యార్థులు కోర్టుకు వెళ్లారు. కొంతమంది అడ్మిట్

అయినారు. కోర్టులో నుంచి మొత్తము పరిస్థితి అంతా లిటిగేషన్‌లో పడినది. ఒక జడ్జి ఒక తీర్పు ఇస్తే ఇంకో జడ్జి ఇంకో తీర్పు ఇస్తాడు, ఈ పరస్పర విరుద్ధమైన తీర్పులతో జరుగుతున్నది. ఆ ఎన్‌ట్రెన్స్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు న్యాయం జరగడం లేదు కొత్త ఎన్‌ట్రెన్స్ పరీక్ష నిర్వహించడం లేదు. సంవత్సరానికి రెండు పర్యాయాలు ఈ ఎన్‌ట్రెన్స్ పరీక్ష నిర్వహించాలి కానీ, ఒకటిన్నర ఏడాది గడిచినా మరల ఎన్‌ట్రెన్స్ తేదీని ప్రకటించలేదు, ఈ విధంగా విద్యార్థుల జీవితంతో చెలగాటమాడుతూ ఎంత కాలం ఉంటారు. ఈ విషయాన్ని గతంలో రెండుమార్లు, ఈ శాసనసభలో ప్రస్తావించాను, పోనీ, ఆ జరిగిన ఎన్‌ట్రెన్స్ పరీక్షతో నిమిత్తం లేకుండా ఆ కోర్టుతీర్పు లిటిగేషన్‌తో నిమిత్తం లేకుండా, ఏ తప్పులతో ఆ పరీక్ష జరిపినప్పటికైనా వైద్యం యొక్క గౌరవాన్ని భంగం కలిగించేటటువంటి అప్రతిష్టకరమైన పద్ధతిలో పరీక్షలు నడిపినప్పటికీ, ఇంతవరకు దానిని ఫైనలైజ్ చేసి కనీసం ఇమ్మీడియట్‌గా సంవత్సరానికి రెండు మార్లు ఎంట్రెన్స్ పరీక్ష పెట్టకుండా ఆపడం మంచిది కాదు వెంటనే ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ తేదీలను ప్రకటించండి. ఆ విషయంలో నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదు.

ఛైర్మన్:- ఉప ముఖ్యమంత్రిగారు నోట్ చేసుకోండి.

శ్రీ ఎం. ఓంకార్:- హెల్త్ యూనివర్శిటీ చేసిన పొరపాటుకి ... అసలు హెల్త్ యూనివర్సిటీ ఎటువంటి పరిస్థితికి వచ్చిందంటే విద్యార్థులను నాశనం చేసే పరిస్థితికి వచ్చింది. ఈ యూనివర్సిటీ ఏదో ఉద్ధరిస్తుంది కదా అని మనం పెట్టుకొంటే, స్వార్థ రాజకీయాలు అందులో శ్రీ లింగం సూర్యనారాయణ పుణ్యమా అంటూ ఇంత వరకూ మనం అనుభవిస్తున్నాం. ఇంకా ఎంత కాలం అనుభవించాలో అర్థం కావడం లేదు, దయచేసి దీని విషయం ఏమి చేస్తారో హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- హామీ అంటే ముఖ్యమంత్రి ....

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, వైద్యశాఖ మంత్రిగారు ఇద్దరు కలిసి తీసుకోవలసిన డెసిషన్ ఇది.

శ్రీ కె. రంగారావు:- అధ్యక్షా, నేను నోట్ చేసుకొన్నాను, వారి ఆందోళన, వారి అభిప్రాయాన్ని ముఖ్యమంత్రిగారికి, ఆరోగ్య శాఖ మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్:- మీ చొరవ మూలంగా డెప్యూటీ ముఖ్యమంత్రిగారు ఆ మాట అన్నందుకు ధన్యవాదాలు సార్.

ఛైర్మన్:- ఇప్పుడు వారు నోట్ చేసుకున్నారు. టీ కొరకు 10 నిమిషాలు బ్రేక్ యిస్తున్నాను.

(టీ కొరకు సభ 10 నిమిషములు 12.30 గంటలకు వాయిదా వేయబడినది.)

(సభ తిరిగి 12.45 నిముషములకు సమావేశమైనది)

(గౌరవనీయులైన స్పీకర్‌గారు అధ్యక్ష స్థానం వహించినారు)

Mr. Speaker:- Minister for Power, on behalf of the Minister for Mining and Small Scale Industries

(Interruptions)

We have decided in the B.A.C. that after 12.30 P.M. మీ లీడర్సు చెప్పాలి కాని మీరు ఇష్టంవచ్చినట్లు మాట్లాడవల్సిన అవసరం లేదు.

(అంతరాయం)

బిఎసిలో మీ లీడర్సు చెప్పిన ప్రకారం నడుస్తుంది. You cannot say. Notices under Rule 304 are postponed to tomorrow. I am not going to hear unless you all resume your seats. Please all of you resume your seats. నేను అనేది 12.30 తరువాత బిల్సు తీసుకొంటే బాగుంటుంది లేకపోతే సాయంత్రం కూర్చోవలసి వస్తుంది. నేను చెప్పేది వినండి.

(అంతరాయం)

deemed to be answered అని అనాలి. కాని నేను అనలేదు. I have already postponed for tomorrow. It is posted for tomorrow.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, బిఎసిలో మీరు చెప్పినట్లే క్లోజ్ చేయమన్నారు మేము ఒప్పుకోలేదు. మీరు ఉదయం ఎజండా చేసుకొంటే బిల్సు ఉంటే సాయంత్రం తీసుకొందామని మేము అపీలు చేశాము అది జరిగితే, కాని 4 రోజుల్లో మేము 4 ఇస్యూలు రైజ్ చేయకుంటే ....

మిస్టర్ స్పీకర్:- మీరు జీరో అవర్లో 55 నిముషాలు తీసుకొని, 12.30 తరువాత మిగతా వాళ్ళు 12.30 తరువాత డిస్క్రిషన్ ఆఫ్ ది స్పీకర్ అన్నారు అది గుర్తుంచుకొని చేశాను. 304 సమాచారం ఇమిడియట్‌గా అందలేదు అందుకే పోస్టుపోను చేశాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, సమాచారం తెప్పించండి మీరు.

మిస్టర్ స్పీకర్:- It is not necessary రేపు పోస్టుపోను చేశానని చెబుతున్నాను. నాకు డిస్క్రిప్షన్ ఇచ్చినారు. మీరు అట్లా పట్టుబడితే లాభంలేదు.

Mr. Speaker:- It is posted for tomorrow.

12.50 మ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నోటు కూడా ఇవ్వలేదు. దీనినిబట్టి చూస్తే గవర్నమెంటు ఈజ్ నాట్ ప్రిపేర్డు. మీరు గవర్నమెంటును పులప్ చేయండి.

Mr. Speaker:- It is posted for tomorrow.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఒక మాట. శ్రీ చంద్రబాబునాయుడుగారికి కూడా అనుభవం ఉంది. 304కు నోటు ఇవ్వడం ఏమిటి? 304కు ఎప్పుడు నోటు ఇవ్వరు. మీరు రికార్డు చూడండి. నోటు ఇచ్చే సాంప్రదాయం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- 304కు ఆన్సరు ఇస్తారు.

శ్రీ కె. రోశయ్య:- 304కు నోటు ఇవ్వలేదని అంటే నోటు ఇచ్చే సాంప్రదాయం లేదని మనవిచేస్తున్నాను.

(ఇంటర్రప్షన్సు)

మిస్టర్ స్పీకర్:- మీరు కోఆపరేట్ చేస్తే చేయండి లేకపోతే ఎడ్జర్నుచేసి పోవడానికి నాకేమీ అభ్యంతరం లేదు. మిగిలిన మెంబర్సు మీద మీకు ప్రేమ లేదు.

(ఇంటర్రప్షన్సు)

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, 1982 నుంచి స్ట్రిక్టుగా బ్యాక్‌లాగ్ లేకుండా అమలు జరపమని ఉంది 1982 నుంచి ఎంతోకొంత బ్యాక్‌లాగ్ ఉంటూ వచ్చింది. 1982 నుంచి 13 యూనివర్శిటీలలో టీచింగు స్టాఫ్, నాన్‌టీచింగు స్టాఫ్‌కు సంబంధించినటువంటి బ్యాక్‌లాగ్ గురించి రాత్రి 6 గంటలకు నాకు నోటీసు ఇచ్చి 12 గంటలకు ఆ ఇన్ఫర్మేషను తెప్పించాలంటే ఎట్లాగ సాధ్యం? Whether it falls under Rules 304 at all....

(Interruptions)

1982 నుంచి ఉన్నటువంటి మాటరు 304 ఎట్లాగండి ఇమ్మీడియట్‌గా, అర్జెంటుగా ఎరైజ్ అయ్యే విషయం అయితే 304. 1982 నుంచి ఎన్నిసార్లు అసెంబ్లీ మీట్ కాలేదు?

(ఇంటర్రప్షన్సు)

మిస్టర్ స్పీకర్:- రేపు వస్తుందని అంటే ఊరుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఏమి చేసారు? రెండూ పోస్టుపోన్ చేసారా?

మిస్టర్ స్పీకర్:- రేపు పోస్టు చేస్తాను.

(ఇంటర్రప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రేపు అయినా సమాధానం తెప్పిస్తారా?

(ఇంటర్రప్షన్స్)

Mr. Speaker:- Tomorrow it is posted. ఏ ఆన్సరు ఉంటే ఆ ఆన్సరు ఇస్తారు.

శ్రీ ఎ. ధర్మారావు:- ఎల్లుండికి అయితే తెప్పిస్తాను, రేపు అయితే కష్టం. 12 సంవత్సరాలనుంచి అంటే ఎక్కడ అవుతుంది?

(ఇంటర్రప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నరసింహులుగారూ - మీరు కూర్చోండి. ఒక మాట వినండి. మీరు ఈ పద్ధతి పెట్టి శాసనసభ గౌరవాన్ని మంట కలుపుతున్నారు. మీరు ఎందుకు నిలబడుతున్నారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు ఇన్ఫర్మేషను తెప్పించేసరకు సభను వాయిదా వేయండి.

మిస్టర్ స్పీకర్:- రేపు సమాధానం లేదని మంత్రిగారు అంటే ఎల్లుండి అయినా వేస్తాను కాని ఈ సెషనులోనుంచి తీసివేస్తాను అనలేదు.

(ఇంటర్రప్షన్స్)

మీరు వినండి. ఎల్లుండని మినిస్టరుగారు అడిగారు. Whatever answer you get, you give.

శ్రీ ఎమ్. నరసింహులు:- ఎల్లుండి అంటే ఎట్లాగ?

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, వాట్ ఎవర్ ది అన్సరు అని అంటే ఎట్లాగ? మేము కరెక్టు అన్సరు ఇవ్వాలి. Government is very much interested in giving the answer, that too correct answer. మాకు రాత్రి 6 గంటలకు నోటీసు ఇచ్చి ....

(ఇంటర్రప్షన్సు)

ఈ సబ్జక్టు షార్టు నోటీసు క్వశ్చన్ క్రింద డిస్కషను చేయవలసింది తప్ప 304 క్రింద అడ్మిట్ చేయవలసినది కాదు. అయినప్పటికీ తమరు అడ్మిట్ చేసారు కనుక నేను ఫుల్ ఇన్ఫర్మేషను తెప్పించి సభ ముందు పెడతాను. దానికి రెండు రోజులు అయినా టైమ్ కావాలి. 13 యూనివర్సిటీల నుంచి 12 సంవత్సరాలలో జరిగిన అన్ని అప్పాయింటుమెంట్సుకు సంబంధించినటువంటి ఇన్ఫర్మేషను తెప్పించాలంటే 24 గంటలలో సాధ్యం కాదు, కనీసం 48 గంటలు అయినా కావాలి. Atleast 48 hours time is required. Please post it today after tomorrow. I will get perfect answer by that time.

(ఇంటర్రప్షన్సు)

శ్రీ ఎమ్. నరసింహులు:- అధ్యక్షా, క్లారిఫికేషను.

మిస్టర్ స్పీకర్:- నాకు రేపు రాదు ఎల్లుండ అని అన్నారు. ఏమి చెబుతారో చెప్ప నీయండి.

శ్రీ చి. నాగేశ్వరరావు.- అధ్యక్షా, మేము హౌసును నడిపించాలని బిఎసిలో ఎట్లాగ బాధ్యత తీసుకున్నామో అలాగే ఇప్పుడు కూడా బాధ్యత తీసుకొని చెబుతున్నాము. ఖచ్చితంగా నడిపించడానికే సిద్ధంగా ఉన్నాము. మేము 1982 నుంచి అని అనలేదు మేము ఇచ్చిన నోటీసులో. ఒకవేళ అప్పటినుంచి మంత్రిగారు సబ్మిట్ చేస్తానని అంటే అభ్యంతరం లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- అప్పటినుంచి స్ట్రిక్టుగా అమలు జరపాలి. అప్పటినుంచి ఎక్యుమ్యులేట్ అయి ఉంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకేమీ అభ్యంతరం లేదు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ వారు హంగర్ స్ట్రయికులో కూర్చున్నారు. మేము కోరేది - ఈ గవర్నమెంటు వచ్చిన తరువాత లేకపోతే 1992 నుంచి ఇమ్మని అంటున్నాము. 12 గంటలలో ఎక్కడి నుంచి అయినా ఇన్ఫర్మేషను తెప్పించుకోవచ్చు. మంత్రిగారి ఇబ్బందులు గుర్తు ఉంచుకొని అడుగుతున్నాము. లాస్టు ఇయర్ నుంచి బ్యాక్‌లాగ్ నిమిత్తం అడ్వర్‌టైజ్‌మెంట్స్

ఏమి చేసారు? మాకు వెనుకటిది అవసరం లేదు. Irregularities were committed in certain Universities, especially Osmania, Venkateshwara, Andhra and Telugu University. 4 యూనివర్శిటీలది చెప్పండి, 12 యూనివర్సిటీస్ అవసరం లేదు. మేము వెనుకకుపోవడం లేదు. మీరు కావాలని అంటే తెప్పించండి. మాకేమీ అభ్యంతరం లేదు. లాస్ట్ ఇయర్ నుంచి ఇప్పటివరకు బ్యాక్‌లాగ్ ఏమి ఉందో చెబితే దానిలో మాకున్నటువంటి ఇన్ఫర్మేషను చెబుతాము. ఈవేళ ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసరు హంగర్ స్ట్రయికులో ఉన్నారు, లాఠీఛార్జ్ జరిగింది. ఆ 4 యూనివర్సిటీలలో ఒక సంవత్సరం, ఒకటిన్నర సంవత్సరాలనుంచి ఇన్ఫర్మేషను ఇవ్వండి, వెనుకకు పోవద్దు, మీరు ప్రభుత్వంలోకి వచ్చినప్పటినుంచి బిగిన్ చేయండి. గతంలో ఎవరైనా పొరపాటు చేస్తే వారిని పనిష్ చేయండి. రేపు మీకు టిస్యూ వస్తున్నది. ఆ టిస్యూలో బ్యాక్‌లాగ్ ఉందని మేము ప్రూవ్ చేస్తాము. Let us have it tomorrow. 12 గంటల లోపల వారు ఏది కావలిస్తే అది తెప్పించుకొనడానికి కావలసినటువంటి సైంటిఫిక్ టెక్నలాజికల్ రెవల్యూషన్సు ఉంది. మీ ఆదేశాన్ని అనుసరించి నెక్స్ట్ ఐటంకు ప్రొసీడ్ అవుదాము. శ్రీ రోశయ్యగారి మాట కూడా నిలబెడతాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఇప్పుడు నేను దానిని బలపరుస్తూ 1992 నుంచి ఇమ్మని అంటున్నాను. ఎందుకంటే 1992లో ఒక మీటింగు రిజిస్ట్రార్సుతో, గవర్నమెంటు సెక్రటరీతో జరిగింది. ఆ సందర్భంలో కొన్ని గైడ్‌లైన్సు రూపొందించు కున్నారు. దానికి అనుగుణ్యంగా ఉన్నాయి కనుక వారి గవర్నమెంటు వచ్చిన దగ్గర నుంచి 1992 నుంచి ఇమ్మని నేను కోరుతున్నాను. 12 సంవత్సరాలనుంచి కోరలేదు. మేము ఇచ్చిన నోటీసులో 12 సంవత్సరాలు అని లేదు.

మిస్టర్ స్పీకర్:- నెక్స్ట్ బిల్సు.

(ఇంటరప్షన్సు)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రాష్ట్రంలో హెల్తు గైడ్సును 1-10-93 నుంచి రద్దు చేస్తూ ప్రభుత్వం ఒక జి.వో. జారీ చేసింది. తమిళనాడు, కేరళ, జమ్మూ కాశ్మీరులలో తప్ప భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో సెంట్రల్ గవర్నమెంటుయొక్క ఫండ్సుతో హెల్తు గైడ్సు అని ఫంక్షను అవుతున్నాయి రూరల్ ఏరియాలలో, ఈ హెల్తు గైడ్సు గతంలో మందులకు నిధులు ఇచ్చేవారు. అటువంటి మందులు ఇవ్వడం ఆపివేసారు. వారు సలహా ఇవ్వడంవరకే ఉంది. వారికి ట్రయినింగు ఇచ్చి సలహాలు ఇచ్చే విధానం కూడా మార్చి మనిషికి 50 రూపాయలు ఇచ్చే వేతనం మీరు రద్దు చేసారు. అది మంచి పద్ధతి కాదు. వాటిని రివైవ్ చేయాలని వారు ఒక రిప్రజంటేషను ఇచ్చారు. దానిని తమకు పంపిస్తున్నాను. దానిని కన్సిడర్ చేయవలసిందిగా ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. వెంటనే ఇస్తే రూరల్ ఏరియాలలో ఎయిడ్ ఇచ్చే అవకాశం వారి ద్వారా ఉంటుంది. హాస్పిటల్సుకు వెళ్ళాలంటే కష్టం. కనుక అది ఆలోచన చేయవలసిందిగా కోరు తున్నాను.

(ఆ పిటీషనును స్పీకరుగారికి అందజేసిరి)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, హైస్కూల్సులో పని చేసే వృత్తి విద్యా టీచర్సు 600 రూపాయలకే 1984 నుంచి పని చేస్తున్నారు. వారు 10 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. విద్యాశాఖమంత్రిగారు వారిని పర్మనెంటు చేస్తామని, రెగ్యులర్జైజు చేస్తామని అన్నారు. 600- రూపాయలకు వారు ఫుల్ టైం పని చేస్తున్నారు. వారు ఒక పిటీషను ఇచ్చారు. అది తమకు పంపిస్తున్నాను. అది మంత్రిగారు కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

(ఆ పిటీషనును స్పీకరుగారికి అందజేసిరి)

**GOVERNMENT BILLS**

1. The Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1993. (L.A. Bill NO. 28 of 1993)

Sri S. Chandrasekhar (Deputising the Minister for Mining and Small Scale Industries):- Sir, I beg to move:

"That the Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1993 be taken into consideration.

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That the Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1993 be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considerated.

<u>Clauses 2 & 3</u>

Mr. Speaker:- There are no amendments to clauses 2 and 3. Now the question is:

"That clauses 2 and 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 and 3 were added to the Bill.

## Clause - 1

Sri S. Chandrasekhar:- Sir, I beg to move:

"That in sub-clause (1) of Clause 1 for '1993' substitute '1994'.

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That in sub-clause (1) of Clause 1, for '1993' substitute '1994."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Speaker:- Now the question is:

"That clause 1, as amended, do stand part of the Bill.

(Pause)

The motion was adopted and clause 1, as amended, was added to the Bill.

## Enacting Formula

Sri S. Chandrasekhar:- Sir, I beg to move:

"That in the Enacting Formula, for 'Forty fourth year' substitute 'Forty fifth year.

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That in the Enacting Formula, for 'Forty fourth Year', substitute 'Forty fifth year".

(Pause)

The motion was adopted and the amendment was carried.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ బిల్లు ఎజెండాలో లేదు·

మిస్టర్ స్పీకర్:– ఉంది· మీరు ఈ డిస్కషనులో పాల్గొనేట్లు లేరు, వేరే హడావిడిలో ఉన్నారు·

శ్రీ ఎస్· చంద్రశేఖర్:– అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు, ఇది పార్టనర్‌షిప్‌కు సంబంధించిన బిల్లు· రిజిస్ట్రేషన్సులో ఫీజు ఎన్‌హాన్సుమెంటు చేయడం జరిగింది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఎజెండాలో ఉన్న బిల్లు కాకుండా ఇంకొకటి తీసుకుంటే ఎలాగ?

మిస్టర్ స్పీకర్:– ఎజెండాలో ఉన్నదే· అది ఎలక్ట్రిసిటీ బిల్లుకు సంబంధించింది కాదు· మీరు ఎజెండా చూడటం లేదు·

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, తమ ద్వారా శ్రీ వెంకటేశ్వరరావుగారికి మనవి చేస్తున్నాను· వెంకటేశ్వరరావుగారూ – దయచేసి ఒకసారి చూడండి· పేజి 2లో 6వ క్లాజు క్రింద గవర్నమెంటు బిల్సు అని ఇండియన్ పార్టనర్‌షిప్ (ఆంధ్రప్రదేశ్ అమెండుమెంటు) బిల్లు 1993, ఎల్·ఎ·బిల్లు నెం· 28 ఆఫ్ 93 అని ఉంది· చూడండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మీరు మాట్లాడనియకపోతే ఎలాగ? ఆ బిల్లు మీద మాట్లాడే అవకాశం ఇవ్వాలి కదా·

శ్రీ కె· రోశయ్య:– ఎజెండాలో సర్క్యులేట్ చేసి ఆ బిల్లు టేకప్ చేసారు· స్పీకరుగారు పదే పదే చెప్పారు· నేను ఈ బిల్లు తీసుకొంటున్నాను కన్సిడరేషనుకు అని· ఎవరు మాట్లాడతారు అని అడిగారు· మనమందరం వేరే ఆలోచనలో ఉండి దానిని గురించి పట్టించుకోలేదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– వేరే ఆలోచనలో లేము, ఇక్కడ వింటున్నాము· ఇక్కడ గోల జరుగుతున్నది· ఇప్పుడైనా మాట్లాడనియండి·

మిస్టర్ స్పీకర్:- బిల్లు పాస్ అయ్యేముందు మాట్లాడండి.

Mr. Speaker:- Now the question is:

"That the Enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

Mr. Speaker:- I shall now request the Minister to move the motion for passing the Bill.

Sri S. Chandrasekhar:- Sir, I beg to move:

"That the Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1993 be passed.

Mr. Speaker:- Motion moved.

శ్రీ కె. విద్యాధరరావు.- గవర్నమెంటుకు తొందరగా బిల్సు పాస్ చేసుకోవాలనే ఉద్దేశం ఉన్నట్లు ఉంది.

శ్రీ కె. రోశయ్య.- గవర్నమెంటుకు సంబంధించినంతవరకు ఏ బిల్లును చర్చ లేకుండా నెట్టుకు వెళ్లాలనే భావన లేదు. మీకు కష్టం కలిగించడం ఇష్టం లేదు కాని స్పీకరుగారు ఒకటికి రెండుసార్లు బిల్లు మీద మీరు ఎవర్నైనా మాట్లాడతారా, మీకు ఆసక్తి ఉందా అని అంటే మీరు వేరే రిప్రజంటేషన్సు ఇచ్చే ఆలోచనలో ఉన్నారు, మిగిలిన సభ్యులు పట్టించుకోలేదు. అంతేతప్ప గవర్నమెంటు వైపు నుంచి నెట్టుకొని పోవాలి, మీరు చర్చించకూడదు అనేది కాదు. ఏ బిల్లు మీద అయినా మీ అమూల్యమైన సలహాలు మేము కోరుతున్నాము, మెరుగుపరచుకొనడానికి ప్రయత్నం చేద్దాము. మాకు ఏ రకమైన అభ్యంతరం లేదు. కాని నిబంధనల ప్రకారం క్లాజులు ఓటింగుకు పెట్టి అంతా అయిపోయిన తరువాత - ఇప్పటికి మీరు ఏమైనా సలహాలు చెబితే చెప్పండి, మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, వివరణ అడుగుతున్నాను. ఈ బిల్లులో ఫీజు పెంచుతామని అన్నారు. పెంచితే ఎంత ఆదాయం వస్తుందనేది చెప్పవలసిన అవసరం ఉంది. ఫైనాన్షియల్ స్టేట్‌మెంటులో అది చెప్పలేదు. అది చెప్పమనండి.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. దీనివల్ల 20 లక్షల రూపాయలు మాత్రమే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ బిల్లు పెట్టడానికి ఎంత ఖర్చు అవుతుంది?

(జవాబు లేదు)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- ఆదాయం మూరెడు, ఖర్చు బారెడు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అది సింపుల్ అమెండుమెంటు అనే భావంతోనే తప్ప టెక్నికాలిటీస్‌లోకి పోవద్దు. మీరు ఏమైనా ఇన్ఫర్మేషను కావాలని అంటే మేము ప్యాడ్ చేసే ప్రశ్న లేదు. 20 లక్షల రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చేటటువంటి ఒక చిన్న సవరణ. దీని మీద మనం సమయాన్ని వెచ్చించనక్కర లేదు. నెక్స్ట్ ఏమైనా ఉంటే చర్చిద్దాము.

Mr. Speaker:- Now the question is:

"That the Indian Partnership (Andhra Pradesh Amendment) Bill, 1994 be passed."

The motion was adopted and the Bill was passed.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీ ద్వారా శ్రీ రోశయ్యగారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. వారు రియాక్టు కావాలి. రేపు భువనగిరి డివిజనులో రెవిన్యూ ఆఫీసు ఓపెన్
1.10 చేస్తున్నారని చెబుతున్నారు. రేపు మన హౌసు ఉంది. ఎమ్.ఎల్.ఏ.ల పార్టిసిపేషను
మ. ఉంది. భోనగిరిలో ఆర్.డి.వో, అదే సబ్‌కలక్టర్ ఆఫీసు ఓపెన్ చేయడం పెట్టారు రేపు. ఆ డివిజన్‌లోనే ఉన్నటువంటి యాదగిరిరెడ్డిగారు, నరసింహులుగారు ఇక్కడ హౌస్‌లో ఉన్నారు వారి పేర్లు కూడా వేయలేదు. హౌస్ జరుగుతూ ఉన్నప్పుడు వద్దని అనుకున్నాము. Let us stick to the principle.

శ్రీ ఎమ్ నరసింహులు:- మా పేర్లు వేయలేదు.

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారు చెప్పినటువంటి విషయం - మిత్రులు రామిరెడ్డిగారు లేరు. నెక్స్టు బిల్లు కన్సిడరేషన్‌లోకి తీసుకొనేటప్పుడు, ఈ హౌస్ అడజరన్ అయ్యే లోపల వివరము కనుక్కొని నేను వచ్చి మాట్లాడతాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:- వాయిదా వేయించండి.

మిస్టర్ స్పీకర్:- వాయిదాయే పడుతుంది, ఇంక ఏమి అవుతుంది?

(2) 1994, ఆంధ్రప్రదేశ్ చలన చిత్రముల (క్రమబద్ధీకరణ) సవరణ బిల్లు

Minister for Information and Public Relations (Sri D.Srinivas):- Sir, I beg to move:

"That the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1994 be taken into consideration."

Mr. Speaker:- Motion moved. I hope there may not be any discussion.

శ్రీ డి. శ్రీనివాస్:- ఇది కేవలం బ్లాక్‌మార్కెటింగ్ కంట్రోలు చేయడానికి పెట్టిన బిల్లు. అది కాకుండా గవర్నమెంటు ప్రోగ్రామ్స్ స్క్రీన్ చేయడానికి ప్రతిసారి గవర్నమెంటు ఆఫ్ ఇండియాకి పంపించి సెంట్రల్ ఫిలిమ్ అడ్వయిజరీ బోర్డు పర్మిషన్ తీసుకోవాలంటే ఇబ్బంది కలుగుతోంది కనుక రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఆ అనుమతి లేకుండా చేయడానికి పెట్టినది. ఇది చాలా సింపుల్ బిల్లు. ఇందులో డబ్బుల ఇన్‌వాల్వ్‌మెంట్ ఏమీ లేదు. ఏది ఇన్‌వాల్వ్‌మెంట్ లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- బిల్లును బలపరుస్తూ కొన్ని సూచనలు చెప్పడములో వారికి ఇబ్బంది అయితే మేము బలపరచము, పాస్ చేసుకోండి, మేము పాస చెసుకుంటాము అంటే మేము వెళ్ళిపోతాము.

శ్రీ డి. శ్రీనివాస్:- సెలియంట్ ఫ్యూచర్స్ చెప్పడం తప్పితే - మీకు చెప్పడానికి పూర్తి అధికారం ఉంది. వారు ఏమయినా చెప్పదలచుకుంటే, సూచనలు చేయదలచుకుంటే సూచనలు చెప్పవచ్చు. మేము తప్పకుండా వింటాము. మాకు ఏమీ అభ్యంతరం లేదు

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం):- మంత్రివర్యులు చెప్పినట్లు ఇది చాలా చిన్న బిల్లే కాని ఈ డాక్యుమెంటరీస్, అదే విధంగా న్యూస్ రీల్స్ అనేవి చాలా రోజుల బట్టి ఉన్నాయి. ఇది ఆటోమేటిక్‌గా గవర్నమెంటు డెవలప్‌మెంట్ ఏక్టివిటీ ఉన్నప్పుడు

- గవర్నమెంటు ఏక్టివిటీ ప్రజానీకానికి తెలియజెప్పడానికి అవి తీసి సినిమాలుగా వెయడము అనె ఆనవాయితీ ఎప్పటినుంచో ఉంది. ఏద్నైనా సరే సాధారణముగా ఒక న్యూస్ రీల్ కాని లేకపోతే డాక్యుమెంటరి గాని ఇంతకుముందు సెంట్రల్ ఫిల్మ్ అడ్వయిజరి బోర్డు అనుమతితో వేయడం అనేది ఉంటే ఈవేళ నేరుగా స్టేట్ గవర్నమెంటు ఏద్నైనా ఒక డెవలప్మెంట్ ఏక్టివిటీ, అది ఎడ్యుకేషనల్ లేకపోతే హిస్టారికల్ గాని లేకపోతే ఇంకా ఏదయినా సబ్జక్టు మీద తీసుకొని స్టేట్ గవర్నమెంటు నేరుగా ఈవేల సినిమా వెదాము అనెటటువంటి ఉద్దేశముతో ఈ అమెండుమెంటు తీసుకురావడం జరిగింది. నేను కోరుకునేది ఏమిటంటే స్టేట ఫిల్మ్ డెవలప్మెంటు కార్పొరేషన్ వారు సాధారణముగా ఏదయినా సినిమా తీసేటప్పుడు ఎడ్యుకేషనల్ వాల్యూ కాని లెకపోతె హిస్టారికల్ వాల్యూ గాని లేకపోతే కరంట్ న్యూస్ దృష్టిలో పెట్టుకొని తియవలసిన అవసరం ఉంది. ఎందుకంటె ఈ కార్పొరేషన్ కన్సెప్ట్ చాలా మంది కాన్సెప్టు. ఈ కాన్సెప్టును అనేక సంవత్సరాల నుంచి అభివృద్ధి చేసుకొని ఈవేళ కార్పొరేషన్ సినిమాలు తీయడం కాని ఇంకా ఏదయినా ఏక్టివిటీస్ తీసుకోవడం జరిగేటప్పుడు సాధారణంగా మనము అనుకుంటూ ఉండే స్టాండర్డ్సు లేకపోతే ఈవేళ ఉండేటటువంటి విధానము ఆ ప్రకారంగా ఉండాలని నేను మంత్రిగారికి ఈ సందర్భముగా మనవిచేసుకుంటున్నాను. అందులో ఈ స్టాండర్డ్సు ఇంప్రూవ్ చేసుకోడానికి ఈ కరంట్ ఇన్సిడెంట్స్ ప్రజానీకానికి తెలియ చెప్పడానికి వీలైనంతవరకు ప్రభుత్వం కృతనిశ్చయముతో మంచి కార్యక్రమాలు 20 నిముషాల పాటు ప్రజానీకానికి చూపించాలన్న ఒక సిన్సియారిటీ ప్రభుత్వానికి ఉండాలి. అది తప్పితే ఇదీ కేవలం ఏమవుతుంది అంటె ఏదో ప్రచార సాధనంగా ఒక పార్టీ కార్యక్రమం కొసం ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఈవేళ రోజు ప్రభుత్వాలు చాలావరకు పార్టీ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఈ తరుణములో ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు తీసే సినిమాలు సరిగా ఉండాలంటే ఆ సిన్సియారిటీ ప్రభుత్వానికి ఉండాలి అంటే ఏవయినా గైడ్లైన్స్ ఉండి ఈ డెవలప్మెంట్ ఏక్టివిటీస్, ఎడ్యుకేషనల్ గాని, హిస్టారికల్ గాని కరంట్ ఇన్సిడెంట్స్ను దృష్టిలో పెట్టుకొని ఈ ఫిల్మ్ డెవలప్మెంటు కార్పొరేషన్ సినిమాలు తీస్తుందని మంత్రిగారు హామీ ఇవ్వాలని మనవిచేస్తున్నాను. అదే విధంగా బ్లాక్మార్కెటింగ్ ఆఫ్ టిక్కెట్స్ గురించి ఈ చర్య తీసుకున్నారు, సంతోషం. అయినప్పటికీ కూడా కొన్ని థియేటర్స్ ఈవేళ చెప్పాలంటే కొంతమంది ఏంటి సోషల్ ఎలిమెంట్స్తో కుమ్మక్కయి ఈ టిక్కెట్లు అమ్ముతున్నారు. దిని మీద చర్య తీసుకోవాలంటే మాత్రము ఒక స్పెసిఫిక్ కండిషన ఈ టిక్కెట్లు ఆ స్పెసిఫైడ్ ప్లేస్లోనే అమ్మేటట్లు ఇంకో చోట ఎక్కడా అమ్మడానికి వీలులేనటువంటి చర్యలు తీసుకుంటామని అంటున్నారు. అది ఖచ్చితముగా నిర్వర్తించాలి. ఒక ఇండివిడ్యుయల్కి రెండు టిక్కెట్లు ఇవ్వడం ఈవేళ జరుగుతోంది. కొన్ని చోట్ల అంతకంటె ఎక్కువగా అనాథరైజ్డ్గా ఇన్ఫ్లూయన్స్ లేకపోతే ప్రైరవిలు చేసి సినిమా టిక్కెట్లు బ్లాక్మార్కెట్లో అమ్మడం జరుగుతోంది. స్పెసిఫిక్ స్థలంలో అమ్మే విధంగా ఉండాలని మనవిచేస్తూ ముఖ్యంగా ఈ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మంచి హిస్టారికల్, ఎడ్యుకేషనల్, లెకపోతే

స్పెంటిఫిక్ వాల్యూస్‌తో ప్రజానీకానికి ఉపయోగపడే సినిమాలు తీయాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- బిల్లు బలపరచతగినదే. కాని ఇదే సందర్భములో మరొక విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఇప్పుడు డాక్యుమెంటరీలు 2 నిముషాలు, 5 నిముషాలు చూపించి మానేస్తున్నారు, సక్రమంగా వాటిని చూపించడం లేదు. అట్లా చూపించని వారిమీద ఏమి ఏక్షన్ తీసుకున్నారు. నేను వివరాలు చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. అటువంటి ఉదాహరణలు లేవని మంత్రిగారికి చెపుతున్నాను. రెండవ వైపున డాక్యుమెంటరీస్ కేవలం మంత్రుల పర్యటనలు, ఇట్లాంటివి కాకుండా అసలు మన రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన విషయాలు ప్రజల దృష్టికి తీసుకురావడానికి, అట్లాగే ప్రజలను ఎడ్యుకేట్ చేసే విధంగా జనాభా విషయములో కాని, ఇతర విషయాలలో కాని, ఇప్పుడు మీ సారా విషయములో కాని ఎడ్యుకేట్ చేసే విధముగా ఈ రీల్స్ ఉండడం అవసరమని మేము అభిప్రాయపడుతున్నాము. మీరు బ్లాక్‌మార్కెటింగ్ అరికడతాము అని చెపుతున్నారు. లంచగొండితనం నిర్మూలించాలని చెప్పే చట్టం ఉంది. బాల్య వివాహాలు నిషేధమని చెప్పే చట్టం ఉంది. కాని బాహాటంగా జరిగిపోతున్నాయి. మంత్రివర్యులు కూడా చేస్తున్నారు అక్కడక్కడ. మరి ఇట్లాంటివి అన్ని చట్టం ఉంటే కూడా. అవి కాగితాలలోనే ఉంటున్నాయి. ఇప్పుడు ఈ బ్లాక్‌మార్కెటింగ్ చట్టము చేసి పోలీసుల చేతిలో పెడితే మరి వారు మంది మీద చేయిపెట్టే పరిస్థితి రాకూడదు. దానిని చిత్తశుద్ధితో అమలుపరిచే యంత్రాంగము అవసరం అవుతుంది. లేకపోతే దీని పేరు చెప్పి మళ్లీ మామూళ్ళు అడుక్కునే పరిస్థితి ఉండకుండా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. దీనిని ఏ యంత్రాంగము ద్వారా అమలుపరుస్తారో దయచేసి మంత్రిగారు వివరాలు చెప్పాలి. ఈ చట్టం ఉద్దేశం మంచిదే కాని ఆ ఉద్దేశాన్ని అమలుపరిచే యంత్రాంగము ఏమిటి, దాని వివరాలు ఏమిటి అనేది దయచేసి చెప్పాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కర్రా సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):- మన ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డాక్యుమెంటరీలు కాని న్యూస్‌రీల్స్ కాని ఇప్పుడు ఉన్న ప్రొసీజర్ ప్రకారం సెంట్రల్ ఫిల్మ్ అడ్వయిజరీ బోర్డు సెన్సార్ పొంది వారు ఒప్పుకున్న తరువాత రీల్స్‌గా చూపబడతాయి. ఇప్పుడు ఉద్దేశించిన ప్రొవిజన్ ఏమిటంటే సెంట్రల్ ఫిల్మ్ అడ్వయిజరీ బోర్డు ప్రమేయం లేకుండా మన స్టేట్ గవర్నమెంటు రిలీస్ చేయాలని అమెండ్‌మెంట్ తెస్తున్నారు. ఇక్కడ ఉన్నటువంటిది కాంగ్రెస్ గవర్నమెంటు, అక్కడ సెంట్రల్ గవర్నమెంటు కాంగ్రెస్ గవర్నమెంటు. ఇక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటు బ్లెస్సింగ్స్‌తో జరుగుతున్న, నడుస్తున్న విషయం మనందరికి తెలుసు. ఇట్టి సందర్భములో సెంట్రల్ గవర్నమెంటు పర్మిషన్ లేకుండా ఈ స్టేట్ గవర్నమెంటు ఫిల్మ్ రిలీస్ చేయాలనే ఉద్దేశం ఈ గవర్నమెంటుకి ఎందుకు కలిగింది? ఈ గవర్నమెంటు సెంట్రల్

గవర్నమెంటుకి వ్యతిరేకంగా డాక్యుమెంట్స్, ఫిల్మ్స్ రిలీజ్ చేయాలనే ఉద్దేశం ఉందా? ఇలాంటి విషయాలలో సెంట్రల్ గవర్నమెంటుకి వ్యతిరేకముగా ప్రచారం చేయాలనే మీకు ఏమైనా ఉద్దేశం ఉందా? అలాంటి ఫిల్మ్ చేయదలచుకొన్నారా? మీరు ఎందుకు ఈ ప్రొవిజన అడుగుతున్నారు? సెంట్రల్ గవర్నమెంటు ఆక్టులో మీకు ఈ పవర్ ఉందా, అమెండుమెంటు పెట్టుకోవచ్చా అనేది మీరు సెంట్రల్ ఆక్టు టేబుల్ మీద పెడితే మేము సలహాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది? ఏమిటి మీ ఉద్దేశం? మీకు సెంట్రల్ గవర్నమెంటు ఫంక్షన్స్ నచ్చడం లేదా, వారు చేస్తున్న సెన్సార్ మీకు అడ్డం వస్తోందా?

ఒకవేళ సెంట్రల్ గవర్నమెంట్‌వారు అడ్డుకొన్నట్లయితే ఎన్ని ఫిల్మ్స్, ఎన్ని న్యూస్ రిల్స్ విషయంలో వారు మిస్సై దురుద్దేశంతో అడ్డుకొన్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రంనాయుడు.- అధ్యక్షా, సినిమా హాల్స్‌లో టికెట్లను బ్లాక్ మార్కెట్లో విక్రయించకుండా ఇదివరకే చట్టాలు వున్నప్పటికి మంత్రిగారు ఇప్పుడు కొత్త చట్టాన్ని తెచ్చారు. అసలు ఇప్పుడు వున్న చట్టాలద్వారానే నేరస్థులపై చర్య తీసుకోవచ్చు; కాని ఒకవేళ ఆ చట్టం ఫెయిల్యూర్ అయితే ఇప్పుడు దీనిని మాత్రం తెచ్చి ప్రయోజనం ఏమిటి? ఇది నా ప్రధాన ప్రశ్న. ఈ రోజున డౌరి ప్రొవిజన్ లాంటి చట్టాలు ఎన్నో ఉన్నాయి. అలాగే బ్లాక్‌లో టికెట్లు అమ్మినట్లయితే ఇప్పుడున్న ప్రకారం పోలీసులు చర్య తీసుకొని నేరస్థులను శిక్షించవచ్చు. ఇప్పుడు వున్న చట్టాలు సరిపోతాయి. ఈ రోజున సినిమా హాల్స్ వారు ఒక్కొక్కరికి వంద, రెండు వందల టికెట్లు ఇచ్చి సినిమాను చూసేందుకు వెళ్ళే ప్రేక్షకులకు ఇబ్బంది కల్పిస్తున్నారు. దానిని నియంత్రించడానికి ఇప్పుడు వున్న చట్టాలు సరిపోతాయని నా అభిప్రాయం. ఇప్పుడు చట్టం చేస్తున్నారు, కాని అంతా చిత్తశుద్ధితో అమలు చేయడంలోనె ఉంది. ఇకపోతే ఈనాడు సినిమాలకు వెళ్ళినప్పుడు సినిమా హాల్స్ వారు న్యూస్‌రీల్స్‌ను గాని, డాక్యుమెంటరీస్‌ను గాని చూపించడంలేదు. ఏదో కొద్దిసేపు మాత్రం చూపించి సినిమా వేస్తుండడంవల్ల ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డాక్యుమెంటరీలు, న్యూస్‌రీల్స్‌వల్ల ప్రజానీకానికి ప్రయోజనంలేకుండా పోయింది ఇలా ఎందుకు జరుగుతుందో చెప్పాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- చట్టాన్ని తప్పకుండా అమలుచేయాలనే మనం కోరేది.

శ్రీ డి. శ్రీనివాస్:- అధ్యక్షా, గౌరవ సభ్యుల సూచనలను విన్నాను. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండబట్టే పొరపాట్లు జరుగుతున్న చోట్ల చర్యలు తీసుకోవాలన్న ఉద్దేశంతోటే, ప్రభుత్వం చేస్తున్న చక్కటి అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతోటే చట్టంలో మార్పులు తేవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కొంతమంది గౌరవ సభ్యులు అవసరానికి మించి - Some people are trying to read in

between the lines and I do not think it is necessary to go so deep. ఇక సుబ్బారెడ్డిగారికి మనవిచేసేది మాకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ఎలాంటి విబేధాలూ, ఎలాంటి సమస్యలూ వుండే ప్రసక్తి లేదు. అయితే ఒక్క విషయం ఏమిటంటే ఇక్కడినుంచి గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారికి న్యూస్ రీల్స్ పంపి వారి యొక్క అప్రూవల్ పొందేసరికి చాలా సమయం పడుతుండడంతో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలియజేసేలోగా అనేక కొత్త కొత్త పథకాలు వస్తున్నాయి కనుక వాటిని గురించి వెంటవెంటనే ప్రజలకు తెలియజేయాలన్న సదుద్దేశంతో ఈ సవరణను తేవడం జరిగింది. అదేవిధంగా టికెట్ల బ్లాక్ మార్కెటింగ్ విషయంలో థియేటర్ యజమానులను కూడా ఇందులో ఇన్‌వాల్వ్‌చేసినట్లయితే చట్టాన్ని ఇంకా పటిష్టంగా అమలుచేయగలమన్న ఉద్దేశంతో ఈ సవరణను తేవడం జరిగింది. అందువల్ల ప్రభుత్వానికి టోటల్‌గా చిత్తశుద్ధి ఉందన్న విషయాన్ని నేను పదే పదే మనవిచేస్తున్నాను. ఇక మంచి సినిమాల విషయమై గౌరవ సభ్యులు చెప్పారు. మీకు తెలుసు, ఇటీవల విజయభాస్కరరెడ్డిగారి నాయకత్వంలోని మా ప్రభుత్వం మంచి ఫిల్మ్స్‌కు 15 లక్షల రూపాయల ఇన్సెంటివ్‌ను కూడా ఎనౌన్స్ చేయడం జరిగింది. దీనిని బట్టి చూస్తే ఈ ప్రభుత్వానికి హెల్దీ పిక్చర్స్‌పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో తెలుసుకోవచ్చు. అందువల్ల ఈ ఎమెండ్‌మెంట్స్‌ను తేవడంలో ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశంలేదని, ప్రజలకోసం ప్రభుత్వం చేపడుతున్న కార్య క్రమాల గురించి ప్రజలకు తెలయజేసినట్లయితే వారు సత్ఫలితాలను అనుభవించగలరన్న ఉద్దేశంతో ఎమెండ్‌మెంట్స్ తేవడం జరిగింది కనుక గౌరవ సభ్యులందరూ ఈ సవరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టడానికి ఈ సవరణను తెచ్చామని చెప్పారు కాని దాని గురించి వివరంగా చెప్పలేదు. నేను అడిగింది ఏమిటంటే ఇప్పుడు వున్న చట్టాల క్రింద ఇంత మందికి శిక్షవేస్తే ఇలా తప్పించుకుపోగలిగారు కాబట్టి చట్టానికి సవరణ అవసరమైందని చెప్పమని అడిగాము. ఇప్పుడు ఉన్న చట్టాల ద్వారానే శిక్షించే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి కొత్తగా సవరణ తెచ్చి అధికారుల చేతిలో పెడితే వారు మామూళ్ళు వసూలు చేసుకొనేందుకే పనికివస్తుంది తప్ప ప్రజలకు ఇబ్బంది తప్పేట్లు లేదు. అందువల్ల అందుకు రెమిడి ఏమిటని అడిగాం, దానికి సమాధానంలేదు.

మిస్టర్ స్పీకర్:- చట్టం ఉండాలి, కాని చట్టాన్ని అతిక్రమించకుండా వుండాలన్న ప్రకృతి కూడా మనలో ఉండాలి. చట్టాలను ఉల్లంఘించే ప్రకృతి ఉంది కాబట్టే చట్టం కావాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేను అడిగింది ఇదివరకే వున్న చట్టం క్రింద ఫలానా వాళ్ళకు శిక్షలు వేస్తే తప్పించుకుపోయారు కాబట్టి అలా కాకుండా ఈ సవరణ తేవడం జరిగిందని చెప్పమనండి.

Sri K. Subba Reddy:- In the Statement of Objects and Reasons it is stated like this: 'As the Corporation is facing difficulty in getting approval of Film Advisory Board for certain documentary Films...' What are the difficulties these people are facing? Is it reasonable difficulty or unreasonable difficulty? How can this Congress Government face difficulties from the Central Government which is also ruled by Congress Party? Let him say. He says they are facing difficulties. What are the difficulties?

Sri D. Srinivas:- I have made it absolutely clear that whichever Government it is, black-marketing should have to be curbed. It is only time factor. Nothing else is involved.

మిస్టర్ స్పీకర్:- వట్టిగా ఇలా టైం తీసుకోకుండా రాఘవరెడ్డిగారు, ఎర్రం నాయుడుగారు అడిగినట్లు ఇంప్లిమెంటేషన్ అవసరం ....

శ్రీ జీ. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, డాక్యుమెంటరీస్, న్యూస్ రీల్స్ విషయంలో గైడ్‌లైన్స్ ఉండాలి. అలాలేకుండా వారు పార్టీ ప్రయోజనాలకోసం దుర్వినియోగానికి పాల్పడే అవకాశం ఉంది. అందువల్ల పార్టీ ప్రోగ్రాం కొరకు కాకుండా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల కోసమేనని గైడ్‌లైన్స్ ఇష్యూ చేస్తారా లేదా?

మిస్టర్ స్పీకర్:- చట్టం అయిన తరువాత రూల్స్ ఫ్రేమ్ చేసేటప్పుడు గైడ్‌లైన్స్ ఏర్పాటు చేసుకోవచ్చు....

Now, the question is:

"That the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1994 be taken into consideration.'

(Pause)

The motion was carried and the Bill was considered.

Mr. Speaker:- There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title. Now, the question is:

"That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was carried and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri D. Srinivas:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1994 be passed."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1994 be passed."

(Pause)

The motion was carried and the Bill was passed.

శ్రీ కె. రోశయ్య.- అధ్యక్షా, ఎగ్జాక్ట్‌గా ఒకటిన్నర లోగా మనం ఎడ్జార్న్ కాబోతున్నాం. అందుకు తమకూ, గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలు, ఇక రెండవ విషయం ఏమిటంటే భోనగిరిలో ఇనాగరేషన్ విషయం గురించి నాగేశ్వరరావుగారు ప్రస్తావించారు. రేపు ఈవినింగ్ సభ వుండదన్న ఉద్దేశంతో ఆ ప్రోగ్రామును ఏర్పాటు చేశారు. అయితే రేపు ఈవినింగ్ కూడా సభ ఉంది కాబట్టి it will be postponed.

Mr. Speaker:- Now, the House is adjourned to meet again at 8.30 A.M. tomorrow.

(The House then adjourned at 1.30 P.M. to meet again at 8.30 A.M. on 13th July, 1994.)